REGISTERED No. 1118

ఆంధ్ర దినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	చొప్పునవారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆరుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	కొన్నట్లు వారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆరుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

పత్రికద్వారా తీసికొనువారికి నెల 1-కి రు. 2 మాత్రమే.

గజ్జికి తైలము

నెల డబ్బీ 1-కి రు 0-8-0.
ఒక డబ్బీమాత్రము కావలసినవారు 0-7-0 అ. స్టాంపు ముందుగా పంపగోరెదము.
1 మంచి 3 డబ్బీలు పోస్టేజి 0-5-0 ఆణాలు ప్రత్యేకము.

గజ్జ, చీడ శరీరమంతట వ్యాపించి ముఖ్యముగ చిన్న పిల్లలకు విశేష బాధను కలిగించుచున్నవి. ఈ తైలమును నాలుగుపూటలు రాచిన గజ్జి, చీడ, గిలుము, పల మొదలగునవి నశించును. తప్పక పనిచేయును.

రోమహారి

నెల డబ్బీ 1-కి రు 0-8-0 వి. పి. తో 0-13-0

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన, రోమములు రెండునిముషములలో మొదలంట రాలిపోవును. దీనివలన చర్మము నలుపెక్కదు, మంట యుండదు. రోమములు రాలిపోవును.

అమృతాంజనం డిపో
బొంబాయి, మద్రాసు

ANDHRA PATRIKA DAILY.

31236

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౧౯ Vol. 19

చెన్నపట్టణము 1932—వ సం॥ ఏప్రిలునెల 2—వ తేది శనివారము
(ప్రభోత్పత్తినామ సంవత్సర ఫాల్గునమాస బహుళ ద్వాదశి)
MADRAS, SATURDAY 2nd APRIL 1932.

సంచిక ౨ No. 2

వారపత్రిక

సంవత్సరచందా 4 0 0
వారపత్రిక సంవత్సరమునకు కట్టి చందాను చందాదారు

సంవత్సరాది సంచికలు

చందాదారులకు 1 0 0
వారపత్రిక „ 1 4 0
చందాదారులుకానివారికి 2 0 0
సంచికల సంపుటము టపాలు ఖర్చులు ప్రతి 1-కి 0 5 0

భారతి సచిత్రమాసపత్రిక

సంవత్సర చందా 5 0 0
అర్ధసంవత్సర చందా 3 0 0
విడిపత్రిక „ 0 8 0

అమృతాంజనము

అన్ని విధములగు నొప్పులకు సంజీవివంటిది

తలనొప్పుల మాన్పును. కాయపుపోట్ల బాధను. పార్శ్వపునొప్పుల బారజోలును. పోట్ల బొగొట్టును. దెబ్బలు భేదించును. వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును. దురదను తొలగించును.

ఈ మందును వుద్దగానే దెబ్బటట్టుటవలన శరీరమందలి దుష్పదార్థములను తొలగించును. విదేశములలో గూడ వాడుచున్నారు.

గొప్పగొప్పవారిచే

వేలకువేలు యోగ్యతాపత్రములు పొందియున్నది

పంచభాషలలో చూచి కొనిన కొనుగోలు గలుగదు.

ప్రతియింట ముఖ్యముగా నుండవలసినది.

అమృతాంజనం డిపో,
6—7, తంబుచెట్టి వీధి, మద్రాసు.
లేక
109, ఫ్రేరి రోడ్డు, ఫోర్టు - బొంబాయి.

దంతచూర్ణము

ఈ దంతచూర్ణములో నుండు తోముటవలన చిగుళ్లు గట్టపడును. చిగుళ్లనుండి రక్తము కారుటకలదు. నోట దుర్గంధము లేక యుండును. పండ్లు ముత్యముల వలె తెల్లగానుండును.

సర్వసామాన్యముగ వాడుటకు దగియున్నది.

డబ్బీ 1-కి నెల రూ. 0-8-0
డజను 1-కి రూ. 1-4-0

ఒక డబ్బీమాత్రమే కావలసినవారు 0-5-0 ఆణాలు స్టాంపులు ముందుగా పంపగోరెదము.

అమృతాంజనము డిపో,
బొంబాయి — మద్రాసు

నవరత్న బంగారు నగలకు
శ్రీలక్ష్మీజ్యూయెలరీ కంపెనీ,
ఎస్టేషన్ రోడ్డు కాకినాడ పోస్టు
ప్రొప్రైటరు, బెజవాడ. 2

మోసకారులు జాగ్రత్త!
"ఐడియల్" కంటిపొరలు, దృష్టిమాంద్యము మున్నగు నేత్రవ్యాధులను సంపూర్తిగా తరుచును. శస్త్రచికిత్స వలదు. గుణమునకు హామీ నిచ్చెదము. లేనిచో సొమ్ము వాపసు. నెల రు 2.
HARYYASRAM,
Po-Panchipota (Jessore) E, BENGAL.

విక్సన్ అండు కో., బ్రాడ్వే, మద్రాసు.

చంద్రానర్సరీతోటలు—సేలం జంక్షన్
3 సం॥ అంటుకూడిచెట్లు, ఇతర ఫల అంటు చెట్లు డజను రు 7½. నేరు స్వదేశీ తర్కారి, పూలవిత్తులు 24 దినుసులు సెట్ రు 2½, 12 దినుసులు రు. 1½. Agents Wanted.
Chandra Nursery Salem Junction P.O.

WANTED students to be trained as ACCOUNTANTS to earn big Salaries in various services. Best Postal tuition Splendid prospects for our students. Apply for free prospectus No. 172-A with Calendar 1932, to the Principal, The India School of Accountancy, Post Box 2029, Calcutta.

వజ్రగుళికలు

ధాతుపుష్టికి అమోఘమైనవి
ఖరీదు 1—0—0. తపాలాఖర్చులు వేరు:
అమృతాంజనము డిపో, మద్రాసు.

కాల కులభిమ! త్వరపడుడు!! ఫల మధికము!
జాతీయవిధములగు రివాల్వర్లు
ఆరు తక్క బయటోటాలు దొరుకునది.
[స్థాపితము ౧౯౬౩ సం.]

ధరలు సరళము
కొనుటలాగు ఉచితము
జాబితా ఉచితము, కర్ర, కేట లంబరములలో బొమ్మలు, ఫ్యాన్సీ రకములు కొనుగోలుకొరకు కూడ దొరకును.
యస్. బి. రామానుజులు శెట్టి
అండు కంపెనీ
నెం. ౧౮ బ్రాడ్వే, మద్రాసు.

అయాచిత ప్రశంస

సదర్ ల్యాండ్ ఇండస్ట్రియల్ బ్యాంక్ లిమిటెడ్, వారికి
మేనేజింగ్ ఏజెంట్లు:
ఏంజెల్ ప్రావిడెంటు అస్యూరెన్సు సిండికేటు,
1/11, మూకన్ నల్లముత్తువీధి, మద్రాసు.

అయ్యా,

తమ బెజవాడబ్రాంచిలో చేరిన నెం. 634 పాలసీదారు బాలనాగు సుబ్బమ్మగారు చనిపోయినందున, సదరు పాలసీదారు నామినీలమైన మాకు తాము దయతో ఏవిధమైన క్లయిము ప్రయాసలు లేకనే, తమ బ్రాంచి సెక్రటరీగారైన, వి. వి. రాఘవయ్య గుప్తగారి ద్వారా చెల్లించిన పూర్తి క్లెయిము మొత్తము రూ 500-0-0 (ఐదువందల రూపాయలు) కృతజ్ఞతతో అందుకొంటిమని తెలియజేయుటకు సంతసించుచున్నారము.

మీకంపెనీ శుద్ధవ్యవహారమై ఆంధ్రులచే నడుపబడుచున్నందున సదరు కంపెనీలో చేరియున్నారు తప్పక పాలసీలు తీసికొని ఇట్టి లాభమును పొందుదురు గాక యని హృదయపూర్వకముగా కోరుచున్నాము.

ఈ కంపెనీ మంచి సమర్థులై, భీమావ్యాపారములో అనుభవము గల వారిచే పరిపాలించబడి, పాలసీదారులకుగాని, నామినీలకుగాని ఏవిధమైన కష్టములు లేకయే క్లెయిములు సెటిల్ చేయుటలో సాటిలేనిదని మాకు తెలిసినంతవరకు చెప్పగలము.

ఇట్లు విన్నవించు,
1. గట్టుపల్లి నాగభూషణము,
2. గుడివాడ లక్ష్మమ్మ.
(నెం. 643 పాలసీదారుని నామినీలు)

బెజవాడ
25—3—32

ఇంటి వైద్యపులు అందముగా నుండవలె ననిన
నవరుసుమార్కు
పెంకులను కొనుడు
చేయువారు:—
ది స్టాండర్డు టైల్ & క్లే వర్క్సు లిమిటెడ్.
ఫిరోక్, దక్షిణ మలయాళము
బ్రాంచీలు:— అల్వాయీ అండు బెంగుళూరు.

ఆంధ్రదేశమందు ప్రసిద్ధిగాంచిన ఔషధాలు

ఖరీదు తక్కువ, గుణము అధికము. రాచపుండ్లు, తుక్కనట్టము, నరములు బలహీనత, చిన్నతనపు తెల్లకారుట మొదలగు వ్యాధులకు ప్రత్యేకించి మూత్రాశయ వ్యాధులకు మొదలగు మేహరోగములకు నిజ బలకారకము. ఖరీదు రు 10-0-0 ప్రస్తుతం 288 కొనుగోలులు గలవు. వేటలాడు ఉపకరణము మొదలగునవి ఆయుర్వేదనిలయము, చింతలూరు—తాలమూరుపోస్టు, తూర్పుగోదావరి.

టెలిఫోను నెం. 1139. సర్వవిధములయిన టెలిగ్రాం 'లీవర్ స్కూల్'

లీవరు అండు స్ప్లీను (కడుపులో బల్లలు)

వ్యాధుల ప్రత్యేక చికిత్సకులగు డాక్టరు జమ్మి వెంకటరమణయ్యగారి కనుగొనబడి పంపిణీ పంపిణీ పరిచయమగుట లోకమందు వాడుక.
వీరి దివ్యౌషధములు ఉత్సాహకరములు ఘట్టకుండ సేవింపదగినవి.
తయారుచేయువారు:—డాక్టరు జమ్మి వేంకటరమణయ్య
లీవర్ అండు స్ప్లీన్ స్పెషలిస్టు.
8 శాలైవీధి, మైలాపూరు, మద్రాసు.
Regd, Trade Mark

శాస్త్రీయమైన పద్ధతులు.

ది స్టార్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రియల్ అండ్ జెనరల్ అష్యూరెన్సు కంపెని లిమిటెడ్.,
హెడ్డాఫీసు:— 23, సెకండులైన్ బీచి, మద్రాసు.

"రోజుకు ఒక్క అణా పద్ధతి"

ప్రవేశరుసుము రు. 2—0—0 మాత్రమే.

కంపెని అభివృద్ధి:—

పాలసీలు జారీచేసిన సంఖ్య		20,000
గవర్నమెంటు సెక్యూరిటీలు	రు.	72,700
చనిపోయిన పాలసీదారుల వారసులకు యిచ్చినది	రు.	1,00,000
సంవత్సర రాబడి	రు.	1,35,000

పైపద్ధతి, మరియు యితరనవీనపద్ధతుల పూర్తి వివరములకు, కంపెని ఆర్థిక విషయముల పగైరాతెలుపు గతసంవత్సర లెక్కలకు వెంటనే వ్రాయుడు కోరుచున్నాము.

కావలయును

కొన్ని ముఖ్యప్రదేశములలో ధారాళమైన పద్ధతులమీద పనిచేయు స్పెషల్ ఏజెంట్లున్నూ, కడపజిల్లాకు నెల 1-కి రు. 75/-ల జీతముమీద సూపరెండెంటున్ను వెంటనే కావలయును.

కాలు, చెయ్యి, పొడగిన నగలు వగైరాలకు
వీరకంసి చచిల్ దాస్ అండ్ సన్సు
వీరకంసులు, నగల వర్తకులు,
112, 113 సైదాపేటదారు, మద్రాసు. 1

జాతకము

జాతకచక్రము నకలుగాని జననకాల ఘడియలు లేక ఘంటలుగాని ఉత్తరము వ్రాయు కాలము గాని మాకు పంపినచో జాతకునియొక్క రూపము, స్వభావము, ధనము, భూమి, విద్య, సంతానము, కళత్రము, ఆయుర్దాయము, ఉద్యోగము, జీవనము, మొదలుగాగల 23 విషయములు వ్రాసి రూ. 2-4-0 లకు వి. పి. గా పంపెదము. క్యాష్ ఆర్డరు రిసీదులో ఒక పంటర ఫలము 1-4-0.
ఆకెళ్ల వేంకటశాస్త్రి,
గోపాలపురం, కొత్తపేట పోస్టు (గోదావరిజిల్లా)

రు 500 లు బహుమానము
గుణము లేదని రుజువుచేయువారికి

కష్ట వ్యాధు లన్నిటిని, చర వ్యాధులు 18 టిని, పెగ వ్యాధులు 3 టిని, పవా ఆజాములు 16 టిని యింత మందిరియు న్నను, గ్యారంటీగా బాగుచేయుము.
కావలసినవారికి కేటలాగులు వుచితము.
డాక్టరు యం. సుబ్బా రెడ్డి,
M. D. & H. S,
గోపాలపురం, కొత్తపేట పోస్టు,
తూర్పు గోదావరి జిల్లా

తప్పక తుపరివ్యాధి

ఏకారణంవల్ల వచ్చిన కుక్కనట్టవ్ తగ్గించుటయేగాక 20 మేహములు కార్లున్ న ... లాగుట శీఘ్రస్కలనము నాచివైచి కలచబడి వీర్యమును గట్టిపరచి ఆనందమును బలమును కలగజేయును. స్త్రీలకూడా బలమునకు సేవించవచ్చును. నెలకోబాలు మందు ఖరీదు పోస్టేజిసహ రు 3-4-0. శ్రీ పట్టాభిరామ వైద్యశాల,
రాజమండ్రి. తూర్పుగోదావరిజిల్లా.

అల్సరిన్

ఇది వాడిన శస్త్రచికిత్సలతో పనిలేదు.
పుండ్లు, వ్రణములు, భగందరము, వంకుపుండు, వ్రణము, తీవ్రవ్రణములు, మూలవ్యాధి కుదురును. ఈ దౌషధము అద్భుతమైన శస్త్రవైద్యుడు. నిజాయితీగా ఉపకరించును నిశ్చయము. ఉచితముగా నీయబడు గ్రంథపఠనమువలన తెలియగలదు వ్రాయుడు.
రాజాడిమానీ అండు కో.,
17 బ్రాడ్వే, మద్రాసు.
C. P. S.

చక్కని సబ్బులు

మీ స్నానమునకును మామూలు ముస్తాబునకును

జయంతి
చందన
రీవా
ఛార్మస్

అద్భుత సువాసనలు, నేదదీర్చు గుణములు కలవు.
మృదువగు శరీరములకును, చక్కని
వదనములకును సురక్షితమైనవి.

BENGAL CHEMICAL & PHARMACEUTICAL WORKS, Ld., CALCUTTA.

సెర్టింగ్ల్ యొక్క గొప్పతరగతి యుత్పత్తులు

కుండా పండ్లవేస్టు: హైదవ పండ్లపొడులలో సమిత శ్రేష్ఠమైనది. కంపును పోగొట్టును. కుళ్లును తీసివేయును. చక్కని వాసనగల్గియుండును. క్రొత్త బలము నిచ్చును. దంతముల అరుగుదలను జబ్బును అపుజేయును.

మకరధ్వజపు బిళ్లలు: ఆయుర్వేదిక్ డాక్టరులు గొప్పహార్పులు గల్గజేయుట కుపయోగించెడి "టానిక్". ఇది ధాతులోని తారుమారులకును, గాలితిత్తులు గుండె కడుపు, మూత్రపిండము మొదలగువాని జబ్బులన్నిటికిని గొప్పగా పనిచేయును. సంభోగాసక్తిని మనుజున కద్భుతముగా కల్గించును.

లేక్సోలేక్సు బిళ్లలు: విరేచనబద్ధమైనయెడల విరేచన సాధనమున కిది యెంతయు శ్రేష్ఠమైనది. నొప్పులను సులభముగ బోగొట్టును.

కాఫిన్ బిళ్లలతో ఏస్పిరిన్: దీనికి పాలిజ్వరాది జ్వరముల నాశము చేయు గుణములు మిక్కుటముగా గలవు. కాఫిన్‌కు చురుకుపుట్టించు గుణము మిక్కుటమైయున్నది. గుండెకు దీనివలన నెట్టిప్రమాదము లేదు. ఉత్తరసర్కారుల కన్నిటికిని వీరే సప్లై చేయువారు. పి. నరసింగరావు. బి.ఏ.బి.ఎల్. కాకినాడ.

Sterling Pharmaceutical Products Co., 72/2, Sambhu Nath Pandit St. Calcutta.

పెక్కురోగములకు చింతామణి

జీవనాధార . . .

అగ్నిమాంద్యము, అజీర్తి, కలరా, కాలిక్, దగ్గు, శీతలము, జ్వరములు, తలనొప్పి, తందబ్బాధులు, వ్రణములు, మేహము, సెగరోగము, దుర్బలత్వము, క్షయ మున్నగు వ్యాధులకు (లోపలను, బయటను గల వ్యాధులు) అమోఘమైనది. ఎల్లచోట్లను కెమిస్టులయొద్దను, వర్తకుల యొద్దను మూడుసైజులలో విక్రయింపబడును. వెల రు. 1—8—0, రు. 1—0—0 అ. 8 మాత్రమే. కేటలాగు ఉచితము. ఉత్తరములు ఆంగ్లమున వ్రాయవలెను.

జె. యన్. శేత్నా, నడియాడ్.

J. N. SETHNA, NADIAD,
B. B. & C. I. Ry.

మద్రాసు బ్రాంచి:—జీవనధర ఆఫీసు,
13, లక్ష్మీదాస్ వీధి,
జి. టి. మద్రాసు.

బెజవాడ:—ఆఫ్రికన్ షాప్.

"శివాజీ" ఫౌంటెన్ కలపు సిరాలు
భారతదేశపు శ్రేష్ఠమైన సిరాలు

ఈ సిరాలు ప్రతిచోటను పేరుప్రఖ్యాతుల బడసినవి. వాటి ఉన్నతత్వమున అసమానమైనవి. "శివాజీ" సిరాలకు మించినవి లేవు. మార్కెటునగల శ్రేష్ఠమైనవని చెప్పబడు వాటిని ఛాలెంజి చేయుచున్నవి. బుడకలు పడుటలేక బెరిగిపోవుట యుండదని గ్యారంటీనిగలవి. ప్రభుత్వ కార్యాలయములందును, వ్యాపారస్థులందును, పాఠశాలలు, కళాశాలలు మున్నగు ప్రతివారిచే నెక్కువగా వాడబడుచున్నవి.

ఫౌంటెన్ కలములకు, ఉక్కుపేనాలకు "శివాజీ" సిరాలనే వాడుటకు నిశ్చయింపుడు. (బ్లూబ్లాక్, ఆకుపచ్చ, వైలెట్, ఎఱుపు, నీలము, రంగులలో గలవు. సమర్థులగు ఏజెంట్లన్నితావులందు కావలెను.

చంద్రాజన్ డిపో, బెంగుళూరుసిటీ.

అగరువత్తులకు, పరిమళద్రవ్యములకు, ప్రఖ్యాతి గన్నచోటు

శ్రేష్ఠమైన భారతదేశపు అగరువత్తులు, అంబరువత్తి, దర్బారువత్తి, జవ్వాజివత్తి, నర్గీస్‌వత్తి, మనుసువత్తి, కస్తూరివత్తి, హినాజివత్తి, పన్నీరువత్తి, తెలుపువత్తి, మున్నగువాటిని మిక్కుటముగా తయారుచేసి, టోకుగాను, చిల్లరగాను, ఇండియా, బర్మా, సిలోన్ దేశములకు సప్లయి చేయువారు. వారి పలుకుబడి గలవారు. మరియు, శ్రేష్ఠమైన అత్తర్వులు, రోజ్‌వాటర్సు, తులసీనూనెలు, సెంట్లు మొదలగునవికూడ తయారుచేయుదురు. కోరినవారికి కేటలాగు ఉచితము.

హెచ్. మహమ్మద్ కాసీం అండ్ సన్సు., 136, బిగ్‌బజారు, బెంగుళూరు సిటీ.

THE STATE-AIDED BANK OF TRAVANCORE, LTD.
Head Office: Alleppey

Branches:—TRIVANDRUM CHANGANACHERRY & COCHIN
(Under the auspices of the Government of H. H. The Maharanee Regent of Travancore)
Chairman Mr. K. C. Pandalai B. Sc., (Econ.)

Fixed Deposits are now received at the following rates:—

6 Months	5½ % per annum.
1 Year	6 % "
2 Years and more	6½ % "

The interest is payable half-yearly. The Bank has made arrangements at Madras, Bombay, Calcutta & Bangalore for receiving and paying the Deposits AT PAR For further particulars apply to:—
Or The Chairman:—55, Poonamalle High Road Kilpauk, Madras. | C. KRISHNA MENON, MA. *Acting Manage.*

శ్రీ కుసుమహారనాథ బాబాగారి అద్భుతచర్యలు

శ్రీయుత మంగిపూడి వేంకటశర్మగారు తణుకు

శ్రీయుత పి. రామదాసుగారు (కాకినాడ) స్వయముగా బాబాగారిని సందర్శించి వారిని సేవించిన భక్తులు. వారు శ్రీ బాబాగారినిగూర్చి యీ పత్రికలో కొన్ని వ్యాసములు వ్రాసి బాబాగారి ప్రేమమహిమలనుగూర్చి కొంత విశదపరచియున్నారు. బాబాగారి భక్తులు ఆంధ్రదేశమునందు చాలచోట్ల చాలమంది యున్నప్పటికిని వారి లీలలుగాని మహిమలుగాని పత్రికలలో ప్రకటింపబడకపోవుటచే అందరికిని వెల్లడిగాకయున్నవి. రామదాసుగారు బాబాగారి విషయమైన ప్రచారమునకు దీక్షతో పూనుకొనుట సంతోషకరము శ్రీ బాబాగారు జీవించియున్నపుడు వారిని సందర్శించి పూజించి కృతార్థులైన పుణ్యులు తెలుగువారిలో దాదాపు ఏబదిమందివరకును గలరు. అట్టివారిలో కొందరు భక్తులతో నాకు విశేష పరిచయము కలదు. వారివల్లనుండి నేను విన్న విశేషములను కొన్నింటిని పాఠకులకు విశదపరచుచున్నాను.

కొత్తవారు బాబాగారిని దర్శించినపుడు బాబాగారిని చూచి భక్తులనుగాని, భక్తులను చూచి బాబాగారును ఏడ్చెడివారట. ఒకప్పుడు నలువదిమంది తెలుగువారు బాబాగారిని దర్శించుటకు వెళ్లిరట. ఆ నలువదిమంది భక్తులును బాబాగారి సన్నిధికి పగలు 11గంటలకు వెళ్లినారట. బాబాగారును భక్తులును ఒకరితో నొకరు పరిచయము చేసుకోలేదు. ఎవరును ఏమీ మాటలాడలేదు. ఎవరికి వారు కన్నీళ్లు కాలువలు గట్టునట్లు మధ్యాహ్నము 3 గంటలవరకును నేడ్చుచునే యుండిరట. 3 గంటలకు ఈ భక్తులకు కొంత స్పృహ కలిగి ఇదేమిటి నే నిట్లేడ్చుచున్నాను? తోడివారిది చూచిన నవ్వరా అనుకొనుచు కూడా వచ్చిన వారిని చూడగా వారును తమవలెనే యేడ్చుచున్నట్లు కనబడిరట. అంతట అయ్యో! యిదేమి అందరును నేడ్చుచున్నారే. ఒకరినిచూచి ఒకరు ఏడ్చుచున్నట్లున్నది. ఇది బాబాగారు చూచిన ఏమనుకొందురో కదా అని సిగ్గుతో బాబాగారిని చూడగా ఆయనకూడ ఏడ్చుచున్నట్లను అందరికన్న నెక్కువగా నేడ్చుచున్నట్లును కన్నీళ్లతో బాబాగారిబట్టలన్నియు బాగుగా తడిసిపోయినట్లును కనుగొని యిదియంతయు బాబాగారి మాయయేగాని మనము చేసిన తెలివి తక్కువపని యేమియు లేదని ఎవరికి వారు తెలిసికొనిరట.

ఇప్పటికిని నామ సంకీర్తనము చేయుచున్నప్పుడు బాబాగారి భక్తులలో చాలమంది యేడ్చుచుందురు. బాబాగారు లెవరో భక్తియనగా ఏమో తెలియని బాలబాలికలుగూడ నామసంకీర్తనము చేయునప్పుడు విశేషముగా ఏడ్చుచుండుటకూడ చూచుచున్నాము. పిప్పర గ్రామములో బాబాగారి భక్తులున్నారు. నిత్యమును భజనలును నామ కీర్తనలును జరుగుచుండును. ఒకచోట భజనలు జరుగుచుండెను. ఆపిల్లనున్న బాలబాలికలు చాల మందివచ్చి భజనలు చేయుచుండిరి. అందులో నాలుగేండ్ల వయస్సుగల ఒక బాలికకూడ భజనచేయుచుండెను. ఆపిల్ల ఒకనాడు భజనచేయుచు కొంతసేపటికి ఏడువ నారంభించినది. ఎవరేమి యడిగినను మాటలాడలేదు. దుష్యంతుని చింతించు శకుంతలవలె ఏకదృష్టితో తనయెదుర నేమి జరుగుచున్నదో యెరుగని స్థితిలోనున్నది. బాలిక బడాయిలుగాని మాయలుగాని యెరుగనిపసిగోల. ఆపే శకుంతలేమో యెరుగదు. నటనలు తెలియవు. ఈస్థితి చాలసేపుండెను. బాలిక బంధువులు భయపడిరి. భక్తులు బాబా భజనలు అత్యుత్సాహముతో చేయుచుండిరి. కొందరు కర్పూరహారతులు బాబా పటములకును శ్రీ కృష్ణ విగ్రహములకును బాలికకును ఇచ్చుచుండిరి. 20, 25 నిమిషములతరువాత మెల్లగా బాలిక స్పృహవచ్చి నామ సంకీర్తనము నందుకొని పాడ మొదలుపెట్టినది. అదిమొదలు ఆ బాలిక బంధువులు భజనలలోకి రాకుండ బాలికను అడ్డుపెట్టినారు. ఆబాలిక ఆగక తగవుపెట్టి యేడ్చి పంతము నెగ్గించుకొని ప్రతిదినమును వచ్చెడిది. రాత్రులయందు జరుగు భజనలకు బంధువులెవరో యొకరు ఎత్తుకొని తీసుకువచ్చి దిగవిడిచి భజన పూర్తియైనవెనుక తీసుకొని వెళ్లెదరు. నేనొకనాడీదృశ్యమును చూచినాను. పొడుచుపొడుచు నడుమ ఆబాలిక పాట మానివేసినది కన్నీళ్లు కారుచున్నవి. వాయించుచున్న తాళములు ఆగిపోయినవి. చేతులపట్టే నిలిచి నిశ్చలములై యున్నవి. కన్నులు రెప్పలను వాల్చుటలేదు. రెండు నిమిషములలో చేతులలోని తాళములుజారి బాలిక ఒడిలో పడిపోయినవి. అప్పటికిని ఆబాలిక కీలంలేని బొమ్మవలె కూర్చున్నది. నేను జాగ్రత్తతోను ఆశ్చర్యముతోను బాలికను చూచుచున్నాను. కొన్ని నిమిషములకు నామ సంకీర్తన మందుకొన్నది. తాళములకై చెదరుకొని తీసుకొని వాయింప నారంభించినది.

పిప్పరలో ఒకబాలిక యుండెను. ఆపిల్లకు 12, 13 యేండ్లవయసు. ఆమెసమగర్భ గావచ్చుచు ఎప్పటికప్పుడు అమాంతముగా ప్రాణము పోవునే మోయని బంధువులు భయపడుచుండెడివారు. మందులవల్ల గుణము కలుగలేదు. ఆబాలిక హరనాథభజనలుచేయుట ప్రారంభించెను. ఆవ్యాధి అదృశ్యమై మరల కన్పడలేదు.

నిరుడు మాతమ్ముడు పురుషోత్తమశర్మ కారాగారములో చాలజబ్బుతో నున్నాడని కబురుతెలిసినది. జీవితాశలేదనికూడ చూచివచ్చినవారు చెప్పినట్లు ఒకమిత్రుడు చీటీపంపినాడు. జైలులో ఔషధములు లేవు. పథ్యపానములు లేవు. సానుభూతియైనను లేదు. పురుషోత్తమశర్మకు అప్పుడు నారింజరసముకూడ అరుగుట లేనందున పగమునీరుకలిపి యిచ్చుచుండెడివారలు. ఈస్థితిలో గతియేమి? దిక్కులేనివారికి దేవుడే దిక్కుగదా? అప్పుడుమా దృష్టి దేవునిచక్కనకు తిరిగినది ఆరోగ్య ప్రార్థనలు మొదలు పెట్టితిమి. కూయింట హరనాథభజనలు సాగుచున్నవి. పిప్పరలో మాతమ్ముడు గారింటను భజ లున్నవి. బెజవాడలో మాఅల్లుడుగారియింటిలోను భజన లున్నవి. ఈమూడుచోట్లను మాతమ్ముని ఆరోగ్యమునకై భజనలు నిత్యమును దీక్షతో నడచుచున్నవి. పాలకొల్లులో బాబాగారు ఇలువేల్పుగా వెలసియున్న యల్లాపరుగు వారియింటిలోకూడా మాతమ్ముని ఆరోగ్యమునకై ప్రార్థనలు మొదలుపెట్టబడినవి. 3, 4 రోజులు గడచినవి. ప్రాణభయము లేనట్టును మృత్యుగతేటకూడ యిచ్చునట్టును తెలిసినది. పురుషోత్తమునికూడ వ్యాధినుర్లుచున్నట్టు తోచినది. కొంచెము ధైర్యము కలిగినది. నేను హరనాథుని గూర్చియు లీలలను గూర్చియు వ్రాయుచుండెడివాడను. కొందరు నమ్మిరి. కొందరు పగమునగము నమ్మకముతోనుండిరి. కొందరు పరిహాసములు చేయుచు పిచ్చినమ్మకములని గేలిమాటలాడిరి. కొందరు ప్రత్యక్షముగాని నమ్మనిబారు స్వయముగా చూడక నిజము లేదనుకొనిరి. మావాడు బందరు వేదాంతుల శిష్యుడు. అందువల్ల ఆవాసనకూడ పట్టకొనక మానలేదు. కాని ఏవిధమునైనవనేమి యిద్దరు భజనలు ప్రారంభమైన నిన్నటిరోజుననే వ్యాధి మల్లుట ప్రారంభమగుట యొక నిదర్శనమగుటచే కొంత నమ్మకము కుదరక తప్పినదికాదు తరువాత రాజీనామా సందర్భములో శిక్షితులనందరిని ఇవలివే యనుసాగిరి. మాతమ్ముడు వచ్చుచున్నాడని తెలిసి పిప్పర వెళ్లియుంటిని. దేశభక్తులు విడువలై తండోపతండములుగా వచ్చుచున్నారు. వారమధ్యలో జులు గడచినది. మాతమ్ము డిరుకకు రాలేదు. ఉత్తరమును లేదు. ఆరోగ్యమెట్లున్నదో యని యిబ్బంది పడ్డ మాకు ఆందోళన మిక్కుటమైనది. నేను రామస్మరణమును జపమును హరనాథధ్యానమును దీక్షతో చేయుచున్నాను. రాత్రులు దాదాపు పగలుకాలము ధ్యానమే. నిద్రపరిగానుండేదికాదు. మెళకువ వచ్చినప్పుడెల్ల హరనాథధ్యానమే. రామనామస్మరణమే. ఒకనాడురాత్రి నాలుగుగంటలవేళ ఒక స్వప్నము వచ్చినది ఆస్వప్నములో మాతమ్ముడు మిత్రబృందముతో వీధిలోనుండి మందహాసముతో వచ్చినట్టు కనబడినది. వెంటనే మెలకువ వచ్చినది. మరల ధ్యానము చేసినాను. పెందకలడ లేదినాను. తెల్లవారి యెనిమిదిగంటలకు మాతమ్ముడు మిత్రులతో రైలుదిగివచ్చినాడు. తెల్లవారుజామున స్వప్నములో ఏదుగురులతో ఏప్రహసనముతో కనిపించినాడో అదేశాలువతో అదేచొక్కాతో అదే బలేబాటుతో అదే జుట్టుతో అదేశరీరపరిమాణముతో వచ్చినాడు. నాకు ఆశ్చర్యముకలిగినది. హరగోపాలుని యనుగ్రహమున నానాటికి ఆరోగ్యమును కలిగినది.

పిప్పరలో మాయింట్లో భజనలు జరుగుచున్నవి. మా అప్పగారికి జబ్బుగానుండుటచే ఆమెకు చికిత్సకై నేను పిప్పరవెళ్లినాను. రాత్రి 7 గంటలయినది. మాఅక్కగారితో మాటలాడుచున్నాను. చావడిలో హరిభజనలు చేయుచున్నారు. హరగోపాలునికి గోపాలునకివలెనే పాలు వెన్న యిష్టము. అందువల్ల తప్పక పాలు పెరుగు వెన్న పంచదార నైవేద్యము పెట్టుట భక్తులకు నాడుక. కృష్ణునివలెనే హరకృష్ణుడును నవనీతహారణము మొదలగు లీలలచే భక్తులనలరించుచుండుటచే ప్రతిదినమును భక్తులు పెట్టిన నైవేద్యములు ఆరగించినాడో అక్షయముచేసినాడో అని భజన పూర్తియైన తరువాత నివేదించిన పదార్థములను పరిశీలించుచుందురు. ఆనాడు వెన్నపెట్టినది పెట్టినట్టే యున్నది. పండ్లు పప్పులు పెరుగు మొదలగు పదార్థములు హెచ్చు తగ్గులు లేక అట్లే యున్నవి. వాలగిన్నె చూచునప్పటికి ఒక హస్తము గుర్తివరకు ముద్రితమై యుండెను. హస్తము విప్పి వ్రేళ్లు చక్కగా చూపబడియుండెను. వ్రేళ్లు ఇది చిటికెన వ్రేలు ఇది బొటనవ్రేలు ఇది నడిమి వ్రేలు ఈవ్రేలు ఇది అని స్పష్టముగా తెలియునట్లు వ్రేళ్లు పొడుగు పొట్టి సన్నము లావు సహజముగా మన హస్తముల కుండు నట్లే యుండి ఒక వ్రేలు కొక వ్రేలు అంటుకొనకుండ కొంచెము ఎడముగలుగునట్లుండెను. అదిగో బాబా హస్తము కనపడుతోంది అని ఒక బాలిక సంతోషముతో కేకవేసెను. ఏదియేది యెక్కడ అని అందరును మూగి చూడసాగిరి. అందరికిని స్పష్టముగా కనపడినది. ఒక బాలిక గిన్నెను మెల్లగా కదిల్చి చూచెను. హస్తముద్రిక చలించినది. గాని చెడిపోలేదు అందరును గిన్నెను ఆడించి చూచిరి. గిన్నె అల్లల్లాడినప్పుడు హస్తముకూడ ముందు వెనుకకు ఊగి గిన్నె ఆడినప్పుడు మొదటివలెనే నడిమికి వచ్చియుండెను. ఒక బాలిక సన్నపాటి పుడకతో హస్తమునందుము గ్రుచ్చెను. ఆపుడక తీయగానే పుల్లగుచ్చిన చోట గుంటలేక యథాప్రకారముగా నుండెను. అంతట బాలికలు వ్రేలు పెట్టిచూచిరి. అట్లే చెదరక హస్తము నిల్చియుండెను. ఇట్లు కొన్ని గంటలు అందరును లేని విదీరచూచి యానందింప ప్రొద్దుపోవుటచే మెల్లగా యిండ్లకువారు పోయినిద్రించిరి. ఏవైనను క్రొత్త లీలలు హరనాథుడు చూపించినపుడు హరనాథ పూజలు జరుపుచున్న భక్తులు ఒకరికొకరు తత్తరములు వ్రాయుట పరిపాటి. ఈచిత్రము మరునాడే నేను బెజవాడ మా అల్లునికి వ్రాసితిని. జవాబు వ్రాయుటలో వారి యింటకూడ నాటనుండి రోజుల క్రిందట నిట్లే లీలకన్పించిననునియు అందరును హస్తమును చక్కగా పరీక్షించి యానందించి హరనాథుని మహిమను శ్లాఘించిరనియు అతడు వ్రాసినాడు. మాఇంటిలో నిత్యము భజనలు చేయుచున్నను లీలకై యెన్నడును నిరీక్షించుట లేదు. మా పిల్లలు ఈనాడు బాబా పాలారగించినాడు ఈనాడు. తెరుగారగించినాడు. అని నాతో చెప్పుచుందురు. ఒకనాడు మాపిల్లవాడు మధ్యాహ్నము భజనచేయుచు అరటి పండ్లము క్కలు కోసి నైవేద్యము పెట్టుటకై అక్షయమగునేమో ఆరగించునేమో చూతమను తలంపుతో లెక్కించి పొరపాటు లేకుండుటకై మరల మరల లెక్కించుచుండెను. అప్పుడు మాయింటికి చూడవచ్చిన మిత్రులొకరు ప్రసాదము స్వీకరించి చెళ్లుటకై తొందరపడుచుండెను. ఈలెక్కలెంచుకు త్వరగా నివేదనచేసుము మాష్టరుగారికి పనియున్నదట త్వరగా ముగించి ప్రసాదము పెట్టుము అని మా తమ్రవానితో నేననాను. అయినను వాడు మౌనముతో నవ్వుతో మాకేసి చూచుచు లెక్కనుముగించి నైవేద్యము పెట్టెను. అంతే ఒక్కనిమిషమైనదేమో మరల పండ్లముక్కలు లెక్కపెట్టినాడు సంతోషముతో ముఖము వికసించినది. మరల లెక్కపెట్టి చూచినాడు అక్షయమైన మాటనిజమే ఆనందములో మునిగి ధ్యానమగ్నుడైనాడు. అక్షయము చేసినాడో అని అడిగినాము అవునండీ అని చెప్పినాడు. మేము అద్భుతానందములలో ఓలలాడినాము. ఇట్టి లీలలెన్నో భక్తుల యిండ్లలో భజనపరుల యిండ్లలో తరుచుగా జరుగుచుండును ఒకనాడు పిన్న తరిగిపోయి బాలగోపాలుని చిన్నివ్రేళ్ల ఆనవాళ్లు కనపడుచుండును. ఒకప్పుడు పాలు ఒక్కచుక్కయైన లేకుండ ఆరగింపు అవుచుండును. ప్రజల భక్తిని పెంపొందించుట కిట్టి లీలలే యీకాలములో చాల తోడ్పడుచుండును.

ది మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీ,
ఏజెంట్లు

కె. శేషగిరిరావు, ది న్యూ స్టార్ అండ్ కో, రాజమండ్రి. (తూర్పుతీరము అండు ఆంధ్రదేశాలు) విశ్వనాథ్ విష్ణు అండు సన్, 3/48 బందరువీధి, మద్రాసు. మైసూరు అండు కర్నాటక.



శారదాకంపెనీ,
59 విట్టవాపల్, మధుర.
(మధుర, రామనాథ్, తిరుచినాపల్లి అండు తిన్నెవెల్లీ) యస్. ముత్తుస్వామి అండు సన్,
16, సర్ మహమ్మద్ ఉస్మాన్‌రోడ్డు, త్యాగరాయనగరు, మద్రాసు.
(తంజావూరుజిల్లా)

ది భారత్ జనరల్ స్టోర్సు, మంగళూరు. (పశ్చిమతీరము)
ది జనరల్ సప్లయర్సు సిండికేటు, పొల్లాచి, (కోయంబుత్తూరు, సేలం.)

స్వదేశిబట్టలవర్తకము

మన్నార్ శ్రీ మీనాక్షిమిల్లు, మహా. క్ష్మిమిల్లు, అండు హార్వీమిల్లులలో నెం. 20 మొదలు నెం. 60 రు వరకు, తయారయిన నూలుదల్ల, చేతిమగ్గములపై పలువిధములైన పూలుతీగ అంచులున్న పదరు నెంబరునూలులో అత్తరోడలంచు రుద్రాక్షపేటు అంచులతో వచ్చు, కెంపు, నలుపు, బ్లూ, వైలెటుకలరు నెం 2-64 రు డయిమన్‌పట్టు పెట్టి తయారయిన ఇం. 44 వెడల్పుగల గ. 2, 2½, 3-కోరా కండువాలున్ను, చల్వచేసిన కండువాలున్ను, పదరు అంచులలో ఇం. 45-48-50 వెడల్పు గల గ. 5½, 6, 7, 8, 9, కోరా చీరలు, చల్వచేసిన చీరలున్ను పలువిధమైన లైటుకలరు చీరలున్ను గలవు. పదరు రకములలో, ఇం. 48, 50, 52, 54, వెడల్పుగల గ. 4, 5, 6, 7, 8, అత్తరోడలంచు రుద్రాక్షపేటున్ను బొంబాయి అంచున్ను పెట్టి తయారయిన కోరా చాపులు, చల్వచేసిన చాపులున్ను ఉన్నవి. పదరు అత్తరోడలంచు రకం వెండిజరీ అంచున్ను, మూరకు జల్తారువేసిన రుద్రాక్షపేట్లున్ను, పలువిధములైన, పూలతీగ, అంచు జరీ పేట్లున్ను, 45 వెడల్పు గ. 2, 2½, 3, కోరా కండువాలున్ను. పదరు రకం చల్వచేసిన కండువాలున్ను, పదరు రకం గ. 6, 7, 8, 9, చల్వ అండు లైట్‌కలర్ చీరలున్ను పడంపు, పేక ఒకేకలర్లో 40-60 నెంబరు నూలులో పేట్లు అంచుచేయున్నవి. శశంతలాపచ్చు, బ్లు, నలుపు బ్రవుక్, క్రోటన్, వయిలెట్, కమలాంబరం, కనకాంబరం, పలువిధముల లైట్‌కలర్లు ఇం. 45-50 వెడల్పు 6, 7, 8, 9, గ. చీరలు తయారు అవుచున్నవి కావలసినవారు ఆర్డరు వ్రాయించిన వెంటనే వి. పి. ద్వారా పంపబడును. ఇతరసంగతులకు వ్రాయించిన వెంటనే జవాబు వ్రాయబడును.

సోమలింగా, బా. కృష్ణస్వామిఅయ్యర్ అండు కంపెని,
నెం. 3గిరీ-రు, తూర్పు వలివీధి, మధుర. (S. I. R.)

సొగసైన వెండిసామానులు

ఉమ్మిడి రామయ్య శెట్టి గురుస్వామి శెట్టి అండు కో,
25 చైనాబజారు, మద్రాసు.

ఇవివరకు తెనుగులో యిటువంటి గ్రంథము లేదు. అన్ని వ్యవహారములకు అందరికి ఉపయోగము.

పోస్టేజిగా రూ. 3 నిజ

వ్యవహారచంద్రిక [రూ. 6-0-0

800 పుటలు గలిగి దళసరిబైండు చేయబడివున్నది. ఇందులో సివిల్, మునసబుకోర్టు, జిల్లాకోర్టు దావాలు, అప్పీళ్లు, వ్యవహారములు, గ్రామపంచాయితీకోర్టులు పాటిచట్టము, దావాల నివారణ క్రియనల్, మేజిస్ట్రేటు, డిప్టికలెక్టరు, పోలీసు, కోర్టులువ్యవహారములు, ధార్జీలు, సిటీమజిస్ట్రేటు, ఇంతియాజ్ పెనల్ కోడ్డు, సివిల్ ప్రాసీజరుకోడ్డు, సబు రిజిస్ట్రారు, జిల్లారిజిస్ట్రారు, ఆఫీసుల దస్తావేజుల వ్యవహారములు, లోకల్ బోర్డు, మునిసిపాలిటీ, యూనియన్, తాలూకాజిల్లాబోర్డుల ఆక్టులు. కోర్టు ఫీజు, జనరల్ స్టాంపు, ఇనసాల్వెన్సీ, ఇక్విటీ ఆఫ్ రిడంప్షన్, క్యాటిలు ట్రెస్‌పాస్ ఆక్టులు రివిన్యూ తాసీలుకాతు, డిప్టికలెక్టరు, గ్రామమునసబు, వగైరా వ్యవహారములు, వడ్డీలెక్కలు ఎంత మొత్తమైనవను, ఎంత వడ్డీకైనను, భూమి, శిస్తు, తరం, యెరువులు, కౌలు ప్రకారం, పైసా, మొదలు యెంత మొత్తమైనను తెల్పు లెఖన్నూ, ఇతేమామిడి తీతములు, వగైరా చామాయి కేబిల్సున్నూ వర్తకసంబంధములన్నూ ఇంకను అనేక వ్యవహారములు గలవు. కాగ్రంథము అధికారులు అనధికారప్రముఖులయొక్క పంచినుంచి అభిప్రాయములను పొందియున్నది. 1932 సంవత్సరమున అక్షరములు పుష్కలముగాయి క్రొత్తచట్టములే ఇందు గలవు.

ఆర్యన్ పబ్లిషింగు హౌసు, కాలన్ పేట, బెంగుళూరు సిటి అని వ్రాయుము.

"పనమ"

నెస్లీ రేజర్ బ్లేడ్లకెల్ల ఉత్తమోత్తమమైనది
సులభమును, సుఖకరమును, అయినట్టి
క్షవరములకు 'పనమ' మిక్కిలి పోడిమియైనది

ప్రతిచోటను దొరకును
భారతదేశమున ప్రతినిధి.

L. H. EMENY,
Mercantile Building, Lall Bazar,
CALCUTTA.

ఇంగ్లండులోని ప్రస్తుత స్థానికపరిపాలనా విధానము

మన భారతదేశములోని స్థానికపరిపాలన (లోకల్ బోర్డ్సు) కున్న తారతమ్యము

(3)

శనివారపు సుబ్బారావుగారు)

జిల్లాబోర్డులు

ఇంగ్లండుదేశమున కౌంటీకౌన్సిళ్లుండుట, ఇట్టివి 62 గలవు. ఒక్కొక్క కౌంటీకౌన్సిలునకు 56 లగాయితు 140 మందివరకు సభ్యులుండుదురు

మనదేశమున 260 జిల్లాబోర్డులున్నవి. ఒక్కొక్కబోర్డునకు 24 గురు లగాయితు 52 వరకు సభ్యులుండకచ్చును.

ఇంగ్లండులో కౌంటీకౌన్సిలున్నవు మాత్రం ఎన్నుకొనే సభ్యులంతా అందుకేర్పడు సర్కిల్సు నుండే ప్రతి 21 వత్సరములుబాటిన స్త్రీపురుషులు తెల్లవోటర్లుగానుటూ తమ ప్రతినిధులను ఎన్నుకోవచ్చును.

మనదేశమున అటులగాక 21 వత్సరములుదాటుటతోపాటు పన్నుకూడా యియ్యవలెనను నియమమున్నది.

ఇంగ్లండులో యీఎన్నికలు ప్రతి 3 వత్సరములకు జరుగుచుండును. మనదేశమందును అంతే కాని ఒక్క భేదమున్నది. ఇంగ్లండులో కౌంటీ కౌన్సిలుసభ్యు లెంతమందిఉంటే అంతమందిలో 1/3 వంతు సభ్యులను ఎన్నికలకు నిలబడకుండా వోటరు హక్కుగలవారిలో నుండి విజ్ఞానవంతులను అనుభవజ్ఞులను ఆల్డర్మెన్ అను పేరిట కౌంటీ కౌన్సిలు సభ్యులు ఎన్నుకొనివారిని అదనంగా చేర్చుకొందురు యిట్టి ఆల్డర్మెన్ అనువారు 6 వత్సరముల వరకు సభ్యులుగానుండు హక్కు గలదు. కాని యీ ఆల్డరుమెన్ ప్రతి 3 వత్సరములకు పగము మంది కాల పరిమితి పూర్తి అగునటుల అందుకుదగిన క్రొత్తవారిని ఏర్పాటు చేయుపద్ధతిగలదు.

మనదేశమందును యిట్టి పద్ధతి జిల్లా బోర్డులకు లేదు. ఐనా ఆల్డర్మెన్ పద్ధతిమాత్రము కలకత్తా కార్పొరేషనునకు గలదు. యిట్టి ఆల్డరుమెన్ పద్ధతి మన దేశమందు పెట్టుటగూడ అత్యవసరమై యున్నది. యిందువల్ల కార్యనిర్వహణమునకు ఎక్కువ యవకాశముండును.

1929 సం॥ రవు చట్టము ననుసరించి ఇంగ్లండులో కౌంటీ కౌన్సిలు సభ్యులకు భత్య ఖర్చులను అవసరమైనంత వరకే ఇచ్చు పద్ధతిగలదు. ఇంగ్లండులో వలె గాక మనదేశమున జిల్లాబోర్డు సభ్యులకు తాలూకా బోర్డు సభ్యులకు రైలుమీద ప్రయాణం చేస్తే 1 3/5 వంతు రెండవ తరగతి టిక్కట్టు ఖర్చులమ్ము పడవమీద మైలునకు 0-8-0 లున్ను రోడ్డుమీద మైలుకు 0-4-0 లున్ను యిత్తుడు రాకపోకలకు కతిని పీడికి రెట్టింపుగా అంకెచేరును యీభత్యఖర్చులు పోవునను కారణముతో మీటింగునకు రాగానే సభ్యులు హాజరు పట్టీవేయించుకొందురేగాని సభలో చర్చలో పాల్గొనువారు అరుదుగానుందురు. ఒకవేళ చర్చలో పాల్గొనువారు పార్టీ పద్ధతితో పాల్గొని కార్యమునకు ఆటంకము కలుగజేతురేగాని ఫలితమతో గూడిన విమర్శనలకు దిగువారు బహు అరుదుగానుందురు. ఇంగ్లండులోనీ కౌంటీకౌన్సిళ్లు ఎన్నికలలో శ్రీమంతులు, భూస్వాములు, గొప్పగొప్పవర్తకులు గెలుపొందుచున్నారే గాని వ్యవసాయకులలోనుండిగాని కార్మికులలోనుండిగాని సభ్యులెచ్చుచుండుట కష్టతరమగా యున్నది. కొన్ని ప్రదేశములలో మాత్రమే ఏర్పడ్డ త్రిగలవారెక్కువయుంటే అవృత్తిలోనుండే సభ్యులను ఎన్నుకొనుటకలదు. కౌంటీకౌన్సిలునకు చైరుమెన్, వైసుచైరుమెన్ అనువారిని ప్రతిఏటా సభ్యులలోనుండిగాని లేక మోటర్లలో యిందుకుదగిన వారినిగాని కౌంటీకౌన్సిలు సభ్యులే ఎన్నుకొందురు. మనదేశమందు ప్రెసిడెంటును సభ్యులలోనుండే ప్రతి 3 వత్సరములకొక్కసారే ఎన్నుకొందురు. వోటర్లలోనుండి అధ్యక్షుని ఉపాధ్యక్షుని ఎన్నుకొను హక్కు మనకుకూడ నుండవలెను. కౌంటీకౌన్సిళ్ల సభలు ప్రతివత్సరము హర్షానులలో సాలుపరిషత్తయను 3 లేక 4 సార్లు సాలు మొత్తముమీదను సభలు జరుగుచుందురు. కౌంటీ కౌన్సిలు చైరుమేన్ మాత్రము సాంఘిక రాజకీయములందు ఆరితేరిన వారినే ఎన్నుకొందురు. సభలకు అధ్యక్షతవహించి జరుపుటయే వానిపని. మనదేశమందు ఇట్టిపద్ధతిగాక ధనికులను కుల తత్త్వముతో ఎన్నుకొను పద్ధతి యింకను అనులలో నున్నది. కౌంటీకౌన్సిలు కార్యనిర్వహణ మంతయు వివిధ ఉపసంఘములకు పదవీవేయబడును. ప్రతికౌంటీకౌన్సిలు (1) ఫైనాన్సు (డబ్బు) (2) ఎడ్యుకేషను (విద్య) (3) ది స్టాండింగు జాయింటుకమిటీ ఫర్ పోలీసు (పోలీసుశాఖకు పంచాయతీ తాలూకా జిల్లాబోర్డులనుండియు ఏర్పడ్డసంఘము) (4) పబ్లిక్ హెల్త్ అనుపత్రములు మున్నగు వాటిని పరిశీలించే కమిటీ (5) మెటర్నిటీ అండు చైల్డువెల్ఫేరు (సంత్రసానులు, పసిపిల్లల ఆరోగ్యము) (6) ఆరోగ్యము, ఇళ్ల ఏర్పాట్లు మున్నగు సంఘములు ఏర్పడును. ప్రతి సంఘమునకు ఎంతెంత సొమ్ము ఖర్చు అనునో అనిబడ్జెటు పాలుపరి సభలో ఆమోదించిన పిమ్మట ఆ సొమ్మును ఆయా కమిటీలవారు పనులకై ఖర్చుచేయుటకు తగిన నిబంధనలు కలవు. పైని విరించిన కమిటీలు నియమించి తీరవలెనను నిబంధనలు చట్టమందే కలవు. అవి గాక రోడ్లు వంతెనలకు, పశువైద్యమునకు, వృత్తిపాఠశాలలు, మున్నగు వాటికి అవసరము వెంబడిని ఉపసంఘములుగా నియమించుకొందురు ఈ ఉపసంఘములలో అవసరము అయితే పంచాయతీ తాలూకాబోర్డు సభ్యులను కలిపి జాయింటు కమిటీలుగా ఏర్పాటుచేసికొని జాయింటుగా చేయవలసిన కార్యములను నిర్వహించుకొనెదరు. ఈ కమిటీల సభలకుగాని కౌంటీ కౌన్సిలు సభలకుగాని పత్రికా విలేఖరులు వెళ్లు హక్కున్నది. కాని ఒకానొకపుడు వారిని రానియ్యకుండా చైరుమెన్ ఏర్పాటు చేసినచో యవచ్చును. ముఖ్యాంశములను వార్తాపత్రికలలో ప్రచురించుచుండుట కలదు. ప్రతి కమిటీయు చేసిన పనినిగురించి నివేదికను తయారుచేసి కౌంటీ కౌన్సిలునకు యియ్యవలెను.

మనదేశమందున్న జిల్లాబోర్డులలో ప్రత్యేక కమిటీనిర్ణయమేం లేదు. చట్టమునందు వేయవచ్చునని యున్నది. జిల్లాబోర్డు ప్రెసిడెంటు సభ్యులు స్వార్థముతో కూడినవారగుటచే నిట్టివి నిర్ణయింపక నిరంతరపరిపాలనవలెనే ప్రవర్తించుచుండుట కలదు. ప్రజానురాగము ప్రజాసేవ చేయు నుద్దేశ్యమున్నచో వివిధపనులకు వివిధ కమిటీలు సభ్యులలోనుండియూ, సభ్యేతరులలో నుండియు నిర్ణయించుకొని జిల్లాలను త్వరలో సాంఘిక, రాజకీయములందు ఆరితేరినవారిగ చేయవచ్చును. జాయింటు కమిటీ పద్ధతికూడ మనదేశమందు అగుగానేయున్నది. ఇంగ్లండులో కౌంటీ కౌన్సిలు కార్యనిర్వహణము అందుకేర్పడిన గుమస్తాహస్తమందుండును. చైర్మెన్‌కు ఏవిధమైన బాధ్యత లేదు. అంతబాధ్యత గుమస్తాదే. మనదేశములో అటులగాక గుమాస్తా చేసినతప్పులు అధ్యక్షులపరమే అగును. ఉద్యోగము లన్నియు కౌన్సిలువారే యియ్యవలెను. పోలీసు శాఖోద్యోగియులనుకూడ ఈ కౌన్సిలువారే సభికులచే తీర్మానపరుచుమీద నియమింపబడుదురు. కౌంటీ కౌన్సిలు సొమ్ము వాడుటకు ట్రజరరును నియమింతురు. ట్రజరరుగా నుండువానివద్ద 10వేల పౌనులను ధరావత్తు తీసికొందురు.

సొమ్ముకే గాని ఆ సొమ్ము ఖర్చుకు ఏర్పడ్డ లెక్కల కేర్పడ్డ గుమాస్తాయే ఆ సొమ్ము ఖర్చుకు జవాబుదారీగా నుండును. ఇంజనీరింగు పనికై కౌంటీ సర్వీసు స్వాధీనములో ఆ శాఖ యుంచబడును. తూకపురాళ్లకు ఇనస్పెక్టరు నియమింపబడును.

మన దేశమందు జిల్లా బోర్డువారు నియమించు ఉద్యోగులను నౌకర్లను తీర్మాన మైనపిమ్మట అధ్యక్షుడే నియమించును. కాని సభ్యులకు సంబంధము లేదు. జిల్లా హెల్తు ఆఫీసరును, జిల్లా మెడికలు ఆఫీసరును రాష్ట్రీయ జిల్లా ఇంజనీరును రాష్ట్రీయ గవర్నమెంటే నియమించును. వారి జీతములలో హెల్తు ఆఫీసరుది ఇంజనీరుది మాత్రం జిల్లా బోర్డువారే భరించవలెను. జీతం యిచ్చేటపుడు వారి నియామకంకూడ జిల్లాబోర్డుకే యుండునటుల మార్పు కావలెను. ఇంగ్లండులో కౌంటీ కౌన్సిలే లోకల్ పార్లమెంటుగా పరిగణింపబడును. మనదేశములో అటులలేదు. ఇంగ్లండులో కౌంటీ కౌన్సిలుకు ఇండ్లమీద భూవసతిమీదను గాక ప్రత్యేకపు పన్నుల మూలమునను ఆదాయము వచ్చుచుండును. ఇది గాక కేంద్ర గవర్నమెంటు గ్రాంటుగా కొంత మొత్తమును యిచ్చుచుండును.

మనదేశములో లోకలుశిస్తునుండి రూపాయకు రు 0 0-6 లు మాత్రమే జిల్లాబోర్డుకు వచ్చును. ట్రంకు రోడ్లుండే జిల్లాబోర్డులకు మాత్రమే వాటి పనులకుగాను ఎక్కువమొత్తముతో కూడిన సొమ్మును యిత్తురు. ఇదిగాక జేరేగ్రాంటు రోడ్లకు వంతెనలకు యిత్తురు. యింత యియ్యవలెనను నియమము లేదు. అదిరాష్ట్రీయ గవర్నమెంటు చిత్తముమీద ఆధారపడియున్నది.

ఇంగ్లాండు స్థానిక పరిపాలనలో గ్రామములకు, తాలూకాజిల్లా కేంద్రగవర్నమెంటుకు సంబంధముండునటులను ప్రజాపరిపాలన జరుగునటులను సమర్థతతో కూడిన కార్యనిర్వహణమునకై సభ్యేతరులను కమిటీలలో చేర్చుకొనుచు యుండు. పని చురుకుగాను తక్కువఖర్చులోను జరుగుటకు కమిటీలనేర్పాటు మున్నగువాటిని అవలంబించిరి. అట్టివి మనదేశీయులుకూడ అవలంబించుటకు పాటుపడవలెను.

లంచగొండితనము, ద్రోహముచేయుట మున్నగు అన్యాయపుపనులు అపుడపుడు ఇంగ్లండులోను జరుగుచుండును. మనదేశమందు అపుడపుడుగాక తాలూకా జిల్లాబోర్డుగుమస్తాలు ఇంజనీరింగుసిబ్బంది లంచములు తీసికొనుటలో నూటికి రు 5 లు కంట్రాక్టర్లవద్ద తీసుకొందురనెడి ప్రతీతి బహిరంగరహస్యముగా జరుగుచున్నది. ప్రజాప్రతినిధులై యీ లంచగొండితనమును మాన్పించుటకు పాటుపడలేక పోవుటనుబట్టి అధ్యక్షులకు స్వార్థమున్నదేమో అని అనుమానములకు కారణమగుచున్నది. విచారణసంఘముల నేర్పాటుచేసి యీ లంచములసంగతిని బయలుపరచుట తాలూకా జిల్లాబోర్డులవారి విధ్యుక్తధర్మమై యున్నది.

ముగింపు

1687 సం॥ రమున ఐరోపియనులు హైందవులు కలసి ఒక సంఘముగా చెన్నపురిలో సమావేశమైరి. 19 వ శతాబ్దము వరకు బ్రిటిషు పరిపాలనలో స్థానికపరిపాలన మనదేశమందు లేదు. చెన్నపట్నం, కలకత్తా, బొంబాయి పట్టణములకేమాత్రం కలదు. 1870 లో లార్డు మేయో కాలమున పట్టణములలో మ్యునిసిపాలిటీల ఏర్పాటులున్ను కొద్దిగా గ్రామసౌకర్యమునకై ఏర్పాట్లున్ను జరిగినవి. 1882 లో లార్డు రిప్పను కాలమున ఉద్యోగస్థులు, ఉద్యోగేతరులలో నుండి ఏర్పడ్డ తాలూకా, జిల్లా బోర్డులు ఏర్పాటు కాబడెను. ప్రజాసేవకుల కష్టపరంపరలవల్ల 1919 సంవత్సరమున మాంటేగు చెలమ్స్‌ఫర్డు సంస్కరణలవల్ల ప్రత్యేకముగా లోకల్ బోర్డ్సు గ్రామ, తాలూకా, జిల్లాలకు ఏర్పడెను. అందు ఎన్నికలవల్లనే సభ్యుల ఏర్పాటు కాబడెను. కాని వీటికి ఆదాయము అధికారములు నామమాత్రముగనే యున్నవి. వీటిపరిపాలనయంతయు రాష్ట్రీయగవర్నమెంటు స్వాధీనమం దుంచుకొన్నారు. వయస్సు వచ్చిన వారికల్ల వోటింగు హక్కుండుటలును, ఆదాయము హెచ్చుటకును, స్థానిక పరిపాలనలోనే పోలీసు సిబిలు క్రిమినలు శాఖలపై హక్కుండుటలును ఇంగ్లండులోవలెనే మనదేశమందుండుటకు పాటుపడువారినే యీ సంస్థలకు ఎన్నుకొనవలెను. కాని, విగ్రహపుష్టులను ఎన్నుకోరాదు.

వంగోలు తాలూకాబోర్డు

(ప్రత్యేకవిలేఖరి)

దుద్దుకూరు, మార్చి 28:—

22 వ తేది మధ్యాహ్నం 2 గంటలకు వంగోలు తాలూకాబోర్డు సభ తాలూకాబోర్డు సత్రమునందు శ్రీయుత వీరగంధం శ్రీరాములు చౌదరి బి. ఏ, గారి యధ్యక్షతక్రింద సమావేశమయ్యెను. సభ్యులలో మూడు వంతులకు పైగా హాజరై 8, తీర్మానములపై దీర్ఘమగు చర్చ జరిగెను.

అద్దంకి గ్రామమునందు తాలూకాబోర్డువారి ద్రవ్య సహాయము వలన పోషింపబడుచున్న ప్రభుత్వ వైద్యాలయమునకు డాక్టరును నియమించుట మున్నగు అధికారములు ప్రభుత్వమువారికుండ గూడదనియు, తాలూకాబోర్డువారికే పైవైద్యాలయముపై సర్వాధికారము లుండవలయుననియు అధ్యక్షులవారిచే ప్రతిపాదింపబడిన తీర్మానము చర్చింపబడి ఈసందర్భములన్నియు విచారించుటకు అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఏ. రాఘవయ్యగారలును గల యొక కమిటీని నియమించిరి. వీరు ఏప్రిలు 5 వ తారీఖులోగా విచారించి వివరములను రిపోర్టు చేయుటకు కోరబడెను.

పిమ్మట తాలూకాబోర్డునందు గల ఉపాధ్యాయుల జీతమునందు ప్రస్తుత ఆర్థికదుస్థితి ననుసరించి కొంత తగ్గింపవలయునను తీర్మానము చర్చకు గైకొనబడి ప్రభుత్వ ధనసహాయమువలన పోషింపబడుట ఉపాధ్యాయులకు నెల 1 కి రు 20 ల నుండి 15-8-0 కున్ను తాలూకాబోర్డు ధనసహాయమువలన పోషింపబడుచున్న ఉపాధ్యాయులకు రు 16 నుండి రు 15-8-0 కున్ను తగ్గింపునట్లు తీర్మానింపబడెను. మరికొన్ని తీర్మానములు గానింపబడి సభ విరమింపబడెను.

దుద్దుకూరు సారస్వతసంఘ వార్షికోత్సవము

వంగోలు తాలూకా దుద్దుకూరుగ్రామహయ్యర్ గ్రేడ్ పాఠశాల సారస్వతసంఘ వార్షికోత్సవము వంగోలు తాలూకాబోర్డు అధ్యక్షులును, సుప్రసిద్ధ న్యాయవాదులునగు శ్రీయుత వీరగంధం శ్రీరాములుచౌదరి బి.ఎ. గారి యధ్యక్షతక్రింద నిన్న సాయంత్రం 4½ గంటలకు తాలూకాబోర్డు సత్రమున జయప్రదముగా జరుపబడెను. సభకు చుట్టుపట్ల గ్రామములనుండి అనేక మంది ప్రజలు విచ్చేసిరి. దైవప్రార్థనతో సభ ప్రారంభింపబడెను.

ప్రథమమున అధ్యక్షులను శ్రీరాములు చౌదరిగారు రుపన్యసించుచు సారస్వత సమాజావశ్యకతను గురించియు తత్సంఘోద్దేశ్యములను గురించియు చక్కగ విశదీకరించిరి. ఆధునిక కాలమున విద్యార్థులందరును భాషాసేవయం దప్రమత్తులై మెలగవలయుననియు, ఇంగులకువలయు విజ్ఞానమును సర్వవిధముల సంపాదించుకొను టవసరమనియు, ప్రజాసామాన్యమున కిట్టి యున్న శాఖయములను తరచుగా ప్రబోధించుటవలన మిక్కిలి ప్రయోజనము లభింపగలదనియు నుడివిరి.

పిమ్మట ఎ. వి. రంగస్వామిగారిచే నిలువిద్యాప్రదర్శనము గానింపబడెను. వారికి రజతపతకము గూడ నొసంగబడెను.

విద్యార్థులచే శ్రీకృష్ణతులాభార మను నాటకము రమ్యముగ ప్రదర్శింపబడి సభ్యుల హర్షింపజేసెను. వందన సమర్పణముతో సభ ముగింపబడెను.

సింహము సింహము

డెంటాల్ దంత

క్రీం TRADE MARK చూర్ణము

దంతములను తెల్లగాను, గట్టిగాను కాపాడుటకు సింహము దంతచూర్ణమును, డెంటాల్ క్రీమును మీ కావశ్యకమైయున్నవి. అది పాచిని శుభ్రముగా తొలగించు ప్రత్యేక దంతపేస్టు. అది మిసుల శ్రేయమైనదియు, శ్రుర్లకుండజేయునదియు, పరిశుభ్రపఱచునదియు, స్వదేశీ, ఇతర స్వదేశీ రకములను మించినట్టియు, మేలైన టూత్ క్రీం.

సోల్ ఏజంట్లు:—Hebatbhoy Abdeali

15, Mirza Street, BOMBAY No. 3

హెబట్‌భాయ్ అబ్దీలి, 15, మీర్జాస్ట్రీట్, బొంబాయి నెం 3 రు.

మద్రాసు స్టాకిస్టులు:—

మెస్సర్సు ఏ. బి. పరీఖ్

వైనాబజారురోడ్, మద్రాసు.

LION DENTAL CREAM.

TOOTH POWDER. No.1

చెముడుగ్రామములో విగ్రహములు దొరకుట

సాలూరు తాలూకాలో చేరిన చెముడుగ్రామమునకు ఉత్తరదిశగా 8 ఫర్లాంగుల దూరములో తేనెలకొండ అనేపేరుకలిగిన పర్వతప్రాంతమందు అనగా పర్వతముదిసుగ 10 గజముల దూరములో ఒక దిబ్బగా మన్నువుండెను. అది గత అక్టోబరు నెల తే 13 దీ వంగళవారమున వీచిన గాలివాన వరదలకు చెముడు శంబర అనే గ్రామదులకు కలిగి రెండు రోజులంకలకి అదిబ్బగావున్న మట్టిని కరుగజేసెను. ఆదిబ్బలో సప్త ప్రకాశులై పైప్రకాసిన శివ, పార్వతీ, గణపతి, నందికేశ్వర, సహితులై లింగమును పరివట్టమును యీ మొదలగు దైవ విగ్రహములను చెముడు ఎస్టేటు బందలంపి పిరకా ఆమినుగారు, మరాశ్రీ విల్లింద వెంకటప్పవాచార్యులుగారు తే 16-8-32 దీని సాయంకాలము గం 4 లకు ఆకొండ ప్రాంతమున విశ్రాంతికొరకు కొందరు స్నేహితులతో కలసి ఆపర్వతప్రాంతమున విహరించుచుండగా అద్దేవ దేవుండగు ఉమాకాంతుడు ప్రమథగణ పరివేష్టితుడై శ్రీ ఆమినుగారి నేత్రద్వయమునకు కాన్పించెను. అదిగని ఆమహనీయుడు ఆశ్చర్య భావ్పతో యయులుగ్రమ్మి తనుపుల కాంకితుండై నిటలతట విమల విశారదుడై యేమీ? యిద్దేవదేవుడు కాన్పించుట నా అదృష్టమనితలచి ఆమట్టిని తన కరద్వయముచే ఊడదెకికి ఆశివాగ్రహములు బైటికి కాన్పించులాగున దీసి అవిగ్రహములను తన చేలముచే తుడచి మళ్లీ అచ్చటనేవుంచి చెముడుగ్రామమునకు స్నేహబృందముతోను రైతులతోను తిరిగివచ్చి ఆగ్రామ యజమానులకు మరికొందరికి యెరింగించెను. అది మొదలు నేటివరకు పూజాది కార్యభారము గావించుచూ వున్నారు. తరువాత అద్దేవుని దర్శించుటకు పైనిప్రాసిన తేదీ లగాయతూ నిత్యము వచ్చు బాలులు, బాలికలు, యువ్వనులు, కౌమారవృద్ధులు, ధనికులు బీదజనులు, మొదలగాగల జనసమూహమునకు వర్ణించ నలవిగాదు.

ఇచ్చట అద్దేవుడువున్న స్థలమునకు పుణ్యప్రదమగు ఉత్తరవాహినియగు సువర్ణముఖీనది 10 గజముల దూరములో సుధాశుభ్రర స్వచ్ఛంద నిర్మలోదకముచే విరాజిల్లు నదియున్నూ ఆనదియురుపార్శ్వములందు చూత, పనస ఆమ్రాతక, తింత్రిణీ బిల్వ కుటజములచే ఒప్పిదమగు ఉద్యాన వనములు శుభ్రమైన ఆసుక తిన్నెలున్నూ వున్నవి.

యాత్రికులకు మనోల్లాసము కలుగజేయుటయందు ఆసహన విలాసముగా సుఖప్రదముగా సౌఖ్యరాసిగా వుండనటుకు గర్హితము. ఈనదికి సహకారియగు శంబరగ్రామమునది 4 ఫర్లాంగుల దూరములో వున్నది. గాన యీసంవత్సరమునుండి మహాజనుల సహాయము కలిగినచో రాబోవు సంవత్సరము మహాశివరాత్రికి 8 దినములు యాత్రజరుపుటకు యీ గ్రామములో వారు యితర గ్రామములవారు ఆభిలషించుచున్నారు. గావునను మహాజనులు ఆర్యవతంసులు సోదరసోదరీలు యావన్మంది యీస్థలమునకు దయచేసి యిచ్చట శ్రీ శివలింగేశ్వరస్వాములవారిని దర్శించి తీర్థప్రసాదములను స్వీకరించి యీగ్రామాధికారుల వుద్దేశమునకు చేయూత నొసంగి మమ్ముల యావన్మందిని కృతార్థులుగాజేయ ప్రార్థితులు.

మానాపురు సత్యనారాయణ,

ఆరిగతోట వెంకటస్వామి.

సందేహము

శ్రీమన్మహారాజాధిరాజగు భోజమహారాజుగారు కవీశ్వరులకు అక్షర లక్ష బహుమతి ఇచ్చువాడుక ఇప్పటికిన్ని చెప్పకొను ఆచారముకలదు. ఏలాటి మహారాజైనను అక్షరమునకు లక్ష నాణెములు ఇచ్చుట విపరీతముగా నా స్వల్ప మనస్సునకు తోచి లక్ష అనునది భోజ మహారాజుగారి పాలనలో ఒక నాణెము పేరు. అనగా ఇప్పటికాను రూపాయ, అర్ధ, పావలా మున్నగు నాణెములు వలెవుండి వుండును. అట్లయినచో మహాదాత మహారాజు అగు అభోజ మహామహుడు అక్షరమునకు లక్ష అనుపేరు గల నాణెమును ఇచ్చివారన్న విపరీతయుగా ఉండ దని నాకు తోచినది. చదువరులు ఇందుకు భిన్నాభిప్రాయమున్నచో నన్ను క్షమించి యీ పత్రికద్వారా వెల్లడించ కోరెద.

పోలేపెద్ది రామకృష్ణారావు,

నికింద్రాబాద్.

జీసనుసందేశము

టాల్‌స్టాయి విరచితము. తల్లాప్రగడ ప్రకాశరాయుడుగారిచే అనువదింపబడినది. వెల 0-6 0 ఈ పుస్తకమును వి. పి. గా పంపమని ప్రతిదినమును ఉత్తరములు వచ్చుచున్నవి. మూడు పుస్తకములకంటె తక్కువ వి. పి. గా పంపినయెడల పోస్టు ఖర్చులు చాలయనుగాన అట్లు పంపబడవని మనవి చేయుచున్నాము. పుస్తకము వెల 0-6-0 లున్ను పోస్టుఖర్చులని 0-1-0 యున్ను 0-7-0 ల బిళ్లలు కవరులోపెట్టి పంపినయెడల పుస్తకము బుక్కుపోస్టు ద్వారా పంపబడును. 0-8-0 లు పంపిన అన్‌రిజిస్టర్డు పార్సిలు ద్వారా పంపబడును. ఈ విషయమును గమనించ ప్రార్థితులు. ఇదివరలో వ్రాసినవారికి ప్రత్యేకముగా వ్రాయుట కష్టము గాన వారుకూడ దీనిని తమకు జవాబుగా నెంచవేడెదము.

తల్లాప్రగడ నరసింహశర్మ,

ఆనందనికేతనం, చాగల్లు. (29-8-32)

వైద్యుని అభిప్రాయము "ఒక పునరుద్ధరణము!"

ఈ దిగువ చిత్రింపబడిన పటములు ఇంగ్లాండునందు, గిల్డుఫోర్డులో బెల్‌ఫీల్డు రోడ్డున నున్న హుక్ అను శిశువువి. ఆ శిశువు వ్యాధిగ్రస్తుడై, ఇక బ్రదుకడని ఆశ వదలుకొనిరి. అప్పుడు కౌ & గేటు పాలాహారము నీయగా అతడు పునరుద్ధరింపబడుట యీ పటములు చూపించుచున్నవి.



"కౌ & గేటు"కు పూర్వము

వయస్సు 4 నెలలు.

"కౌ & గేటు"కు పిమ్మట

వయస్సు 10 నెలలు.

జన్మించిన కొద్దికాలమునకు ఈ శిశువునకు కళ్ళువాయి దగ్గు సంభవించెను. క్రమేణ క్షీణింపసాగెను. రొమ్ముపడిసెను, ఊపిరితిత్తులువాచుట, మున్నగువ్యాధులుకూడ నా దగ్గ ననుసరించినవి కాని మిసుల కష్టముమీద నవి యాపుదల కాబడినవి. అప్పుడాశిశువు మిసుల దుర్బలుడై యుండి ఏ యాహారము నిచ్చినను అనుకూలముగా లేకుండెను. వైద్యుడు 30-6-1930 తేదీన యిట్లు వ్రాసెను.

"ఎన్నిపదార్థము లుపయోగించినను ఏమియు ప్రయోజనము లేక పోయెను. కౌ & గేటుయొక్క ఫలితములు నిజముగా అద్భుతమైనవి వాస్తవమున, ఈసందర్భమొక పునరుద్ధరణమే యనవచును."

(సం).....యం. బి. సి హెచ్. బి.

హుక్ అను ఆశిశు విపుడు శిశుప్రదర్శనములందు 2 బహుమతుల బడసెను.

COUPON COUPON

ఈ కూపనుమీద పేరును విలాసమును వ్రాసి, నమూనానిమిత్తము 2 అణాలతో ఏజెంట్లకు పంపుడు.

పోస్టుఖర్చులు భరించి పంపుదురు.

పేరు .....

విలాసము .....

క్రీములు లేవు. చేతితో తాకబడలేదు.

భారతదేశమునకు సోల్ ఏజెంట్లు:— 5

కార్ అండు కో, లిమిటెడ్.,

బొలార్డు ఎస్టేటు, బొంబాయి. మరియు, కలకత్తా, కరాచీ, మద్రాసు.

"కౌ & గేటు ప్రత్యేకపు క్రొత్తటిన్నులలో యెప్పటి కప్పుడు వేయబడి మూయబడుచుండును. ప్రతిటిన్నుయందును పరిపూర్ణస్థితిలోయున్నట్లు గ్యారంటీ పత్రముండును.

భారతదేశపు ప్రఖ్యాతిగాంచిన అగరువత్తులు.

సువాసనయు, పరిమళమును, బాగుగానుండి వాటి శ్రేష్ఠత్వమునకు పేరుగాంచినవి. ప్రతిచోటను విరివిగా నుపయోగింపబడుచున్నవి. మహారాజులు, నవాబులు, నాయకులు, గొప్పగొప్పవారెల్లరి యాదరణ ప్రోత్సాహములను బడయుచున్నవి. అన్నితరగతులవారికి తగినరకములు గలవు. ఎల్లప్పుడును, మా "భరతచాన్" అంబరవత్తినే (నెం 48 రు. శేరు 1 కి రు 3, నెం 32 రు శేరు 1 కి రు 2. నెం 16 రు, శేరు 1-0-0) ఉపయోగించుటకు నిశ్చయించుకొనుడు: నర్గిస్‌వత్తి నెం 1 రు, రు 1-8-0. నెం 2 రు, రు 1-0-0, నెం 5 రు, రు 0-12-0, సురియు, అరగజ, దశాంగ, మున్నగునవి. మా సోప్ నట్ పౌడరు స్వచ్ఛమైనదనిన్ని, శ్రేష్ఠమైనదనిన్ని, పూచీగలది మణంగు 1-కి రు 3-12-0 పూర్తివివరములను తయారుచేయువారివద్దనుండి బడయవచ్చును.

ది స్వదేశీ పర్‌ఫ్యూమరీవర్క్సు చిక్‌పేట, బెంగుళూరు సిటీ.



ప్రకటన

ప్రపంచ ఖ్యాతిగాంచిన డిటుజ లాంతర్లు తయారుచేయు న్యూయార్కు నివాసస్థులగు ఆర్. ఇ. డిట్జు కంపెనీవారు కొన్ని ప్రత్యేక సౌకర్యములవలన జర్మనీదేశములో తమ డిట్జు లాంతర్లను తయారుచేయుటకు ప్రారంభించినటుల తెల్పుటకెంతయు సంతసించుచున్నారు.

మామూలు డిట్జు లాంతర్లందుగల శ్రేష్ఠమైన పనితనము, దృఢత్వము వెనుకటి మాదిరిగనే యుండగలదు. జర్మనీలో చేయబడుచున్న ప్రతి డిట్జు లాంతరు ఇదివరకు కంటె మంచి పనితనము కలిగియుండుటకును, త్రుప్పు పట్టకుండుటకును రెండు రేకులు కలిగియున్నవి.

జర్మనీలోచేయబడిన డిట్జు లాంతర్లు ఇదివరకు వాటికన్న శ్రేష్ఠముగ నుండి, ఇదివరలో అమెరికాలో తయారుచేయబడిన వాటికంటె దీర్ఘకాలము మన్నును. గనుక డిట్జు కంపెనీవారు హైందవుల కోరునదేమనగా గత 25 సంవత్సరములనుండి చూపుచున్న యభిమానమునుచూపి నూతన లాంతర్లనే కొన ప్రార్థించుచున్నారు.

శైశవముననే ఆతనికి సరియైన పోషణ నొసగుడు.

M M 11

మీ శిశువుయొక్క భావి ఆరోగ్యమును, సౌఖ్యమును, కేవల మాతని శైశవాహారము మీదనే ఆధారపడియుండును. మీ రాతనికి సరియైన యాహారమును, అనగా, గట్టి యెముకలను, దృఢమైన అవయవములను, మంచి దంతములను నిర్మింపగల యాహారము నొసగుచున్నట్లు చూచుకొనుడు. గొల్లభామపాలు శిశువులకు శ్రేష్ఠమైన ఆహారము.

స్విట్జర్లాండులో దొరకు మేలైనపాలకు స్వచ్ఛమైన చక్కెరను కలుపబడి గొల్లభామ పాలు తయారుకాబడినవి. అందు విటమిన్లు పూర్తిగానవు. స్థానికములందు దొరకు పాలకంటె మూడురెట్లు పోషకపదార్థముల గలిగి యున్నవి. సంపూర్ణముగా స్వచ్ఛమైనవి. మీ శిశువుకు గొల్లభామపాలు నేడే ఆరంభింపుడు!

MILKMAID MILK

మీ గృహమును కాపాడుకొనుడు



వీలైనంత సుఖమును
గుడ్‌విన్స్ అకేషియా సబ్బుద్వారా
సంపాదించుడు. స్వచ్ఛత, సువాసనల
యందు దీనికి ప్రత్యేకస్థాన మొసంగబడుటచే
వేలకొలది నుపయోగించుచున్నారు.

వ్యాపారవివరములకు ఆల్‌ఫ్రెడ్, డబ్లియు, బ్రూక్
పోస్టుబాక్సు నెం. 375, బొంబాయి.
గుడ్‌విన్స్, మాంచెస్టరు వారిచే చేయబడినది.

"చిత్తూరి రంగయ్య, వ్యాపారి, కాకినాడ" జి. 3

శతకమంజరి (భక్తిసంపుటము)

ఆంధ్రగ్రంథమాలలో మొదటి పుస్తకము

ప్రకాశకులు: కాశీనాథుని నాగేశ్వరరావుగారు

ఈపుస్తకంలో వృషాధిపశతకము, సర్వేశ్వరశతకము, దేవకీనందన శతకము, ఒంటిమిట్ట రఘువీరశతకము, నాగాయణశతకము, కాళహస్తీశ్వర శతకము, దాశరథిశతకము, రంగశాయిశతకము, రామతారకశతకము, రామచంద్రశతకము అనే పదిశతకాలు ఉన్నవి. ఒక్కొకశతకానికి దానిని విమర్శిస్తూ ప్రకాశకులు వ్రాసిన మంచిపీఠిక ఉంది. చాలా వ్రాతప్రతులతో సరిచూచి వాటిల్లోనుంచి తీసిన పాఠాంతరాలున్ను ఎక్కింపబడినవి.

డిమ్మీసైజు 112 పుటలు, మంచికాగితాలు, మేలుబైండు. వెల రు. 0-8-0

అంచెకూలి కొనువారిదే. శతకములు విడిగాదొరకగలవు.

మేనేజరు,

ఆంధ్రగ్రంథమాల, 6-7, [illegible] శెట్టివీధి, జార్జిటవున్, చెన్నపురి.

ప్రపంచపరిణామము

(డాక్టరు లంక సుందరంగారు)

ఈజిప్టుదేశ స్థితి

క్రిందటి శనివారము వ్రాసిన వ్యాసమునందు సమీపప్రాచ్యసమస్యలను గురించి నేను ముచ్చటించియుంటిని. అందు ప్రస్తుతపు ఈజిప్టుయొక్క ప్రారంభదశను గురించి స్పష్టముగా సూచించియుంటిని. తుర్కీ రాష్ట్రము తరువాత ఈజిప్టు దేశమున దృఢ్ఢముగ నుండియుండుటచేత దానిని గురించి యీక్రింది చర్చ చేయుదము.

ఈజిప్టుదేశము ఆఫ్రికాఖండమునకు ప్రాగుత్తరభాగమును ఆక్రమించుకొని యున్నది. భారతవర్షమునకు గంగానది ఏరీతిగానున్నదో ఆదేవిధముగ నైలుమహానది ఈజిప్టుదేశమును సారవంతముగా జేయుచున్నది. తూర్పుదిశయందు ఎర్రసముద్రము అరేబియాద్వీపకల్పమునుండి ఈజిప్టును విడదీసి వైచియున్నది. దక్షిణభాగమున అబిసీనియా సామ్రాజ్యము సుడాను దేశము సరిహద్దులుగా యుండియున్నవి. ఇకపడమరదిశయందు సహారా ఎడారి విస్తీర్ణత తెలియకుండా వ్యాపించియున్నది.

ఈ ఈజిప్టుదేశముయొక్క విస్తీర్ణత షుమారు ఎనిమిదిలక్షల చతురపుమైళ్లు. జనాభాసంఖ్య నూటపదిలక్షలమంది. దీనినిబట్టి చూడగా మనకు ఒకటి రెండు విషయములు బోధపడగలవు. మొదటివిషయము దేశమునందు జనసమ్మర్దము లేనందువలన ఆర్థికముగా హీనదశయం దున్నది అని తేలగలదు. రెండవవిషయ మేమన దేశీయజనులు కొంతవరకు అనాగరికులు చురుకుగలవారు కారు అనియే. మొత్తముమీద యీ రెండు విషయములు యథార్థములు.

ప్రథమమున ఈజిప్టుయొక్క ఆర్థికవిషయములను గురించి మనము చర్చజేయుదము. నైలునది లేనిదే ఈజిప్టు దేశీయులు నిలువజాలరు. నైలు యొక్క ప్రభావముచేతనే అనాదికాలమునుండియు ఈజిప్టు దేశము నాగరికతాస్థానముగా ప్రబలియుండెను. మహాభారత యుద్ధకాలమునకు పూర్వము గూడ ఈజిప్టునందు ఉత్కృష్టమైన నాగరికత యుండియుండెననియు దీనికంతయు నైలునదియొక్క సానుభూతియే కారణమని మనము చరిత్రరూపముగా ఎరిగిన విషయమే. నైలునది ప్రవహించు దేశమంతయు అతి సారవంతమైనది. ముఖ్యముగా ప్రత్తి, పొగాకు యీ స్థానమున ఉత్పత్తిఅగును. వీటి రెంటిమీదనే ఈజిప్టు దేశీయులు ఆధారపడియుందురు. కొంతవరకు వరి మొదలగు ధాన్యములుకూడ యీ దేశమున పండుచుండును. కాని "ఫెల్లాహీను" అనబడు ఈజిప్టుదేశీయులు ఆర్థికముగా ప్రత్తిపంటమీద ఆధారపడి యుందురు. ఈ ప్రత్తినంతయు పరాయి దేశములకు, అనగా యింగ్లాండు, యిటలీ, ఫ్రాంసు మున్నగుదేశములకు ఎగుమతిజేసిన గాని ఫెల్లాహీనులకు భుక్తి గడువజాలదు. దేశమునందు పరిశ్రమల విధానము ప్రబలి యుండలేదు. వస్తువులయొక్క ధరలు పరాయిదేశస్థులయొక్క యిష్టానుసారముగా నిర్ణయింపబడుటచేత, ఈజిప్టుదేశీయులు తమయొక్క శక్తిసామర్థ్యములతో సృజింపబడిన వస్తువులయొక్క ఫలితములను పూర్తిగా అనుభవింపజాలరైరి. దేశమునందలి వర్తకవిధానమంతయు యితరదేశీయుల చేతులలో యిమిడియున్నది. యిదేవిధముగా బ్యాంకులన్నియు కూడ యింగ్లీషు, ఫ్రెంచి, యిటాలియను, అమెరికను దేశీయులచే నడుపబడుచున్నవి. అన్నివిధములగాను, ఈజిప్టుదేశస్థులు మనభారతీయుల కన్న హీనస్థితియందు యుండుట మనము గాంతుము.

ఇదేవిధముగ వాణిజ్యవిధానము కూడ పాశ్చాత్యులు ఆక్రమించుకొని యుండిరి. పైన ముచ్చటించిన మధ్యధరాసముద్రమును ఎర్రసముద్రమును సూయిజుకాలువ కలిపివైచినది. షుమారు 70 సంవత్సరములక్రిందట లెస్సెపుఅను ఫ్రెంచి యింజనీరు అప్పటి "ఖెడివు" అనుమతిపొంది యీసూయజు మహాకాలువను ఏర్పాటుజేసెను. ఈకాలువ మూలకముగా పాశ్చాత్య దేశములకును భారతదేశము మున్నగు ప్రాచ్యదేశములకును అతిశీఘ్రకాలములో అందుబాటు కలుగజాలెను. పూర్వార్థగోళముయొక్క వాణిజ్యవిధాన మంతయు యీసూయజుకాలువ మీద ఆధారపడియుండెను. కొంతకృత్రిమముచేతను, కొంతదౌర్జన్యముచేతను, మరికొంత పెడియొక్క ఆర్థికదుస్థితిచేతను, యింగ్లీషువారు డిజరాలి మహామంత్రియొక్క పన్నుగడలకు పర్యవసానముగా నాలుగుకోట్ల రూపాయిలు ఈజిప్టు పరిపాలకునకు అప్పుపెట్టి సూయజుకాలువను తమవశములోనికి తీసుకొనివచ్చిరి. అప్పటిలో యీకాలువ ఉన్నతదశకు వచ్చును అను ఉద్దేశము ఉండియుండలేదు. రష్యాదేశపుచక్రవర్తి ఖెడువుకు అప్పుపెట్టి సమీప ప్రాచ్యదేశములందు తనయొక్క పలుకుబడిని, ప్రతిష్ఠను నెలకొల్పనేమో అను భయముచేత డిజరాలిమంత్రి యీపన్నుగడను పన్నియుండెను. దీనికి కారణ మేమన, అప్పటిలో రష్యాదేశము ఆర్థనిస్థానము ద్వార భారతదేశముమీద కన్నువైచియుండెను. బ్రిటిషు సామ్రాజ్యమునకు మనదేశము మూలాధారమై యుండుటచేత, యిట్టి యుద్దేశములను బ్రిటిషువారు సహింపజాలరైరి. ఇందుమూలముగానే ఆర్థనిస్థానముమీద వీరు మూడుపర్యాయములు యుద్ధము చేసియుండిరి. సూయజుకాలువను వశము చేసుకొనినవెంటనే, బ్రిటిషు సామ్రాజ్యమునకు స్థిరమగు లంకె ఒకటి నెలకొల్పబడెను. ఆనాదికాలమునుండి ఆఫ్రికాదేశము నంతయు చుట్టిపెట్టుచుండిన బ్రిటిషుప్రాగయోడలు యిప్పుడు ముక్కుకు సూటిగా యింగ్లాండునుండి యిడియాకు అతి సులభముగా ప్రయాణము చేయగల్గెను. యిందు మూలమున రెండునెలల ప్రయాణము పదునైదు రోజులలో జరుగుచుండెను. దీనివలనసే, బ్రిటిషు సామ్రాజ్యమునందలి ఆస్ట్రేలియా, నూజీలాండు దేశములుకూడా యింగ్లండునకు దగ్గిరగా తీసుకొనిరాబడెను. ఇప్పటిలో సింగపూరుపట్టణమందు నావికాదళమును నెలకొల్పుటకుగాను బ్రిటిషువారు ఒకరేవుస్థానము నిర్మించుటకు ప్రయత్నములు గావించుచుండిరి. ఇది యింకను పూర్తికాలేదు. అయినవెంటనే ప్రపంచమునందంతటను యింగ్లీషువారికి ఆయువు ఎట్లు కుదరగలవు? వీటిమూలమున బ్రిటిషుసామ్రాజ్యముయొక్క పటుత్వము చేకూరగలదు. యిట్టిఆయువుపట్టుయొక్క పరుసలో సూయజు కాలువ బ్రిటిషువారికి ప్రాధాన్యము పేరుననుసరించి మాత్రము నానారాష్ట్రీయులయొక్క షేరులమీద ఆధారపడిన ఒక కంపెనీ యీసూయజుకాలువను పాలించుచున్నది. కాని ముఖ్యమైన షేరులన్నియు బ్రిటిషువారిస్వాధీనములోనే యున్నవి. అందువలన వారు నెలవిచ్చినరీతిని యీసూయజుకాలువయొక్క వాణిజ్యమంతయు నడుపబడుచున్నది. యించికేపుప్రభువు బ్రిటిషువారి ప్రతినిధిగా ప్రతిమాసముజరుగు సూయజుకంపెనియొక్క సమావేశములకు హాజరైవారియొక్క యుద్దేశములను అమలులోనికి తెచ్చుచుండెను.

ఇంతవరకు సూయజుకాలువ ఏరీతిని బ్రిటిషు సామ్రాజ్యమునందు ముఖ్యస్థానమును అలంకరించియుండెనో మనము విచారించియుంటిమి. ఇప్పుడుతత్కాలువ ఏవిధమున ఈజిప్టుయొక్క దేశీయచరిత్రను మార్చవలచేసెనో మనము కొంత పరిశీలింతము. ముఖ్యముగా యీకాలువ పరిపాలనమునందు ఈజిప్టు దేశీయుల కెంతమాత్రము తావు లేదు. దీనికిపైగా యీ కాలువమీద ఆర్జించిన కోట్లకొలది ద్రవ్యమంతయు బ్రిటిషు ఫ్రెంచి యిటాలియను దేశీయులకు ప్రతి సంవత్సరము లభించుచున్నది. ఇంతియగాక ఈజిప్టుయొక్క నిరంకుశ దేశీయప్రభుత్వమునకు ఆటంకముకూడ సంభవించినది. దీనినిగురించి కొంత మీకు యీ దిగువ ముచ్చటింతును.

19 శతాబ్దములోకూడా భారతదేశమునందేరీతిని బ్రిటిషువారు స్థాయి కుదుర్చుకొనిరో, అదేరీతిని యింగ్లీషు దేశస్థులు ఈ జిప్టునందు తమయొక్క ప్రతిభను నెలకొల్పియుండిరి. ఖెడివులు అసమర్థులగుటచేత బ్రిటిషువారు మెల్లమెల్లగ దేశమునందు తమయొక్క పలుకుబడిని నెలకొల్పి యింగ్లీషుభాషయందు "స్ఫియర్ ఆఫ్ యిన్ ఫ్లుయెంసు" అను రీతిని తమయొక్క ప్రభుత్వమును చెలాయించుచు వచ్చిరి. మొదట ఆర్థికముగా ఈ జిప్టు పరిపాలకులకు లంచములు పెట్టిరి. తదుపరి ఒలోమను రాజులయొక్క బాధనుండి తొలగిపోవుటకుగాను ఖెడివులకు తగిన సైన్యమును సరఫరాజేసిరి. అటుపైన దేశమునందలి ముఖ్య ఉద్యోగములన్నియు బ్రిటిషు ప్రభృతుల చేతిలోనికి తీసుకొని రాబడినవి. ఇదేవిధముగ దేశమంతయు బ్రిటిషువారి అధీనములోనికి తీసికొని రాబడినది.

ఈ జిప్టు దేశము నందలి సారవంతమైన సుడాను రాజధానియందు మహదీయునబడు మతనాయకుడు ఖెడివుల అధికారమునకు తిరుగుబాటుగ కాలమున, వానిని ఓడించి, తుదకు యీరాజధానిని ఈజిప్టుఅధికారులచేతనుండి తొలగించి స్వంతరాజ్యముగా భావించుచు నెలకొల్పిరి. ఇప్పటిలో సుడానుదేశము యింగ్లీషువారి ప్రభుత్వమునకు లోనైయున్నది అనుటకు సందేహము లేదు.

ఇట్టి సమయములో 1914-1918 మహాసంగ్రామము తటస్థించెను. క్రిందటివ్యాసములో స్పష్టపరచినట్లుగా, యింగ్లీషువారు ఈజిప్టును ఒటోమనుచక్రవర్తులబారినుండి తొలగించి ప్రత్యేక రాజ్యముగా నెలకొల్పి, ఖెడివులయొక్క సంతతియందుదృష్టించిన ఫువదుగారిని రాజుగా నియమించిరి. ఇప్పటికి ఫువదుగారు రాజ్యమునకు వచ్చి పదునైనిమిది సంవత్సరములాయెను. పేర్కొనుటకు స్వతంత్రరాజ్యముగాని, వ్యవహారరీత్యా ఈజిప్టుదేశము ఖెడివుల రాజ్యపాలనము నందలి ముఖచిహ్నములను మాత్రము వీడియుండ లేదు. దేశమునందలి ముఖ్యోద్యోగస్థులందరు యిదివరకు బలె యింగ్లీషువారై యుండిరి. సూయజుకాలువ యందు స్వేచ్ఛగా వాణిజ్యమునుజరుపు విషయమీద "కాలువసైన్యము" అను నొకదానిని, ఈజిప్టు ముఖ్యపట్టణమయిన కైరోనగరమునందు నెలకొల్పిరి. కైరోపట్టణపు పోలీసుకమిషనరుగారు రష్యాలు పొషాయనబడు యింగ్లీషు దేశస్థుడే నైలుమహానదిమీదయుండిన అస్సువానుఅనబడు పట్టణమువద్దకట్టిన ఆనకట్ట బ్రిటిషువారిసొత్తుతో కట్టబడి వారి యాజమాన్యముక్రింద యుండియున్నది. "కాపిచులేషన్స్" అనబడు పాశ్చాత్యుల వ్యవహారవిధానమునుసరించి ఏర్పరుపబడిన యేకపార్టీ న్యాయస్థానములనుబట్టి ఈజిప్టునందు నివసించుచున్న పాశ్చాత్యులందరు తమతమ కోర్టులయందుతప్ప దేశీయ న్యాయస్థానముల యొక్క తీర్పులకు బాధ్యులుకాజాలరు. అనగా శ్వేతముఖులగునా రందరు ఈజిప్టుదేశీయులకన్న ఎక్కువ నాగరికతగలవారు. వారితో సమానమైన నీచస్థితికి దిగజాలరు. ఆనుసమస్య ప్రతిపాదింపబడియున్నది. ఇంక అనేకవిధములగా ఈజిప్టుదేశము అస్వతంత్రరాజ్యముగ మరలమార్చబడెను.

యుద్ధానంతర కాలమునందు ప్రపంచమునందంతయు క్రొత్తఆదేశములు బయలుదేరినమాట ఎల్లరకు తెలిసినవిషయమే. సమీప ప్రాచ్యదేశీయులందు మహమ్మదీయులకు నూతనసంస్థలు అనేకము బయలుదేరియుండెను. భారతదేశమునందు కాంగ్రెసునాయకులు చేయుచుండిన ప్రచారమంతయు ప్రపంచమునందలి అన్నిదేశములందును వ్యాపింపమొదలుపెట్టెను. భారతదేశమునందు గాంధిమహాత్ముడు లేవదీసిన నూతన దేశీయసంస్థలు త్వరగ ఈజిప్టుదేశమునందుకూడ మొలకలెత్తెను. ఈజిప్టుదేశ ప్రజలుకూడ బ్రిటిషువారి యాజమాన్యముక్రిందనుండి తొలగిపోయినగాని తమకు ముక్తి లేదు అను అభిప్రాయమును దృఢముగా నమ్మగల్గిరి.

ఇందువలన దేశమునందు స్వతంత్రజీవమొకటి యుద్భవిల్లెను. జఘులులుపాషా అను మహానాయకుడు బయలుదేరి దేశమునందు ప్రచారము సలుపసాగెను. కాంగ్రెసు భారతదేశమునందు ఏరీతిని పాటుపడుచుండెనో ఆదేవిధమున యుద్ధానంతర కాలమునందు జఘులులుగారు ఈజిప్టునందు వఫదుఅను ఒక సంఘమును స్థాపించెను. అనతి కాలములోనే దేశీయులెల్లరు వీరి ఆదేశములను ఆమోదించి తోడ్పడుచుండిరి. వీరియొక్క ప్రతిష్ఠ అతీతమగుచుండుటచేత బ్రిటిషువారి ప్రోత్సాహమువలన ఫువదురాజు వీరిని దేశమునుండి తరిమివైచిరి.

జఘులులుపాషాగారు దేశభ్రష్టులైరి గాని, వఫదుసంఘము మాత్రము దేశమునందు స్థాయికుదుర్చుకొనగల్గెను. ఈ సంస్థ దినదినప్రవర్ధమానమగుటచేత యింగ్లీషువారుకూడ వీరితో సంధి జేసికొనినగాని వీలులేదు అని నిశ్చయింపవలసివచ్చినది. ఇందుమూలమున జఘులుపాషాగారిని మరల ఈజిప్టుదేశమునకు రాగల్గునట్లు వీలు యిచ్చియుండిరి. అప్పుడు క్రొత్త రాజ్యాంగవిధానము నొకదానిని నెలకొల్పి జఘులుంగారిని స్వేచ్ఛారాజుగా నడలివైచిరి. దేశమునందు పలుకుబడి యుండుటచేత, వీరు అతిత్వరలో ప్రధానమంత్రిత్వమును స్వీకరించి శాసనసభయందు తమయొక్క ఆదేశములను కార్యనిర్వాహకవిధానమును అనర్గళముగా నెగ్గించుకొనసాగిరి.

ప్రధానమంత్రిత్వము చేకూరినతోడనే, వీరు యింగ్లీషువారు అనాదికాలమునుండి అనుభవించుచున్న ఆక్రమ హక్కులను రద్దుచేయుటకు కంకణము కట్టుకొనిరి. వీటిని రద్దుజేయుటకుగాను, జనులలు పాషాగారు లండను నగరమునకు 1924 వ సంవత్సరమున ఒక సమావేశమునుగూర్చి యింగ్లీషువారితో ఒక సంధి యొడంబడిక పత్రమును తయారుజేసిరి. కాగితముమీద వ్రాసిన సిరా ఆరకమునుపే, బ్రిటిషువారికి దురభిప్రాయములు పుట్టెను. వీరి కుట్రలచేత ఫువదురాజుగారు దేశమునందు నూతనముగా నిర్మింపబడిన శాసనసభను రద్దుజేసి, జఘులులుగారు లండనులో తయారుజేసిన సంధియొడంబడిక పత్రమును యీ సభచేత ఆమోదింపబడుటకు వీలులేకుండ జేసిరి. ఇందుమూలమున 1924 వ సంవత్సరమున జరిగిన సంధియొడంబడికలు ఉపసంహరింపబడినవి. దేశమునకు తిరిగివచ్చిన తోడనే జనులలుగారు చేయదగిన పనులు కనుపడజాలకుండెను.

వీరు పదచ్యుతిని స్వీకరించిన కొలదికాలములోనే మృతికొందిరి. ఇందుమూలమున ఈజిప్టుదేశమునకు మీరలేని ముప్పువాటిల్లెను. దేశమునందు నిరంకుశ ప్రభుత్వము అమలులోనికి తీసికొనిరాబడెను. బ్రిటిషువారి సైన్యములు పనుకుబడిలేని ఫువదు రాజుగారిని మాత్రము సురక్షితులుగా జేయుగల్గెను. కాని వఫదు సంస్థమాత్రము మరింత తీవ్రముగా దేశమునందు ప్రబలజాలెను.

జనులలు పాషాగారి అనుచరులలో ముఖ్యుడైన నహాసుపాషాగారు నాయకత్వమును ఉద్ధరించుటకు ప్రయత్నములు సల్పిరి. జనులలుగారి అనంతరము ప్రధానమంత్రియగు మహమదుపాషాగారు మితవాదులు. వీరుకూడా లండను సంధిని మరల తిరుగజేయ ప్రయత్నించిరి. కాని విఫలులైరి. దేశమునందు వఫదుయొక్క బలిమి ఎక్కువగుటచేతను యీసంఘముయొక్క సహాయములేనిదే పరిపాలనము యథావిధిగ సాగజాలదు అని విశదమగుటచేతను ఫువదురాజుగారు రాజ్యాంగవిధానమును సక్రమమార్గమున చెప్పప్రయత్నించెను. తక్షణమే నహాసుపాషాగారు జయప్రదముగా శాసనసభను అక్రమింపగల్గెను. అప్పుడే జాతీయసంస్థలన్నియు మరల తలలెత్తసాగెను. కీర్తిశేషులైన చిత్తరంజను దాసుగారు కాంచినరీతిని నహాసుపాషాగారు శాసనసభలలోనుండి రాజ్యాంగ విధానమును విచ్ఛిన్నముచేయ నిశ్చయించిరి. ఇందుమూలముగా, బ్రిటిషువారిపలుకుబడికి భంగముగాగా, మరియొకపర్యాయము రాజ్యాంగవిధానము రద్దుపరుపబడెను.

ఇప్పటిలో, నిద్కీ పాషాగారు శాసనసభ లేకుండా, వఫదుసంఘమును రద్దుపరచి, సైన్యముమీద ఆధారపడి రాజ్యాంగవిధానము నడపుచుండెను. వీరిప్రభుత్వము అమలులోనికివచ్చి ఇప్పటికి నుమారు మూడుసంవత్సరములైనవి. ఇంతవరకు వఫదునాయకులు, కాంగ్రెసు సాయకులవలె నిర్బంధితులై కాలముగడుపుచుండికి. దేశము ఆర్థికముగాను, తదితరవిషయముల యందుకూడా క్షీణించుచున్నది. కాని జాతీయ భావముమాత్రము యథావిధిగానూతనత్రోవలదొక్కుచున్నది. నిద్కీ పాషాగారి ప్రభుత్వము చాలాకాల ముండజాలదు అని మనము నమ్ముటకు అనేకకారణములు గలవు.

ఈజిప్టు దేశమునందుగల నూతనాదేశములపర్యవసాన మేమని మనము విచారింతము. దీని సమాధాన మేమన, పాశ్చాత్యదేశీయులయొక్క ప్రతిభ పలుకుబడి యెల్లకాలము ప్రాచ్యులు సహింపజాలరనియే. ప్రపంచ పరిణామము ననుసరించి ఆసియా ఖండమంతయు పాశ్చాత్యులమీద తిరుగుబాటుగట మనము గనునింపగలుగుదుము. ప్రతి దేశమునందును అమెరికాదేశపు ప్రెసిడెంటగు కీర్తిశేషులైన విల్సను మహాశయుడు బోధించిన స్వతంత్ర నిశ్చలతభావము నాటుకొనిపోయెను. కొలదికాలములోనే ఈజిప్టు దేశము సంపూర్ణ స్వాతంత్ర్యమును స్వీకరింపగలదు. అటుపిమ్మట, ప్రజాహిత రాజ్యపరిపాలనమునకు లోబడగలదు.

ఆసియాఖండమునం దంతటను ఏకముగా జాతీయభావము ఒకటి లేలివది. ఒక దేశముయొక్క సుఖదుఃఖములు యితర దేశీయులు పాటింపుచుండుట ఆసియాఖండమునందు తెల్లమగుచున్నది. ఇట్టి సంఘీభావము ఉదయించుట ప్రపంచమునకు శ్రేయోదాయక మని మనము నమ్మవచ్చును. ఈ సంవత్సరములో ఏల ఈజిప్టు దేశము జాతీజాతిసమితియొక్క సభ్యత్వము స్వీకరింపగలదు. దీని మూలకముగా, ప్రాచ్య దేశములన్నియు ఒక సంఘముగా గూడి, ప్రపంచసమస్యలను న్యాయరీతిని ఎదుర్కొనగలవు అను నమ్మకమొకటి మనకు కలుగుచున్నది.

లకోటా ప్రశ్నలు

ర ప్రశ్నలు వ్రాసి సీల్లు చేసి పంపిన వరుక లింపకయే పూజచేసి, ఫలితములు వ్రాసి మీ సీల్లు కవరును కలిపి రు. 1-5-0 వి. పి. పంపుదుము— పంపిన ఫలితం నెలలవారికి రు. 1-5-0.

శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, కాకినాడ.

కావలెను

ఆజీర్ణపాషుపతం డిపోవారి ఔషధరాజములను అమ్ముటకు అన్ని తాలూకాలలోను ఏజంట్లు కావలెను. మంచికమీషను ఈయబడును. వివరములకు ర కానల తపాలబిళ్లలతో వెంటనే వ్రాయుడు. ఇద్దరు గుమాస్తాలు, నెలకు 25 రూ. జీతము, కాపుడిపాజిటు రూ. 250 ఇయ్యగలవారే వ్రాయవలయును.

మద్దూరి శ్రీరామశాస్త్రి, మేనేజరు,
ఆజీర్ణపాషుపతం డిపో, రాజమండ్రి.

జయభేరి

మహౌషధ మెరుగని పూర్వకాలమునందు పైద్యుల కోరిక ఫలించిన దని చేయబడ గొప్పధగలకు కొన నలవాటు బడ్డ మందమగు లింకను అరదుగ గలరు. ఆసేతుహిమాచలము జయభేరి మ్రోగుచున్న మానసంతకసుమాకరము తు 1 కు 10 లం. కేట్లాగు వుచితం.

క్షీరసముద్రం ఆయుర్వేద ఫార్మసీ,
గుమ్మలూరు (వయా) పాలకొల్లు,
పశ్చిమగోదావరిజిల్లా.

ధరలు

తిరిగి పడిపోయిన వయ్యలారా!

1 వ సెప్టెంబరునుండి

రుక్మిణి కుక్కర్

ఏడు సైజుల వెలలున్ను
అనగా 1, 2, 4, 6, 8, 12, 16
మందికి పరిపోయేవిగా
రు 10-8, 14, 18, 23, 29, 35, 41 కు తగ్గింపబడును.
ఉచిత కేటలాగునకు అడుగుడు.

రుక్మిణి కుక్కర్ కంపెనీ,
రాయపురం, మద్రాసు.

The "Allenburys" Castor Oil

వాసనయు లేదు రుచియు లేదు

ఔషధరూపమున నున్న ఘనతచెందిన గొప్ప విరేచనకారి 'అలెన్‌బరీ, మార్కగల చిట్టాముదము లందలునను ఎఱుగుందురు. భూలోకమందంతటను వాడుచున్నారు.

అలెన్‌బరీసే వాడుటకు నిశ్చయింపుడు. ప్రతిమందులదుకాణములోను దొరకును.

పరిశుభ్రమైనది గనుక శ్రేష్ఠమైనది.
అత్యుపయోగక్రమసుగృహౌషధము
గృహమునం దుండవలెను. 3

Allen & Hanburys Ltd.
LONDON
Special Representative for India:
A. H. P. JENNINGS,
P.O. Box 2198, Clive Buildings,
CALCUTTA

హైకోర్టుల తీర్పులు

(జాస్తి సాంబశివరావుచౌదరిగారు, బి. ఏ., బి. ఎల్. అడ్వకేటు-మద్రాసు)

(1) ప్రామిసరి నోటుమీద దావా: నోటును సాక్ష్యములేకుండా, అఫిడవిట్టువల్ల రుజువుచేయుట:—వాది స్మాలుకాజీకోర్టులో ప్రామిసరి నోటునుబట్టి ప్రతివాదిమీద దావా వేసెను. ప్రతివాదిమీద సమనుల జారీయైనప్పటికిని అతడు ఎక్సుపార్టీ అయ్యెను. ఈ దావాలోని వాది మైనరు అయినందున ఆతనియొక్క గార్డియను ద్వారా యీ దావా దాఖలుచేయబడెను. కాని ఆ గార్డియను దావా వేసినచోటనుగాక చాలదూరములో నుండియుండెను. అందుచేత కోర్టుకువచ్చి హాజరై సాక్ష్యమును యిచ్చుటకు వీలులేని స్థితిలో నుండెను. కనుక నాతడు కోర్టులో నొక అఫిడవిట్టును (ప్రమాణ వాఙ్మూలమును) దాఖలు జేసి, దానిలో తాను కోర్టుకు హాజరై యివ్వవలసిన సాక్ష్యము నంతను వ్రాసిపంపెను. అప్పుడు అట్టి ప్రమాణవాఙ్మూలమునుబట్టి యితర సాక్ష్యములేకుండా వాది తరపున డిక్రీ యివ్వవచ్చునా యను ప్రశ్నవచ్చెను. సి. ప్రో. కో. 19 ఆ. 1 రూలు ప్రకారము అట్లు అఫిడవిట్టవలన నోటులను రుజువుచేయ వచ్చుననియు, అందేమియు ఆక్షేపణ లేదనియు, అట్టి అఫిడవిట్టు సాక్ష్యమును బట్టి డిక్రీ యివ్వవచ్చుననియు తీర్పు యివ్వబడినది. కోర్టువారికి యిష్టమున్నయెడల వాదిని కోర్టుకు వచ్చి సాక్ష్యము చెప్పవలసివదిగా గోరవచ్చును. ముఖ్యముగా ఎక్సుపార్టీ కేసులలో అఫిడవిట్టు సాక్ష్యమును బట్టి డిక్రీ యివ్వవచ్చును. సి. ఆర్. పి. 431/1929 లోని న్యా॥ పాండలేగారి తీర్పు చూచేది.

(2) హిందువు మహమ్మదీయుడుగా మారుట: ఆతని యాస్తికి వారసత్వపుతగాదా:—ఒక హిందువు మొదట హిందూమతములోనే యుండి ఒక హిందూ భార్యను వెండ్లాడి యుండెను. ఆమె వలన నతని కొక కుమార్తె గలదు. తదుపరి ఆతడు మహమ్మదీయమతమును స్వీకరించి మహమ్మదీయుడుగా మారిపోయెను. తదుపరి ఆతడు చనిపోయెను. చనిపోవునపుడు ఆతనికి హిందూ భార్యవలన గలిగి నటువంటి హిందూ కుమార్తెయును, మహమ్మదీయులుగా మారినటువంటి తల్లియు, చెల్లెలును ఉండియుండిరి. కనుక నిపుడు ఆతడు చనిపోయిన తరువాత ఆతని యాస్తికి వారసులు ఎవరాయను ప్రశ్న వచ్చెను. కుమార్తె వారసురాలుకాదా లేక తల్లి చెల్లెలు వారసులయ్యెదరా యను ప్రశ్న వచ్చెను. ఆనగా సతని ఆస్తికి వారసత్వపు హక్కు హిందూ లా ప్రకారము వుండునా లేక మహమ్మదీయ లా ప్రకారముండునా యను విశదీకరణ వచ్చెను. మహమ్మదీయ వారసత్వపు లా ప్రకారము హిందువు లందరును వారసత్వమునకు అర్హులగారు. కనుక నొక మహమ్మదీయుని యాస్తికి హిందువులైన వారెవరును వారసులు కారనియు, కనుక హిందూ కుమార్తె కతని ఆస్తియందు హక్కులేదనియు, తల్లికిని, చెల్లెలికిని మాత్రము గలదనియు, తీర్పు యివ్వబడినది. 1850 సం॥రపు వారసత్వపు రక్షణ చట్టము కుమార్తెకు ఏ మాత్రము ఉపయోగపడదు. ఇందుకుగాను 61 మ. లా. జ. 275 (పి. సి.) 40 మద్రాసు 1118 లోని కేసులు ఆధారముగా గైకొనబడెను. యల్. పి. ఏ. 47/1927 లోని న్యా॥ జాన్సన్, పాండలేగార్ల తీర్పు చూచేది.

(3) బాకీ లెక్కలనుబట్టి దావా: కోర్టు ఫీజు ఎంత చెల్లించవలయును:—ఒక వాది లెక్కఖాతాలనుబట్టి దావా వేసినపుడు తనయొక్క దావా కంప్లెయింటును కోర్టుఫీజు ఆక్టు 7(4) ఎఫ్ ప్రకారము తన యిష్టమువచ్చినట్లు మూరుగా మదింపుచేసి అందుపైని కోర్టుఫీజు కట్టవచ్చును. అట్లు అలను కేసినమదింపు చాలాతక్కువగానున్నప్పటికిన్ని, లేక దావా విచారణసమయమందు వాది ఆతనికి యింకా యెక్కువ మొత్తము రావలసియుండునని యొప్పుకొనియున్నప్పటికిని, దావామూల్యము గు విచారణ అపిలైచి కోర్టువారు వాదిని ఎక్కువ కోర్టుఫీజుకట్టవలయునని కోరుటకు వీలులేదు. ఎక్కువ కోర్టుఫీజు కట్టవలసియున్నదందుల డిక్రీయిచ్చినతరువాత డిక్రీముత్తమునుబట్టి కట్టవలసినదని ఆర్డరు యివ్వవచ్చును. కాని దావా విచారణఆపి మధ్యయందు కట్టవలసినదిగా కోరకూడదు. ఇందుకుగాను 25 మద్రాసు 543; 12 రు. లా. జ 60; సి. ఆర్. పి. 1411-1930 లోని తీర్పులు ఆధారముగా గైకొనబడినవి. పి. ఆర్. పి. 1820-1931 లోని న్యా॥ అనంతకృష్ణయ్యరుగారి తీర్పు చూచేది.

ఇండియన్ ఎవిడెన్సుఆక్టు:— క్రిమినలుకేసులలో ముద్దాయిల అడ్మిషను (ఒప్పుదల)—ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఇద్దరినేరస్థులను చోరీనేరమునకుగాను అరెస్టు చేసెను 1 వ నేరస్తుడు దొంగిలించిన నగలను తామిద్దరమునగలని ఒక చెట్టుక్రింద పాతిపెట్టినామని చెప్పెను. 2 వ నేరస్థుడుగూడ ఈ విధముగానే చెప్పెను. కాని పోలీసులు 2 వ నేరస్థుని మాత్రము ఆ చెట్టుక్రిందికి తీసుకొనివెళ్లి ఆతను చూపినచోట నగలను త్రవ్వి బయటికితీసిరి అప్పుడు అయిద్దరి నేరస్థులయొక్క స్టేటుమెంటును వారిమీద సాక్ష్యముగా నుపయోగింపవచ్చునా యను ప్రశ్నవచ్చెను. ఎవిడెన్సు ఆక్టుప్రకారము నేరస్థుడు పోలీసులకు యిచ్చిన ఒప్పుదలను బట్టి నేరస్థుని శిక్షింపగూడదు. కాని యాయొప్పుదలవలన కొన్ని నిదర్శనములు కన్పించినయెడల అట్టివారి స్టేటుమెంటునుబట్టియే శిక్షింపదగ్గవు. ఈ కేసులో 2 ముద్దాయియొక్క స్టేటుమెంటు వలన నిదర్శనములు గన్పించినవిగాబట్టి ఆపాత్రమును ఆముద్దాయిమీద మాత్రమే ఎవిడెన్సు ఆక్టు 27 సెక్షను ప్రకారము ఉపయోగింపవచ్చును. 1వ ముద్దాయిమీదగూడ నుపయోగించగూడదు. అయితే 30 సెక్షను ప్రకారము ఆ స్టేటుమెంటును 1 వ ముద్దాయిమీదకూడ నుపయోగించవచ్చును. అట్టి సందర్భములలో ఇద్దరి ముద్దాయిలను ఒకేపర్యాయము చెట్టుక్రిందికి తీసుకొనివెళ్లి వారి సమక్షమందు నగలనుత్రవ్వి తీసినయెడల పోలీసులచర్య బాగుండెడిది. క్రి. అప్పీలు 86/1932 లోని న్యా॥ పాండలేగార్ల తీర్పుచూచేది.

(5) రాజీనామాడిక్రీ: దావాలోనేగాని మరతులు చెల్లునా:—ఒక జాయింటుకుటుంబములో తండ్రియు కొంతమంది కుమారులు గలరు. తండ్రి ప్రామిసరీనోటుమీద బాకీచేయగా, ఋణదాత తండ్రిని కుమారులనుగలిపి వారిమీద దావావేసెను. దావాస్లయింటులో కుమారులయొక్క వాటాలమీదకూడా డిక్రీయివ్వవలయునని కోరియుండెనుగాని వారిమీద పర్సనలుడిక్రీ యివ్వవలయునని కోరబడియుండలేదు. దావామధ్యమందు రాజీకుదిరి రాజీనామా మరతులప్రకారము రాజీనామా డిక్రీ యివ్వబడెను. రాజీనామామరతులప్రకారము దావా మొత్తము డబ్బునకు బదులుగా కొంత సొమ్ముమాత్రము పూర్తి పరిష్కారముక్రింద గడువులోగా యివ్వవలయునని యును, గడువు దప్పినయెడల, దావా యావత్తుమొత్తమును యివ్వవలసి యుండునని యును, అదియును గాక కుమారులమీద గూడ పర్సనలు డిక్రీ యివ్వబడునట్లుగాను ఏర్పాటుచేయబడి యుండెను. తదుపరి తగాయిదా వచ్చినపుడు రాజీనామా డిక్రీలో, అసలు దావాలో లేకపోయినప్పటికిని, కుమారులమీద పర్సనలు డిక్రీయిచ్చు రేర్పాటును గురించిన మరతు చెల్లుతుందాయను ప్రశ్నవచ్చెను. అట్టి మరతునకు యేదైన ప్రతిఫలమున్నయెడల చెల్లుతుందనియు, రాజీనామా డిక్రీలోని మరతు చెల్లదను వాదన డిక్రీ అమలు జరుపునపుడు చేయగూడదనియు తీర్పు యివ్వబడినది. ఇందుకుగాను 47 కలకత్తా, 485 లోని ప్రివి కౌన్సిలు తీర్పున్ను; 49 మ. లా. జ 490 లోని తీర్పున్ను ఆధారముగా గైకొనబడెను. సి. యం. ఎస్. ఏ 75/1931 లోని న్యా॥ వాల్లుగారి తీర్పు చూచేది.

6. రాజీనామా డిక్రీని రద్దుచేయుటకు దావా అందుమీద యివ్వవలసిన కోర్టుఫీజు:—వాది ప్రతివాదిమీద దావావేసి ఆదావాలో నొక రాజీనామాడిక్రీ చెల్లదనియు తనమీద వైందుగాదనియు డిక్లరేషను యివ్వవలయునని కోరియుండెను. దావా స్లయింటుమీద 10 రూపాయలు కోర్టుఫీజు చెల్లించెను. అప్పుడు ఆకోర్టుఫీజు సరిపోతుందా లేక ఎక్కువ కోర్టుఫీజు చెల్లించవలయునా యను ప్రశ్న వచ్చెను. 28 మ. లా జ. 113 లోనిఫుల్ బెంచు కేసునందును, 39 మద్రాసు 18 లోని కేసునందును స్లయింటు యొక్క అర్థమునుబట్టి చూడగా, డిక్లరేషను యివ్వబడియే గాకుండ తదితర పరిహారములుగూడ కోరబడియున్నప్పుడు ఎక్కువ కోర్టుఫీజు యివ్వవలయుననియు 10 రూపాయలు మాత్రము చాలదనియు తీర్పు యివ్వబడియుండెను. ఈకేసునందు ఎక్కువ కోర్టుఫీజు యివ్వవలసిరాలేదనియు డిక్లరేషను కోరియున్నపుడు 10 రూ. లు యిచ్చిన సరిపోవునని యు తీర్పు యివ్వబడినది. 53 అలహాబాదు 552 లోని తీర్పు చూచేది.

వజ్రములు
గొప్పరకము 1
మరియు
సరసమైన ధరలు
బాపాలాల్ అండు కో,
216, చైనాబజారు, మద్రాసు.

JOHANN జోహాన్ FABER'S ఫేబర్సు
APOLLO
క్రమమైన పెన్సిలు
ఇతర ముఖ్యమైన వస్తువులు
"టాజ్ మహల్" "ఇంజిన్" "ట్రేడ్ మార్కు" "డ్రాయింగ్" "గోల్డెన్ రాడ్" బ్లూనన్ జ (కాపియింగ్) రంగుల పెన్సిళ్లు కలముల ఎలేజర్సు మున్నగునవి.
ఇండెంటర్లకు సరఫరా చేయబడును.
ఇంకను వివరములకు, యీ దిగువ విలాసమునకు వ్రాయుడు:—
జి. ఇ. సంబత్తు చెట్టి అండ్ కో,
మద్రాసు.

"రెసిడెన్సీబజారును నిజాము కివ్వగూడదు"

(ఒక విలేఖరి)

దక్షిణ హైదరాబాదు, మార్చి 31:—"గోరుచుట్టుపైన రోకలిపోటు" అన్నట్లు, ఈరాష్ట్రమున గల హిందువుల దుస్థితికి సహాయకారిగా రెసిడెన్సీ బజారులను శ్రీ. నిజాము ప్రభుత్వమువారికి వెనుక కిచ్చివేసెద రను వార్త పిడుగువలె భీతిదమై హిందువులకు దోచుచున్నది. ఈవార్త ప్రకటింపబడిన వెంటనే రెసిడెన్సీ బజారులోని వర్తకులు మున్నగువారు గౌరవనీయులైన శ్రీ॥రెసిడెంటుగారికిని, వారిమూలముగా హిందూదేశ ప్రభుత్వమువారికిని, ఒక వినతిపత్రమును సమర్పించుకొని యున్నారు. తమకును, దమయాస్తికిని, సౌఖ్యమును, సురక్షణమును లభించు నను ఆశతో దాము హైదరాబాదునగరమును విడచి రెసిడెన్సీల బజారులో నివాసము చేసికొంటిమనియు రెసిడెన్సీ బజారులను శ్రీ నిజాము ప్రభుత్వమువారి కొప్పజెప్పుట తమకు హానికర మనియు, ఇష్టములేదనియు అట్లుచేయుట న్యాయము కాదనియు, ఒకవేళ నేకారణమునైనను అట్లు జరిగినయెడల దాము రాష్ట్రమున బ్రిటిషుపరిపాలన క్రిందనున్న వేఱువ్రాంతములలో లేక పరరాష్ట్రములకో పోవలసివచ్చుననియు మొఱపెట్టుకొని యున్నారనియు తెలియవచ్చుచున్నది.

కొన్నిమాసములకు బూర్వము ఆకోలాపట్టణమున జరిగిన ప్రథమ హైదరాబాదు రాష్ట్ర రాజకీయ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ॥ రామచంద్రనాయకు బారిస్టరుగారు తమ యధ్యక్షోపన్యాసమున నీవిషయమును జ్ఞప్తిచేసి, వర్తకవర్గమునకు ప్రభుత్వమువారు సర్వవిధముల దోడ్పడవలెననియు వారు హైదరాబాదు నగరమును విడిచి రెసిడెంసీ బజారులలోని వాసముచేసికొని యుండుటకు కారణమేమియో విచారించి, అట్టి కారణమును తొలగించుట శ్రేయస్కర మనియు సూచించియుండిరి.

ఈరాష్ట్రమున గల ముఖ్యవర్తకు లందరును హిందువులే. అందులో ముఖ్యముగా వారు మార్వాడీకులస్థులు, కోటీశ్వరులు. వారిముఖ్యోద్యోగము వడ్డీవ్యాపారము. ఇట్లు రెసిడెన్సీ బజారులోనున్న వర్తకులలో ప్రముఖులు శ్రీ రాజా శివలాలు మోతీలాలు శ్రీ రాజాప్రతాపగిర్జీగారు, శ్రీ రాజాబన్సీలాలు ఆబీచంద్రనాదు పదాసుఖజానకీదాసు కంపెనీ, శ్రీ రాజాభగవాన్‌దాస్‌గారు, శ్రీ॥రాజా పురుషోత్తమదాసుగారు.

రెసిడెన్సీబజారు ఆంధ్రాంతము మదరాసు రాష్ట్రమునందలి యొకమండల పట్టణమున కన్న నొకంతతక్కువ విస్తీర్ణముగలదు. హైదరాబాదు పట్నముకంటుకొనియున్నది. పూర్వము శ్రీ॥ రెసిడెంటుగా రిందుండుటచే దీని కీపేరు కలిగినది. ఇటీవల రెసిడెంట్లు సమీపమునన్న బొలారము అను గ్రామమున నివసించుచున్నారు. ఈబజారులలో హిందువులే అధికసంఖ్యాకులు. భామ ఆంధ్రము.

పండిత మాలవ్యాగారు ఢిల్లీకి యెందుకు వెళ్లిరి?

సంధిరాయబారములను జరుపుటకు వెళ్లలేదని మాలవ్యాగారు తెలుపుట

ఢిల్లీ, మార్చి 31:—

నిన్న సాయంకాలము నేను పండిత మాలవ్యాగారిని సందర్శించితిని. "నేను సంధిరాయబారములను జరుపుటకొర కిచటికి రాలేదు. సంధి సూచన లెచ్చటను కనబడుటలేదు. హిందూ మహాసభ కార్యాలయము, హిందువుల సభ జరుగును. లాహోరులో యిటీవల మహమ్మదీయుల సభలో నామోదింపబడిన తీర్మానములను గూర్చి హిందువు లిపుడు కుతల చర్చించెదరు. అల్పసంఖ్యాకుల సమస్యను గూర్చి హిందువులు తమ అభిప్రాయములను మరియొకసారి స్పష్టపరచెదరు. అందులకే నే నిచటికి వచ్చితిని." అని మాలవ్యాగారు తెలిపిరి. (ఒక విలేఖరి.)

నోటీసు

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారికి 21-4-32 తేది లగాయితు 25-4-32 తేదివరకు తెప్పోత్సవము జరుగును.

21-4-32 శ్రీకృష్ణస్వామివారికి.

22-4-32 శ్రీరామస్వామివారికి.

23-4-32 తేదినుండి 25-4-32 తేది వరకు శ్రీవేంకటేశ్వరస్వామివారికి.

పైకనిన అయిదురోజులలో ఏరోజైనను ఉభయతం జరిపించుకొనువారు ఖర్చుల నిమిత్తం రు. 250-0-0 సొమ్ముతోడ దరఖాస్తును 16-4-32 తేదిలోగా ఈ దిగువ చేర్వాలు చేసినవారిపేర పంపవలెను.

శ్రీ మహంతు ప్రయాగదాసుజీ.
19-3-32. విచారణకర్త,
తిరుమల తిరుపతి వగైరా దేవస్థానం,

ఆరోగ్యముగాను, దృఢముగాను పెరుగుట

పెరిగేపిల్లలకు, వారు ఆరోగ్యముగాను చక్కగాను అభివృద్ధిపొందవలెనంటే, సామాన్యపు ఆహారములకంటె ఎక్కువపోషణ అవసర మగును. శక్తినొసగుటకును, మెదటిని, శరీరమును నిర్మించుటకును, వలయు ప్రతి సూక్ష్మపదార్థమును గూడ భుజించెడి యాహారమునుండియే వచ్చును. అందువల్లనే, పిల్లలకు ప్రతిదినమును "ఓవల్‌టైన్" పానీయము నీయవలెను.

"ఓవల్‌టైన్" మధురమైన ఆహారపానీయము. ఆరోగ్యముగా పెరుగుటకు వలయు పోషకపదార్థముల నది సరిగా తూచిన ట్లొసగుటయేగాక, సులభముగా జీర్ణ మగును. అది సహజమగు శ్రేష్ఠమైన పదార్థములనుండియే చేయబడినది. ఇంపైన దానిపరిమళము పిల్లలకు ప్రియతమము. "ఓవల్‌టైన్"యొక్క సాటిలేని పోషణశక్తిమీద పిల్లలు దృఢముగాను, ఆరోగ్యముగాను, సుఖముగాను, పెరిగి పెద్దవార లగుదురు.

టీ, కాఫీలకు బదులుగా, మీ పిల్లలకు స్వచ్ఛమైన "ఓవల్‌టైన్" నీయుడు. వారి కది అన్నివిధములను ఉత్తమమైనది.

మిక్కిలి స్వచ్ఛమైనది శ్రేష్ఠమైనది.
చేతితో తాకబడలేదు మధురమైన "ఓవల్‌టైన్"కు సాటియగునది లేదు. కేవలము కల్పితములైన నమూనాలను త్రిప్పివేయుడు. అవి శాస్త్రీయముగా తయారైనవి కావు.

OVALTINE
TONIC FOOD BEVERAGE

కెమిస్టులందరియొద్దను, స్టోరులందును విక్రయింపబడును. ఏజెంటు: జేమ్సు రైట్, 85 ఏ, రిప్పన్‌వీథి, కలకత్తా, మరియు, బొంబాయి, మద్రాసు, రంగూను.

పిల్లలకు "ఓవల్‌టైన్" రొట్టెలంటే కూడ మంచియిష్టము. అవి మధురమగు వాసనలీనుచు, ఆరోగ్యవర్ధకమగు పోషణ నిచ్చును. ఒకగిన్నెడు "ఓవల్‌టైన్" లేక టీ, లేక కాఫీ, తో సేవింపనగును. అవి దంతములకు పటుత్వము నిచ్చును. బిస్కెట్లకంటె చాలా నాణ్యమైనవి.

ఆ/59

ఆస్ట్రో హంగరీ గ్రీసు బల్గేరియా ఆర్థికదుస్థితి

జాతిసమితిసభ

జెనీవా, మార్చి 31:—

ఆస్ట్రియా హంగరీ గ్రీసు బల్గేరియా ఆర్థిక దుస్థితి భయంకరముగ నుండుటచే దానిని తొలగించుటకు జాతిసమితిసభ ఏప్రిలు 12-వ తేదీని సమావేశమగును. (బ్రి. ఆ. వై.)

పోలండుప్రకటనము

తాము డాన్యూబురాష్ట్రములకు నూటికి 25 చొ॥ నను, జర్మనీ ఇటలీవారు 11,75 వంతునను ఎగుమతి చేయుచున్నారనియు ఆ కారణముచే జర్మనీ, ఇటలీ పోలండు కేశములకు డాన్యూబురాష్ట్రములతో వర్తకముచేసికొను స్వాతంత్ర్యము నకు భంగము లేకుండునటుల పీరితో ఒడంబడిక చేసికొన్నగాని ఇతరత్రా ఎట్టి ఆర్థికఒడంబడికను డాన్యూబురాష్ట్రములు చేసికొన్నను అయ్యవితమకు తృప్తికరముగ నుండజాలదని పోలండుప్రభుత్వమువారు తెలుపుచున్నారు. (రూటరు)

నీపర్ నదిపై వంతెన

మాస్కో, మార్చి 31:—

నీపర్ నదిపై వంతెనయొకటి నీప్రోడిజిన్‌స్కునకు సమీపమున నిర్మింపబడినది. యిదివరలో ఇచ్చట నదీప్రవాహము తీవ్రముగా నుండుటచే ఇచ్చట డాం ఒకటినిర్మింపబడెను. యిట్టి డామునకట్టుటకై సుమారు 200 లక్షలపౌనులు వెచ్చింపబడెను డాం సుమారుఅరమైలు వెడల్పు ఉండునని తెలియుచున్నది. (రూటర్ ప్రత్యేక తంతి)

క్రూగర్ కంపెనీ పరిస్థితులు

స్టాక్‌హోం, మార్చి 31:—

క్రూగర్ కంపెనీకి వుండుకున్న ఆర్థిక చిక్కులను సర్దుబాటుచేసికొనుటకై ఒక సెలదినముల గడువొసంగవలయునని కంపెనీవారు ప్రభుత్వమువారిని వేడుకొనగా ప్రభుత్వమువారు ఏప్రిల్ నెలాఖరువరకు గడువొసంగిరని తెలియుచున్నది. (రూటర్ ప్రత్యేకతంతి)



శీతలమైన
పర్వతపు సువాసన
మీ సౌందర్యమును
హెచ్చుచేయును

బంధువులలో జరుగు విందులందు మిక్కిలి సువాసన గలిగిన హిమాలయ బొక్వెట్ నుపయోగించుటచే మరింతశోభకలుగచేయును. ఈయింపైన పర్వతపుగాలి—కమలము—నుల్లె పరిమళములతో గూడి మీచుట్టు చేరియుండి, మీబంధువులు నందరిని ఆనందాబ్ధిలో నోలలాడించును. ఇది పరిమళమును మీవెంట నుంచి, సౌందర్యమును పూర్తిచేయగలదు. దీనియొక్క యింపైన సువాసనను మీదుస్తులకు సోకనిండు. ఉపయోగించిచూడుడు!



Himalaya Bouquet

ERASMIC PERFUMERS AND FINE SOAPMAKERS X-HB 273-33

గజ్జికి తైలము
నెల డబ్బీ 1-కి రు 0-4-0. వి. పి. సహా 0-9-0
గజ్జి, చీడ శరీరమంతట వ్యాపించి ముఖ్యముగ చిన్నపిల్లలకు విశేష బాధను గలిగించుచున్న ఈ తైలమును నాలుగువూటలు రాచిన గజ్జి, చీడ, చిలుము, జిల పెందలుగునవి నశించును. తనశేయును. మదరాసు అమృతాంజనం డిపో, బొంబాయి

మహాత్ముని కారాగృహమునందుంచి సంస్కరణముల పనిని జరుపగూడదు

హర్బను సింగుగారి అడ్జరనుమెంటు తీర్మానముపై చర్చ

బెంతాలుగారి రహస్యపులేఖ- కాంగ్రెసును అణచుటకు జరిగిన కుట్ర—సభ్యుల విచారణలు

భారతశాసనసభలో చర్చావివరములు

ఢిల్లీ ఏప్రిల్ 1:—

కొత్తహోంమెంబరు ఛార్జితీసికొనుట

నేటిదినము కొత్తహోంమెంబరు హెచ్. జి. హాగ్‌గారు హోం డిపార్టుమెంటు కార్యదర్శి యస్. యన్. రాయిగారు రాజభక్తి ప్రమాణము గావించి తమస్థానములందు కూర్చొనిరి.

రాజకీయఖైదీల విభజనము

శాసనోల్లంఘనోద్యమము సందర్భమున శిక్షింపబడినవారిలో కొందరు పూర్వము భారత శాసన సభ సభ్యులుగ నుండియుండి రనియు అట్టివారు బి. లేక సి. తరగతియందు చేర్చబడి రనియు ఇందులకు కారణములు తెలుపవలయు నని రంగయ్యగారు ప్రశ్నించిరి

హోంమెంబరు హేగ్‌గారు రీక్రింది విధమున ప్రత్యుత్తర మొసగిరి:—శాసనసభ్యులుగ ఒకప్పుడుండి శాసనోల్లంఘనోద్యమమున శిక్షపొందిన వారిని ఏతరగతియందు చేర్చవలయు ననువిషయమై ఇండియా ప్రభుత్వమువారికిని రాష్ట్రీయ ప్రభుత్వములవారికిని ఎట్టి ఉత్తరప్రత్యుత్తరములు జరుగలేదు. కాని కొన్నివిషయములందు మాత్రము వివరములు తెలుపవలయునని ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వమువారిని కోరిరి. శిక్షింపబడినవారిని ఏ తరగతియందు చేర్చవలయునను విషయమును నిర్ణయించునప్పుడు మాజిస్ట్రేటులు నేరముయొక్క స్వరూపమును, నిందితుని హోదా జీవితపద్ధతులను గమనించి ఉత్తరవులు నొసగుచుండెదరు. ఈ విషయమై నిర్ణయ మొసగు అధికారము మాజిస్ట్రేటులకు పూర్తిగ నున్నను ఆ ఉత్తరువులను పరిశీలించి అవసరమైనచో సవరించు అధికారము రాష్ట్రీయ ప్రభుత్వములవారి కున్నది. కావున శాసనసభ్యులుగ నున్నవారి నందరిని ఏ తరగతియం దుంచవలయునని సర్కిలరు పంపుట భావ్యము కాదు. కాని వైదీల తరగతిని నిర్ణయించునప్పుడు, ఖైదీ శాసనసభ్యుడుగ నున్న విషయమును కోర్టువారు రాష్ట్రీయప్రభుత్వమువారు తప్పక గమనించెదరు. శాసనోల్లంఘనోద్యమమున శిక్షింపబడిన స్త్రీల నందరిని ఏతరగతియం దుంచవలయునని ప్రభుత్వమువారు సర్కిలరును పంపలేదు. అట్టి సర్కిలరును పంపవలయుననికూడ ఉద్దేశములేదు ఏలయిన తరగతుల విభజనము సందర్భమున అవలంబింపబడు సూత్రములకు ఇట్టి ఉత్తరువు విరుద్ధముగ నుండదు.

రంగయ్యరుగారు :—రాజకీయ ఖైదీలకు ప్రత్యేకతరగతిని నిర్ణయించుట ఉచితమని సూచించుచున్నాను.

హేగ్‌గారు :—ప్రత్యేకతరగతిని ఏర్పరచుటకు వీలు లేదు.

రంగయ్యరుగారు :—అన్నిరకముల ఖైదీలను ఒకశేవిధమున ఆదరించుటవల్ల నేర్పడునష్టములను సరించి పరిశీలనమొనర్చ ఒక విచారణ సంఘమును నియమింపవలయునని కోరుచున్నాను.

హేగ్‌గారు:—ఈ సూచనను అంగీకరింపజాలను.

బి. దాసుగారు:—ఈ సభయందు కొంతకాలము సభ్యులుగ నున్న ద్వారకప్రసాదమిశ్రగారు బి. తరగతియందు చేర్చబడిరి.

హేగ్‌గారు:—ఈ విషయమై ఇండియా ప్రభుత్వమువారికి ముఖ్యపరగణాల ప్రభుత్వమువారికిని ఉత్తరప్రత్యుత్తరములు జరిగినవి. ఈ విషయమై ప్రభుత్వమువారు రేపియం చేయజాలరు.

ఆంగ్లేయుల రహస్యపు సర్కిలరు

మరికొన్ని వివరములు

(నిన్నటిదినము ఆంగ్లేయుల రహస్యపు సర్కిలరు విషయమై లాబ్‌చందు నవలరాయిగారడిగిన ప్రశ్నల సందర్భమున సి. యన్. రంగయ్యరుగారు ఇతరులు అడిగిన పట్టి మెంటరి ప్రశ్నలకు అందులకు సర్ జార్జి రెయినీగారొసగిన ప్రత్యుత్తరములు ఈ దిగువ ప్రకటింపబడినవి.)

రంగయ్యరుగారు:—(ప్రభుత్వమువారు తమ నిరోధవిధానమును వదలుకొని, కారాగృహమునందున్నవారిని విడువలసి, సూచనాపద్ధతికి గదంగిన గాంధి రౌండుటేబిలు సభవల్ల ఫలితము లుండవను విషయము ప్రభుత్వమువారు గుర్తెరిగియున్నారా?

సర్ జార్జి రెయినీగారు:—ఇది కేవలము వ్యక్తుల అభిప్రాయములకు సంబంధించిన విషయము. ఈ విషయమై ఈ సభవారు 5 లేక 6 పర్యాయములు చర్చ జరిపియుండిరి.

ఒక సభ్యుడు:—వ్యక్తుల అభిప్రాయము కాదు. నిజమగు విషయము.

రంగయ్యరుగారు:— ఇర్విను ప్రభువుగారి వలెనే ఈ ప్రభుత్వమువారు కూడ గాంధిమహాత్మునితో సంధిరాయబారములు సలిపి మూడవ రౌండుటేబిలు సభలో మహాత్ముడు పాల్గొనునట్లు ప్రయత్నించెదరా?

సర్ జార్జి రెయినీగారు:—ఈ సందర్భమున ఈ ప్రశ్న ఉదయించుట లేదు.

రంగయ్యగారు:—కాంగ్రెసు నాయకులు కారాగృహమునందున్నంతకాలము సంస్కరణములవిషయమై ఎంతచురుకుగ పనిచేసినను లాభములేదను విషయము ప్రభుత్వమువారు గుర్తెరిగియున్నారు.

సర్ జార్జిరెయినీగారు:—సంస్కరణములవిషయమై చురుకుగ పనిజరుపుటకు ప్రభుత్వమువారు అన్నివిధముల ప్రయత్నించెదరు. కాని ఒకవిషయమై అభిప్రాయము తెలుపవలయునని ప్రశ్నల సందర్భమున ప్రభుత్వమువారిని కోరుట సరియగు పద్ధతి కాదు.

లాల్‌చందు నవలరాయిగారు:—ప్రభుత్వమువారొసగదలచిన సంస్కరణములు నామమాత్రముగ నుండునా లేక, నిజమైనవిగ నుండునా?

ప్రభుత్వమువారి పక్షమున ఎవరును ప్రత్యుత్తర మిచ్చుటలేదు.

బి. దాసుగారు:—సంరక్షణలవిషయమై ఆంగ్లేయవర్తకసంఘములు, ఆంగ్లేయులసంఘము, ఇంగ్లండునందలి జైహోర్డులు, ప్రకటించిన అభిప్రాయములఇండియాప్రభుత్వమువారు ప్రకటించిన అభిప్రాయములనేపోలియుండుట ఆశ్చర్యముగనున్నది కదా?

సర్ జార్జి రెయినీగారు:—గౌరవ సభ్యుడు తనప్రశ్నకు తానే ప్రత్యుత్తర మొసగియున్నాడు.

విశ్వాసగారు:—రౌండుటేబిలుసభ అంతమొందుటకు పూర్వమే నవంబరు నెలలోనే కాంగ్రెసును అణచుటకై ప్రభుత్వమువారు ఆర్డినెన్సులను తయారుచేసిరనుటలు నిజమా?

ప్రభుత్వమువారిపక్షమున ఎప్పుడు ప్రత్యుత్తర మియ్యలేదు కొంతమంది సభ్యులు ప్రత్యుత్తర మియ్యవలయునని మరల కోరిరి.

నియోగిగారు:—ఈ ఆర్డినెన్సులు ఎప్పుడు సిద్ధపరుపబడెనో తెలుపవలయునని లెజిస్లేటివు కార్యదర్శిని కోరుచున్నాను.

సర్ జార్జి రెయినీగారు:—నే నీప్రశ్నల కన్నిటికిని ఇతరులకే పూర్తిగ ప్రత్యుత్తర మిచ్చియున్నాను.

అమరనాథదత్తుగారు:—ఈవిషయమై ఆర్థరు మూరుగారు సరియగు ప్రత్యుత్తర మియ్యగలరని నమ్ముచున్నాను.

కర్ణుడులేని భారతమా?

నిన్నటిదినము సర్ జార్జి రెయినీగా రొసగిన ప్రత్యుత్తరముల నాధారముగ గైకొని హర్బనుసింగారు, సీతారామరాజుగారు రెండు అడ్జరనుమెంటుతీర్మానములు నుపపాదింప నోటీసుల నిచ్చిరని అధ్యక్షుడు చెప్పెను.

గాంధిగారిని కారాగృహమునందుంచి సంస్కరణములకు సంబంధించినపనులను చురుకుగ జరుపవలయునని ప్రభుత్వమువా రుద్దేశించుచున్నట్లు నిన్నటిదినము సర్ జార్జి రెయినీగా రొసగిన ప్రత్యుత్తరములవల్ల తేలుచున్నదనియు ఈవిషయమై చర్చ జరుప సభాకార్యక్రమమును అవుపల చేయవలయుననియు హర్బనుసింగారు ఒక తీర్మాన ముపపాదింప నోటీసు ఇచ్చియుండిరి.

సర్ జార్జి రెయినీగారు నిన్నటిదినము యొసగిన ప్రత్యుత్తరములవల్ల ప్రభుత్వమువారు సంస్కరణముల విషయమై అవలంబించుచున్న వైఖరి అసంతృప్తికరముగ నున్నట్టు తేలుచున్నదనియు అందుచే సభాకార్యక్రమమును అవుపలచేసి ఈ విషయమై చర్చ జరుపవలయుననియు సీతారామరాజుగారు మరియొక తీర్మాన ముపపాదింప నోటీసు ఇచ్చిరి.

అధ్యక్షుడు ఈరెండు తీర్మానములను సభవారికి చదివి వినిపించెను.

ప్రభుత్వసభ్యుని ఆక్షేపణ

సర్ జార్జి రెయినీగారు హర్బనుసింగుగారి ఉపపాదనను ఆక్షేపించుచు ఇట్లు చెప్పిరి: ఉపపాదనపై చర్చ సలుపుటకు ప్రత్యేకావసరము ఏర్పడలేదనియు సూచించుచున్నాను. నిన్నటిదినము సప్లిమెంటరి ప్రశ్నల సందర్భమున గాంధిగారిని విడువలచేయుదురా అని సభ్యుడు అడిగెను. ఈ విషయమై ప్రభుత్వమువారి అభిప్రాయములు వారు అవలంబించుచున్న విధానము అందరికి తెలిసియే యున్నది. కావున క్రొత్తగ ఎట్టివిషయము జరుగలేదు.

హర్బనుసింగారు:— నిన్నటిదినము సర్ జార్జి రెయినీగా రొసగిన ప్రత్యుత్తరమువల్ల క్రొత్తస్థితి ఏర్పడిన దని మాఅభిప్రాయము.

రంగయ్యరుగారు:—బెంతాలుగారి సర్కిలరు నందు సూచింపబడినవిధమున గాంధిగారిని నిర్బంధమునం దుంచి సంస్కరణముల విషయమై పని జరుపుటను గురించి చర్చ సలుపుట అవసరము.

అధ్యక్షుని నిర్ణయము

అధ్యక్షుడు ఈ క్రిందివిధమున చెప్పిరి:—

అడ్జరనుమెంటు తీర్మానములు క్రమమైనవని నిర్ణయ మొసగుచున్నాను. హత్యను సింగుగారి ఉపహారనపై చర్చజరిగినచో కేవలము ఒక్కవిషయమునుగురించియా త్రిమే చర్చజరుపవచ్చును. సీతారామరాజుగారి తీర్మానముపై చర్చజరిగిన అన్నివిషయములనుగురించి చర్చ జరుపవచ్చును. కావున ఈరెంటిలో దేనిపై చర్చ జరుగవలయునో మీరే నిర్ణయించుకొనవలెను."

హర్బనుసింగుగారి తీర్మానముపై చర్చ జరుపుటకు నిర్ణీతసంఖ్యసభ్యులు అంగీకరించుటచే నేటి దినము సాయంకాలము 4 గంటలకు ఈఉపపాదనపై చర్చజరుగునని అధ్యక్షుడు చెప్పెను.

విదేశసంబంధముల బిల్లు

పిమ్మట విదేశసంబంధముల బిల్లుపై చర్చ ప్రారంభమయ్యెను.

బిల్లునందలి రెండవ క్లాజునకు బదులు వేరొక క్లాజును చేర్చవలయునని విదేశాంగ కార్యదర్శి గావించిన ఉపపాదనపై చర్చ జరిగెను.

సి. సి. విశ్వాసగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి—అంతర్జాతీయ ఒడంబడికల ననుసరించి ప్రభుత్వమువా రిబిల్లును తేలేదు. విదేశములందు వారిపై మానవత్వపూరితము లగు వ్యాసములను ప్రకటించినచో మానవత్వము పొందినవారు గాక గవర్నరు జెనరలుగారు నిర్ణయించు ఇతరులు పత్రికలపై మానవత్వమునకు కేసు తెచ్చునని ఈ క్లాజు సూచించుచున్నది. ప్రభుత్వమువారి కిట్టి అధికారముల నిచ్చుటకు సభ్యులు భయపడుచున్నారు.

సర్ అబ్దుల్ రహీంగారు ఈక్లాజును ఆక్షేపించుచు అవసరమైనచో విదేశపురాజులుగాని వారి ప్రతినిధులుగాని ఈదేశమునకు వచ్చి మానవత్వపు కేసును దాఖలు చేయవచ్చుననియు, ప్రభుత్వమువా రీవిషయమున జోక్యము కలుగజేసికొనుట అవసర మనియు చెప్పిరి.

గయాప్రసాదసింగుగారు ఇట్లు చెప్పిరి:—కేవలము మానవత్వపు వ్రాతలేకాక విదేశరాజ్యముల స్నేహసంబంధములకు భంగము కలుగజేయు వ్రాతలుకూడ నేరములని ఈక్లాజువల్ల స్పష్టమగుచున్నది. క్రొత్తనేరమును సృష్టించుట న్యాయము కాదని సూచించుచున్నాను.

సర్ లాన్సులాట్ గ్రాహంగారు మాట్లాడుచు విదేశపు రాజులతో స్నేహముగ నుండుట అవసరమనియు స్నేహసంబంధములకు భంగము కలుగజేయు వ్రాతలను అణచుట అవసరమనియు విదేశపు రాజులు ఆదేశమునకు వచ్చి కేసుచేయవలయునని కోరుట సరియగు పద్ధతి కాదనియు చెప్పిరి.

విలయదుల్లాగారు క్లాజును ఆక్షేపించుచు సాధారణముగ భారతదేశమున ప్రాసిక్యూషను జరిగినచో శిక్షవిధింపబడుట ఆచారముగ నున్నదనిరి.

సర్ బి. యన్. మిత్తరుగారు బిల్లుపై మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—ఈవిషయమై సభ్యులింతకలపరపడుట ఆశ్చర్యము కలుగ జేయుచున్నది.

ఈ చట్టము ననుసరించి కేసు తేబడినప్పుడు నిందితుని దురుద్దేశమును ప్రభుత్వమువారు రుజువు చేయవలసి యుండును. కావున సభ్యు లెందుకు భయపడుచున్నారో తెలియకున్నది. గవర్నరు జెనరలుగారు ఉత్తరువు ఇవ్వవలెను. అటుపిమ్మట కోర్టులో నేరనిరూపణ జరుగవలెను.

సర్ అబ్దురరహీంగారు:— స్నేహసంబంధములకు భంగము కలుగచేయు వ్రాతలుకూడ నేరములనా? క్లాజునందు కొన్నిమాటలను తీసివేయవలయునని జెహాంగీరు మున్షిగారు రూపపాదించిరి. నిందితులకు ఇబ్బంది కలుగకూడదని ఈ మాటలు చేర్చబడెనని లా మెంబరుగారు చెప్పిరి. నిందితుల విషయమై ప్రజాప్రతినిధులకన్న ప్రభుత్వమువారు ఎక్కువ శ్రద్ధ చూపుట ఆశ్చర్యము కలుగజేయుచున్నదని మున్షిగారు చెప్పిరి. స్నేహసంబంధములకు భంగము కలుగనా అను విషయమునకు సంబంధించిన మాటలు తీసివేయుట ఉచితమనియు కేవలము మానవత్వపు వ్రాతలకే ఆ చట్టము అనువర్తించునట్లు చేయవలయుననియు మున్షిగారు కోరిరి.

విదేశములతో స్నేహసంబంధము లుండవలయునను కోరికకన్న పత్రికలను అణచవలయునను పట్టుదల ప్రభుత్వమువారికి అధికముగ నున్నదని అజదు అలీగారు చెప్పిరి.

మున్షిగారు సూచించిన విధమున రెండవక్లాజునందు "స్నేహసంబంధములకు భంగము కలుగు వ్రాతలు" అనుమాటలను తీసివేయుటకు ప్రభుత్వమువారు అంగీకరించిరి.

ఏడనును బిల్లువ్యాప్తినుండి తొలగించుట

ఏడనును బిల్లువ్యాప్తినుండి తీసివేయవలయునని యామినుఖానుగారొక సవరణ నుపపాదించిరి. ప్రభుత్వమువారీ సవరణను కూడ అంగీకరించిరి. అప్పటికి మూడుగంటలగుటచే బిల్లునందలి ఇతర క్లాజులపై చర్చ మరియొకదినమునకు అవుపల చేయబడెను.

చక్కెర పరిశ్రమ సంరక్షణ బిల్లు

పిమ్మట సర్ జార్జిరెయినీగారు చక్కెర పరిశ్రమ సంరక్షణ బిల్లుపై చర్చ జరుగవలయు నని ఉపపాదించుచు ఇట్లు చెప్పిరి:— సెలక్టు కమిటివారీ బిల్లునందు కొన్ని ముఖ్యమగు మార్పులు గావించియున్నారు. 1926 సంవత్సరము మార్చి ఆఖరు వరకు చక్కెర పరిశ్రమను సంరక్షణ యొసగబడును. 1938 సంవత్సరము వరకు టన్నుకు 145 రూపాయలు చొప్పున సుంకము విధింపబడును. ఈ సుంకము ఎక్కువచేయవలయునా లేక తగ్గింపవలయునా అను విషయము గురించి 1938 సంవత్సరమున ప్రభుత్వమువారు విచారణ జరిపెదరు. ఈలోపుగ దిగుమతి యగు చక్కెరధరలలో మార్పుగలిగినచో దిగుమతిసుంకమును ప్రభుత్వమువారు అధికముచేయుదురు. పరిశ్రమను అభివృద్ధికి తెచ్చుటకై పరిశోధనలను జరుపుటకు ప్రభుత్వమువారు గావించుచున్న ప్రయత్నములనుకూడ సభవారు గుర్తెరుగవలయు నని కోరుచున్నాను."

ఎన్నియో పరిశ్రమలకు సంరక్షణయొసగినందులకు బి. దాసుగారు సర్ జార్జిరెయినీగారి నభినందించిరి. ఇదేవిధమున సర్ జోసఫ్ భోరగారు కూడ ఎన్నియోపరిశ్రమలకు సంరక్షణ యొసగెనరను నమ్మకమును బి. దాసుగారు ప్రకటించిరి.

బిల్లుపైచర్చ సెప్టెంబరు సమావేశములకు అవుదలచేయవలయు నని బొంబాయి ఆంగ్లేయప్రతినిధి యగు సైఫుద్దీన్‌గారొక సవరణ నుపపాదించుచు ఇట్లు చెప్పిరి:—ఈవిషయమై చెరకు బెల్లపుపరిశ్రమయం దున్నవారి అభిప్రాయములను తెలిసికొనుటకు వీలు లేకపోయినది. వీరి అభిప్రాయములను తెలిసికొనుట అవసరమనియు నాఅభిప్రాయము. కావున ఈవిషయమై చర్చ కొంతకాలమునకు అవుదలచేయుట అవసరము. ప్రస్తుతము నూటికి 25 చొప్పున సర్‌చార్జి విధింపబడుచుండుటచే ఈ సంరక్షణబిల్లు అమలునకువచ్చుటయం దాలస్య మైనను ఇబ్బంది ఏర్పడదని నూచించుచున్నాను.

ఇప్పటికి 4 గంట లగుటచే హర్బనుసింగుగారి అడ్జరనుమెంటు తీర్మానముపై చర్చ ప్రారంభమయ్యెను.

అడ్జరనుమెంటు తీర్మానము

హర్బనుసింగారు తన అడ్జరనుమెంటు తీర్మాన ముపపాదించుచు ఇట్లు చెప్పిరి:—

గాంధిగారిని కారాగృహమునందుంచి సంస్కరణములకు సంబంధించిన పనులను చురుకుగ ముగింపవలయునని ప్రభుత్వమువా రుద్దేశించుచున్నట్లు నిన్నటిదినము సర్ జార్జి రెయినీగా రొసగిన ప్రత్యుత్తరములవల్ల స్పష్టమగుటచే ఆ తీర్మాన ముపపాదింపవలసిన అవసర మేర్పడినది. ప్రభుత్వమువారు నిరోధవిధానము అవలంబించుచున్నంతకాలము భారతీయులలో అధికసంఖ్యాకులు సంస్కరణములను అంగీకరింపజాలరు. అట్టి సంస్కరణములవలన దేశమునకు లాభముండదు. గాంధిగారిని కారాగృహమునందుంచి నిజముగ బాధ్యతను భారతీయుల కివ్వగూడదను విషయమై కుట్ర జరిగినదని బెంతాలుగారి సర్కిలరువల్ల స్పష్టమగుచున్నది.

బి. దాసుగారు

బి. దాసుగా రిట్లు చెప్పిరి:—గాంధిగారిని అరెస్టుచేసినప్పుడు ఈవిషయమై ఇంగ్లండులో ఒక కుట్ర జరిగినదని పలువురు సందేహించిరి. బెంతాలుగారి సర్కిలరువల్ల ఈ సందేహము నిజమైనదని గ్రహింపగలిగితిమి.

అధ్యక్షుడు:—బెంతాలుగారి సర్కిలరువిషయమై చర్చ జరుపగూడదనియు, గాంధిగారిని వదలి సంస్కరణముల పనిని జరుపుటను గురించి మాత్రమే చర్చ జరుపవలయు ననియు కోరుచున్నాను.

దాసుగారు:— గాంధిగారు ఇంగ్లండులో పనిచేయుచున్నపుడే వారిని అరెస్టుచేయుటకును కాంగ్రెసును అణచుటకును ఏర్పాటులు గావింపబడెనని స్పష్టముగ తెలియుచున్నది ఇదంతయు జరుగ కొంతకాలము సంస్కరణములవిషయమై పని నిలిపియుంచి డైహార్డు లేమి చేయువిలనో వారిని చేయనిచ్చుట ఉచితమని తోచుచున్నది.

భారతదేశమునందంతయు గొప్ప గొంతెమ పొందుచున్న గాంధిగారు నిర్మాణ విషయమందు కూన్యుడని బెంతాలుగారుచెప్పుటను భారతీయుల సహింపజాలరు. బ్రిటిషువారి వాణిజ్య హక్కులను అంతమొందించుటకు గాంధిగారు కారాగృహము నందున్నంతకాలము దేశమున శాంతి ఏర్పడదు."

ఆర్థరు మూరుగారు

ఆర్థరు మూరుగా రిట్లు చెప్పిరి:—సంస్కరణముల విషయమై ప్రభుత్వమువారు చురుకుగ పని చేయుచున్నందులకు వారిని ఆక్షేపించుట మిగుల విపరీతముగ నున్నది ఏప్రిలునెల 1 వ తేదిన (All fools day) నాడు ఇట్టి చర్చ జరుగుట కొంత వరకు సబబే (నవ్వు).

రాయలిస్టుపక్షమువారితరఫున బెంతాలుగారు ప్రకటించిన సర్కిలరును ఆధారముగ గైకొని ఒక కుట్రజరిగినదని దాసుగారు చెప్పిరి.

అధ్యక్షుడు:—బెంతాలుగారి సర్కిలరువిషయమై చర్చచేయకూడదు. గాంధిగారిని కారాగృహమునందుంచి సంస్కరణములవిషయమై పనిజరుపుటకు ఆక్షేపించుటకై ఈతీర్మానము తేబడినది. ఈ చర్చసందర్భమున ప్రభుత్వమువారు నిందితులు.

మూరుగారు:—తాము ప్రకటించినసర్కిలరు నిజమైనదనియు, అందురహస్యమేమియు లేదనియు బెంతాలుగారు మాకు లేఖ వ్రాసియున్నారు.

అధ్యక్షుడు:—ఈ సర్కిలరువిషయమై చర్చ సలుపకూడదు.

మూరుగారు:—బి. దాసుగారివాదములను ఖండించుటకై ప్రస్తావన గావింపవలసివచ్చినది.

సీతారామరాజుగారు

సీతారామరాజుగారు ఉపపాదనను బలపరచుచు తాను కాంగ్రెసువారి కార్యక్రమమును పూర్తిగ అంగీకరింపకున్నను కాంగ్రెసువారు అంగీకరింపని నిర్ణయములవల్ల దేశమునకు లాభము కలుగదని చెప్పిరి.

హాజి అబ్దుల్లా హరూనుగారు తీర్మానమును ఆక్షేపించుచు ఇట్లు చెప్పిరి:—గాంధిగారు భారతదేశమునకు రాగానే వారు ప్రకటించిన వైఖరిని ఏ ప్రభుత్వమువారైనను సహించి యుండజాలరు. భారత దేశపు సమస్యలను పరిష్కరించుటకై అన్నిపక్షములవారి సహకారము పొందవలయునను వాదము కొంతవరకు ధర్మముగ నున్నది. సంస్కరణలవిషయమై ప్రభుత్వమువారు అశ్రద్ధ వహించినచో అప్పుడుకూడ సభ్యులు ప్రభుత్వమువారిని ఆక్షేపించి యుండెడివారు.

జాదవుగారు

జాదవుగారు తీర్మానమును బలపరచుచు ఇట్లు చెప్పిరి:—ఇండియా ప్రభుత్వమువారు ఇండియా మంత్రివేతియందు కీలుబొమ్మలవలె నున్నారు. ఇటీవల జరిగిన విషయములు ప్రభుత్వమువారిపై ప్రజలకు గల స్వల్పమగు విశ్వాసమునుకూడ అంతరింపజేయుచున్నవి. ఇంగ్లండులో కాన్సర్వేటివులు డైహార్డులు అధికారమునకు వచ్చినారు. కాంగ్రెసు ఉద్యమమును అణచుటకై ఒక కుట్ర జరిగినదని స్పష్టముగ తెలియుచున్నది. రౌండు టేబిలుసభలో ప్రధానమంత్రిగారు ప్రకటన గావించుచున్న సమయమునకే భారతదేశమున కాంగ్రెసును అణచుటకై ఇండియా ప్రభుత్వమువారికి ఇండియా మంత్రికి ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచుండెను. నేను భారతదేశమున బ్రిటిషువారి సదుద్దేశముల గురించి ప్రచారము సలిపెదనని ఇంగ్లాండునందలి మిత్రులకు వాగ్దాన మొసగియుంటిని. కాని బెంతాలుగారి ప్రకటనను దృష్టియందుంచుకొని భారతదేశమున జరిగిన విషయములను గమనించినచో బ్రిటిషు ప్రభుత్వమువారి సదుద్దేశములపై మనకుగల భ్రమ విడిపోగలదు. ప్రజల విశ్వాసమునకు పాత్రులైన నాయకులు కారాగృహములందున్నంతకాలము ఎట్టి సంస్కరణములకైనను లాభము కలుగదనాయని సందేహించుచున్నాను.

సర్ జార్జి రెయినీగారు

ప్రభుత్వమువారిపక్షమున సర్ జార్జిరెయినీగా రీక్రిందివిధమున ప్రత్యుత్తర మొసగిరి:—

సంస్కరణముల విషయమై ప్రభుత్వమువా రెట్టిపని చేయకూడదని మీ ఉద్దేశమా యని ప్రశ్నించుచున్నాను? చట్టవిరుద్ధమగు ఉద్యమములను అణచివేయుట సంస్కరణములను త్వరలో అమలునకు తెచ్చుట ప్రభుత్వమువారి ఉద్దేశములైయున్నది.

కాంగ్రెసువారిని కారాగృహమునందుంచి సంస్కరణములకు సంబంధించిన పనులను జరుపుటవల్ల లాభము లేదని ప్రభుత్వమువారికి తెలియును. అందుచే తనే ప్రభుత్వమువారు ఢిల్లీ ఒడంబడికగావించిరి.

కాని రౌండుటేబిలు సభ అనంతరము పరిస్థితులు మారినవి. సంయుక్తరాష్ట్రము లందును సరిహద్దురాష్ట్రము నందును వ్యాపించిన విపరీతపరిస్థితులను అణచుటకై ప్రభుత్వమువారు తగు చర్యతీసికొనుట అవసరమైనది. ఆసమయమున ప్రభుత్వమువారు తగు చర్యతీసికొననిచో తమబాధ్యతలను విడనాడినవారై యుండెదరు. కావున విచారముతో మేము చర్యతీసికొంటిమి. ప్రభుత్వమువారు ఆవిధమున చర్యతీసికొనియుండనిచో దేశమున అల్లకల్లోలము వ్యాపించియుండెడిది. లండనులో కుట్రజరిగినదనియు కల్పితముగ ప్రభుత్వమువారు కాంగ్రెసుపై చర్య తీసికొనినను ఆరోపణలను తీవ్రముగ ఖండించుచున్నాను. విప్లవోద్యమమూలు సంస్కరణముల కార్యక్రమమునకు భంగము కలుగకుండునట్లు ప్రభుత్వమువారు పనిచేయుదురని విలీనగుడనుప్రభువుగారు శాసనసభను ప్రారంభించుచు ప్రకటించిరి. కాంగ్రెసువారిని విడుదలచేసినచో మరల విషమ పరిస్థితు లేర్పడు నని పూచీ ఇచ్చువారు న్నారా? భారతదేశమునకు నష్టము కలుగజేయు విధానమును నే నెన్నటికిని అంగీకరింపనని నా విషయమై నేను మీకు చెప్పుచున్నాను. (కరతాళధ్వనులు)

రంగయ్యరుగారు

రంగయ్యరుగారు ఇట్లుమాట్లాడిరి :—భారతదేశమువిషయమై సర్ జార్జి రెయినీగారి సదుద్దేశము నెవ్వరు సందేహించుటలేదు. కాని ఇండియా మంత్రి ఉత్తరువులను అనుసరింపవలసి యుండుటచే ఈ సదుద్దేశములవల్ల లాభముండదు. కడచిన సంవత్సరము ఢిల్లీ ఒడంబడికనుగొని సర్ జార్జి రెయినీగా రెంతో శ్రమతీసికొనిరి. కాని సర్ సామ్యులు హోరుగారు ఆ పనినంతయు పాడుచేసిరి. బెంతాలుగారి లేఖవల్ల నిజస్థితిని గుర్తెరుగుచున్నాము.

అర్థరు మూరుగారు :—బెంతాలుగారి లేఖ విషయమై ప్రస్తావన జరుగకూడదని కోరుచున్నాను.

రంగయ్యరుగారు:—బెంతాలుగారి లేఖకన్న నాకు ఇంకను బలవంతమగు సాక్ష్యమున్నది. చర్చిలు, సర్ సామ్యులు హోరుగార్ల మాటలవల్ల ఈ కుట్ర నిజమైనదని తెలిసినది.

మూరుగారు:—కన్సర్వేటివు ప్రభుత్వమువారు లేబరు ప్రభుత్వమువారి విధానమును మార్చిరని రంగయ్యరుగారు సూచించుటను ఆక్షేపించుచున్నాను.

అధ్యక్షుడు:—ఇంగ్లాండులో ఎన్నికలు జరిగిన పిమ్మట ప్రభుత్వము మారుటయే గాంధిగారు కారాగృహమునం దుంచబడుటకు కారణమని చెప్పుట తప్పుకాదు. (కరతాళధ్వనులు.)

రంగయ్యరుగారు:—నిరోధ విధానము అంతమొందవలయుననియు పూర్తి సంస్కరణము లొసగబడవలయు ననియు ప్రజలు కోరుచున్నారు. కాని ప్రజలచే పూజింపబడుచున్న గాంధిగారిని చూచుటకు కూడ రాజప్రతినిధి అంగీకరింప నప్పుడు ప్రజలకోరిక లీడేరునని నమ్ముటకు వీలు లేదు.

సర్ జార్జిరెయినీగారు :— రంగయ్యరుగారి ప్రకటన సత్యమైనదికాదు.

యస్. సి. మిత్రగారు తీర్మానమును ఆక్షేపించుచు ప్రజాభిప్రాయమునకు ప్రభుత్వమువారు లొంగు విధమున ప్రజలు బాధలను అనుభవింపలేదనిరి.

ఒకసభ్యుడు:—అట్టిస్థితి ఎప్పుడు గలుగును

మిత్రగారు:—గాంధిగారు డొమినియను హోదాకోరిరి. ప్రభుత్వమువారు అందులకు అంగీకరింపరు. రాష్ట్రీయ స్వాతంత్ర్యము కేంద్రప్రభుత్వమున కొంతవరకు బాధ్యతి ప్రజలను తృప్తిపరచదు.

ఉపాదనపై చర్చను ముగించి సమ్మతులను పుచ్చుకొనవలయునని పలువురుసభ్యులు కోరుటచే చర్చను ముగింపవలయునను ఉపపాదనపై సమ్మతులు పుచ్చుకోబడెను. అనుకూలముగ 48 మంది ప్రతికూలముగ 84 మంది సమ్మతుల నొసగిరి. స్వతంత్రపక్షమునకు చేరినవారు, సెంట్రలు మహమ్మదీయపక్షమునకు చేరినవారు 15 మంది తటస్థముగనుండిరి. చర్చను ముగింపవలయునను ఉపపాదన ఆమోదింపబడినది. అధ్యక్షుడు ప్రకటించగనే హర్బనుసింగు, అమరనాథదత్తు, కాంతసింగు నియోగి, గుంజరుగార్లు సభను వదలిపోయిరి. హర్బనుసింగారు సభను వదలిపోవుటచే చర్చకు ప్రత్యుత్తర మిచ్చువారు లేకపోయిరి. అడ్జరనుమెంటు తీర్మానము అధికసంఖ్యాకులచే నిరాకరింపబడెను.

రేపటిదినమువరకు సభ అవుదల చేయబడెను. రేపు విదేశసంబంధముల బిల్లుపై చర్చజరుగును.

(అ. ప్రె.)

అడ్జర్నమెంటుగూర్చి బెంతాలుగారి అభిప్రాయము

ఏమియు రహస్యము లేదనుట

కలకత్తా, ఏప్రిల్ 1:—

ఎసంబ్లీలో అడ్జర్నమెంటు తీర్మానముగూర్చి ఇ. సి. బెంతాలుగారిని అసోసియేటెడ్ ప్రెస ప్రతినిధి సందర్శింపగ, వారిట్లు జెలిపిరి:—రాయలిస్టుసర్కిలరులో ఉదాహరింపబడిన తనమాట లన్నియు సరియైనవేయనియు, అందేమియు రహస్యము లేదనియు గతనవంబరులో జరిగిన విషయములగూర్చి తనయొక్క సొంత అభిప్రాయములనియును, ఆ విషయము ఎసంబ్లీలో చెప్పవలసినదిగ యూరోపియన సభ్యులకు తాను జెలిపియుంటి ననియు నుడివిరి. అప్పుడు బ్రిటిషు జాతీయ పక్షమువారి విధానమును బలపరచుటా లేదాయని కొందరు కన్సర్వేటివులు సంకోచించుచుండిరను విషయము ఎల్ల రెరిగినదే. గాంధిగారిపై ఎవ్వరును కుట్ర చేయ లేదనియు, అట్టి అభిప్రాయము గల్గియుండుట అసందర్భమనియు చివరకు ఎల్లరును గాంధి తన అనుచరులలో అతివాదులను అణచివేయగల్గునని ఆశించుచుండరనియు నుడివిరి.

రాయలిస్టుసంఘపు ప్రకటన

బెంతాలుగారి లేఖనుగూర్చి అసెంబ్లీలో అడ్జర్నమెంటుతీర్మానము ప్రశ్నపరంపర గాంధిరాయలిస్టుపక్షము కార్యవర్గమువారు నేడు ఒక ప్రకటన గావించి:—విమర్శన చేయబడుచున్న పత్రము యూరోపియనులకు పంపబడిన రహస్యపు లేఖ కాదనియు, బెంతాలుగారిలేఖ గూడ కాదనియు, బెంతాలు తమకు జెలిపినవిషయములను తమ సంఘసభ్యులకు సర్కిలరు రూపమున రాయలిస్టు కార్యవర్గమువారు పంపిన ప్రైవేటు కాగితమనియు చెప్పుచున్నారు. కాని, యిది చాల ఆత్యవసరవిషయముగ విమర్శకులు నెరోజ

ఆంధ్రదేశము

గుంటూరు మండలము

గుంటూరు

(ప్రత్యేకవిలేఖరి)

గొల్లపూడి సీతారామశాస్త్రిగారి నిర్బంధదినము అరెస్టులు

గుంటూరు, మార్చి 31:—

ఈ రోజు సాయంత్రము 5 ఘంటలకు గుంటూరు పెద్దబజారులో, శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారి నిర్బంధ గౌరవార్థము యువజన సంఘము వేరుతో నున్న నిషేధ కరపత్రములను పంచుచుండగా శ్రీ. 1 కాల్వ రామయ్యగుప్త మేళ్లచెర్వు ఆంజనేయులు అను నిద్దరు యువకులను అరెస్టుచేసి పోలీసుస్టేషనుకు తీసికొని వెళ్లిరి.

గుంటూరు బారు అసోసియేషను మీటింగు

గుంటూరు, ఏప్రిల్ 1:—

కడచిన 19-3-32 న తేదిని గుంటూరు బార్ అసోసియేషన్‌వారు సదు దేశమై మాడభూషి నరసింహాచార్యులు(అడ్వకేటు)గారు కోర్టులో వాదించుచుండగా వారిని అగౌరవముగా జిల్లాజడ్జిగారు చూచినందులకు తమ అసమ్మతిని తెల్పుచు ఆమోదించిన తీర్మానమును మద్రాసు బారు కౌన్సిలు వారికి పంపుటకు తిరిగి 31-3-32 వ తేదిని సదు దేశమై తీర్మానించిరి.

తెనాలి అరెస్టులు

తెనాలి, ఏప్రిలు 1:—

ఈరోజు మధ్యాహ్నము శ్రీయుతులు ముప్పాళ్ల వెంకటప్పయ్య, దేవభక్తుని పున్నారావు, దేవభక్తుని గోపాలరావుగార్లు మునసఫ్ కోర్టులో బహిష్కరణ కరపత్రములు పంచిపెట్టుచుండగా సబ్ ఇన్స్పెక్టరు గారిచే అరెస్టుగావింపబడి రని తెలియుచున్నది.

6 వెలలు శిక్ష విధింపబడిన శ్రీయుతులు మేకా వెంకటకృష్ణయ్య, నల్లూరు వెంకయ్య, తుద్రరాజు నరసింహరాజు, కొత్తపల్లి నరసింహరాజుగార్లు నిన్నటిరాత్రి రాజమండ్రి సెంట్రలు జైలుకు కొనిపోబడిరి.

పొన్నూరు

శిక్ష

పొన్నూరు, ఏప్రిలు 1:—

శ్రీయుత మామిళ్లపల్లి శీతారామయ్యగారు, లోగడ చేబ్రోలులో అరెస్టుగావింపబడిరి. వారికి 1 సంవత్సరము కఠినశిక్ష 50 రూపాయలు జుల్మానా విధింపబడెను. జుల్మానా వసూలు కానందున పోలీసువారు మామిళ్లపల్లిలో వారి గృహమునందు ఒక సైకిలు, పీటలు, కుండలు, గుంచములు మొదలగునవి జప్తుచేసిరి. వాటిని నిన్నటి రోజున పొన్నూరు పోలీసుస్టేషనుద్వారా వేలము జేసిరి. సైకిల్ రు 17-8-0 కు అమ్మబడెను. జప్తు అయిన వస్తువుల మన్నిటిని వేలము చేసినను జుల్మానా పైకము పూర్తికాలేదని తెలియుచున్నది.

రేపల్లె

అరెస్టులు

రేపల్లె, మార్చి 31:—

శ్రీయుతులు బోడి పాపారావు, సూర్యదేవర సత్యనారాయణ, కేదాల వెంకటనరసింహాచార్యులుగార్లు ఈరోజు రేపల్లె మునసఫ్ కోర్టులో బహిష్కరణ కరపత్రములు పంచిపెట్టుచుండగా అరెస్టుగావింపబడిరి.

శ్రీయుతులు మైనేని లక్ష్మయ్య, మైనేని శంకరయ్య, దాసరి శ్రీరాములుగార్లు శ్రీ శీతారామశాస్త్రి నిర్బంధదిన సందర్భమున బజారులలో జాతీయగీతములు పాడుచు ఉత్సవము జరుపుచుండగా అరెస్టు గావింపబడిరని తెలియుచున్నది.

రేపల్లె, ఏప్రిలు 1:—

రేపల్లెలో శీతారామశాస్త్రి నిర్బంధదిన సందర్భమున నిన్నటిరోజు అరుగురు వాలంటీర్లను కోర్టులో కరపత్రములు పంచుచుండగా అరెస్టుచేసి రాత్రి వదలిపెట్టిరని తెలియుచున్నది.

తెనాలి శిక్షలు

తెనాలి, మార్చి 30:—

తెనాలి సబుమేజిస్ట్రేటు కోర్టులో (1) దేవాభక్తుని బసవలింగయ్య, చేబ్రోలు (2) చదలవాడ పిచ్చయ్య, చేబ్రోలు (3) గొట్టిముక్కల వేంకట్రాజు, యెండగొండ, భీమవరం తాలూకా (4) గాదిరాజు లక్ష్మీపతిరాజు, భీమవరం గార్లు క్రి. లా. అమెండుమెంటు ఆక్టు 17 (1) ప్రకారము విచారింపబడి వెరి ఆరుమాసముల కఠినశిక్షయు విధింపబడిరి. 'సి' క్లాసులో నేర్పబడిరి.

ఈరోజు మధ్యాహ్నము 3 గంటలకు కోర్టు వద్ద జాతీయములు పాడుచుండగా, 4 గురు వలంటీర్లను పోలీసువారు అరెస్టుచేసి వారిని సబ్ జైలుకు తీసుకొనివెళ్లుచు దోవలో కొట్టినారు.

తెనాలి డిప్యూటీ మేజిస్ట్రేటు కోర్టులో ఒకటింగు ఆర్డినెన్సుక్రింద (1) రుద్రరాజు రామచంద్రరాజు (2) కొత్తపల్లి నరసింహరాజుగార్లు విచారింపబడి వెరి 6 మాసముల కఠినశిక్షయు విధింపబడెను. (స్వ వి.)

నరసరావుపేట మ్యునిసిపల్ బడ్జెటు 1932-33

(స్వకీయవిలేఖరి)

8 వేల లోటు పూర్తిచేయబడుట

స్కూలుమాస్టరుల జీతములలో కోత

నరసారావుపేట, మార్చి 31:—

నరసరావుపేట మ్యునిసిపలు బడ్జెటు చర్చ నిమిత్తము సభ్యులు నిన్న ఉదయము 7-30 గంటలకు కౌన్సిలుహాలులో సమావేశమైరి. రాజా మల్రాజు వేంకట నరసింహారావు బహదూరు జమీందారుగారు అధ్యక్షత వహించిరి. 16 మంది మ్యునిసిలు కౌన్సిలర్లలోను 11 మంది మాత్రమే హాజరైరి. 1932-33 బడ్జెటులో 8 వేలు రూపాయలు లోటు వచ్చెను. ఈలోటును పూడ్చుట యోగ్యమవిషయమై సభ్యులందరును మధ్యాహ్నం 1 గంటవరకును చర్చల గావించిరి. చైర్మనుగారు ఎలిమెంటరీస్కూళ్ల ఉపాధ్యాయస్థానము లేడింటిని, లైటింగు సూపరింటెండెంటు, అడిషనలు డ్రిల్లు టీచరు, మునిసిపలు ఆఫీసులో 4 వ గుమాస్తా స్థానమున నొత్తివేయవలెనని యుపపాదించిరి. కౌన్సిలరాజా కొండలరావు బహద్దరుగారు ఆటుల చేసినయెడల అన్యాయముగ నుండు నని చెప్పుచు ఈ మధ్య హైస్కూలు మాస్టర్లలో కొందరకు చేసిన వేతనాభివృద్ధిని తీసివేసి మ్యునిసిపలు ఉద్యోగులజీతము లన్నిటిని సమానముగా గ్రక్కచవలెనని ప్రతిపాదించిరి. ఈ ప్రతిపాదనమును రాళ్లబండి చంద్రమౌళిగారు బలపరచిరి. ఇది వోటుకు పెట్టునప్పటికి 8 మంది సభ్యులు హాజరైయుండిరి. అందు 5 గురు అనుకూలముగను ముగ్గురు ప్రతికూలముగ వోట్లనిచ్చిరి. తుదకు నూరు రూపాయలు అంతకు పైజీతము దెచ్చుకొనువారి జీతములో నూటికి 20 చొప్పునను 30 రూపాయలునుండి నూరువరకును జీతము పుచ్చుకొనువారికి నూటికి 15 చొప్పునను 30 తక్కువవారి జీతములో నూటికి 12½ వంతును కోత జేయబడెను స్కావెంజర్ల జీతములలో మాత్రము కోత లేదు. ఇంతేకాక ఎలిమెంటరీ స్కూళ్ల మాస్టర్లలో 25 రూపాయల జీతముపైగా పుచ్చుకొనువారు 25 రూపాయల మాత్రము జీతము పుచ్చుకొనునటుల తీర్మానింపబడెను. ఈ జీతముల కోత ఏప్రిలు 1 నుండియు అమలులోనికి వచ్చును. ఈ కోతవలన ఆయవ్యయములు సమము చేయబడెను. మధ్యాహ్నము 1 గంటకు సభ ముగిసెను.

బెజవాడ

అల్పాహారపువిందు

బెజవాడ, మార్చి 31:—

బొంబాయిలోనున్న ఏషియాటిక్ ఎక్స్యూరెన్సు కంపెనీ మేనేజరు సి. యస్. ఫౌజుదారుగారు ఈపట్టణమునకు విచ్చేసిన సందర్భమున ఈ పట్టణమునందలి అంకపెసి ఏజెంట్లు బి.యస్. రామారావు, యు. యల్. నరసింహారావు పంతుగారలు వారి ప్రేమను హేతువునందు అల్పాహారపు విందును నిన్న సాయంత్రం యేర్పాటుచేసిరి. విందునకు విచ్చేసిన అతిథులకు ఫౌజుదారుగారికి పరిచయము చేయబడిన పిమ్మట అల్పాహారముల వారగిందిరి. (స్వ. వి.)

మచిలీపట్నం

(స్వకీయవిలేఖరి)

శిక్షలు

మార్చి 31:—ఐరంపూడి శ్రీనివాసులుగారికి నిన్నటిరోజున మ్యాజిస్ట్రేటుగారు విచారించి 500 రూపాయిలు జరిమానాక్రింద విధించిరి.

లక్ష్మీపతిశాస్త్రిగారి కేసు

పెనుగుర్తి లక్ష్మీపతి శాస్త్రిగారి కేసు తిరిగి సికిందరాబాదు డివిజనల్ మ్యాజిస్ట్రేటుగారు 14 వ ఏప్రియలుకు విచారణనిమిత్తము కైకలూరులో హాజరుకమ్మని వాయిదా వేసిరి.

విశాఖపట్నం

ఫ్రెండ్సులీగు టోర్నమెంటు

ఆంధ్రరాష్ట్రములో ప్రఖ్యాతి చెందిన పైసంఘమువారిపందెములు యీసంవత్సరము కాలిబండి యాటలు ఏప్రిలు 20 వ తేదినుండి ప్రారంభమగును. రు 1000 ల బంగారుగిన్నె బహుమతిగా జయము పొందినవారి కివ్వబడును.

టెన్నిసు డబుల్సు; సింగిల్సు, యాటలు మే నెల 1 వ తేదీనుండి ప్రారంభమగును. పీటికి బంగారు గిన్నెలు ఒక్కొక్కటి రు 600 వెలగలవి బహుమతులుగా యివ్వబడును.

పై పందెములకు ప్రవేశమునకు ఆఖరురోజు ఏప్రిలు 5 వ తేది అయియున్నది. తక్కిన విషయములగురించి సెక్రటరీకి వ్రాయవచ్చును. (ఇ. వి.)

మోహిని తైలము

సువాసనగలిగియుండి వేడినిపోగొట్టి మెదడును చల్లపరచును. వెంట్రుకలను కాటుకవలె లగ్గను పృదువుగను పెంచును. చిన్నలు, పెద్దలు, అందరును ఉపయోగింపవచ్చును. ధర అతిసరసము

అమృతాంజనండిపో, మద్రాసు.

సుభాషచంద్రబోసుగారి శరీరస్థితి

సగ్గుబియ్యపు గంజిని మాత్రమే త్రాగుచుండుట

కలకత్తా, ఏప్రిలు 1:—

సెనోయి సబు జయిలులోనున్న సుభాషచంద్రబోసుగారు తన మిత్రున కొక లేఖను వ్రాసిరి "కడుపులో బాధ, తుంటిలో నొప్పి యీ రెండింటివలనను నేను బాధపడుచున్నాను. పాలత్ చేయబడిన సగ్గుబియ్యము జావను మాత్రమే త్రాగుచున్నాను. తూకములో 18 పౌనులు తగ్గిపోతిని." అని బోసుగారు వ్రాసిరి. (ఫ్రీ ప్రె)

లోధియను కమిటీ సభలో భారతప్రతినిధుల ఆక్షేపణ

పోలీసువారు ప్రతినిధుల నగౌరవపరచుట

ప్రభుత్వసభ్యుడు క్షమాపణను తెలుపుట

లాహోరు, ఏప్రిలు 1:—

లాహోరులో పోలీసువారు లోధియను సంఘ ప్రతినిధులను భారతప్రముఖులను చాల అగౌరవపరచిరని చాలమంది ప్రతినిధులు తలచుచున్నారు. "రాజా నరేంద్రనాథుగారు లోధియను కమిటివారి గౌరవార్థము తోటవిందు చేసిరి. ఆతోటవిందుకు నేనుగూడ వెళ్లితిని. ఒక పోలీసు ఆఫీసరు రాజాగారి గృహమువద్ద నా కారును నిలిపివేసెను. "నేను రాజాగారి గృహమునకే నిమంత్రించుచున్నాను. ఆయన నన్ను తోటవిందుకు ఆహ్వానించిరి" అని నేను చెప్పిననుగూడ పోలీసు ఉద్యోగి నా కారును పోనీయలేదు. అంతలో నొకయూరోపియను ఆఫీసరు కారులో నచటికి రాగా ఆకారును లోనికి పోనిచ్చిరి. ఆకారు లేల పోనిచ్చిరిరని నేనా ఉద్యోగి నడుగగా అది సాగిపోవుచుండుటచే నేను అపలేదు —అని ఆ ఉద్యోగి తెలిపెను. పోలీసువారటనుండి వెళ్లిపోవువరకును నే నచట వెలుపల నిలువవలసి వచ్చినది." అని సి. వై. చింతామణిగారు మా విలేఖరితో తెలిపిరి.

నేడు ఉదయమున సి. వై. చింతామణి, దివాను బహదరు రామస్వామి మొదల్యారు, ఆర్. ఆర్. బలేలుగార్లు ఒక మోటారుకారులో సభాభవనమునకు వచ్చుచుండగా, ఒక యూరోపియను సార్జెంటు రోడుమీద వారికారును నిలిపివేసెను. "గవర్నరు యిపుడు రానున్నాడు. గాన మీరు కారులోనుండి దిగవలెను —అని ఆ సార్జెంటు మర్యాదగా వారితో చెప్పెను. గవర్నరు వచ్చినవేమి మేము వెళ్లెదము" అని వారు చెప్పి, కారును నడుపుమని ఛాఫరుతో చెప్పిరి.

"మీ పేర్లను తెలుపుడు" అని సార్జెంటు అడిగెను.

"మేము లోధియను కమిటీ సభ్యులము. మా పేర్లతో నీకు పనిలేదు." అని వారనిరి.

"అలాగా" అని అతడు కారును పోనిచ్చెను.

"పోలీసువారి రాజ్యము తక్కిన అన్నిచోట్ల కంటెను లాహోరులో నే మిక్కిలి హెచ్చుగా నున్నట్లు కనబడుచున్నది." అని ప్రతినిధులలో నొకరు తెలిపిరి.

నేడు ఉదయమున సంఘమువారి విచారణ ప్రారంభము కాకముందే దివి బి. రామస్వామి మొదల్యారుగారి రీసిమయమును లోధియను ప్రభువుకు తెలియజేసిరి.

"పోలీసువారి కిచట మమ్ము చాల అవమానపరచు చున్నారు. వారిటుల మమ్ము బాధించుచున్నచో మేము సభలకు రాజాలము." అని మొదల్యారుగారు తెలిపిరి.

పోలీసువారు చాలమర్యాదగా ప్రవర్తించునట్లు చేయుటకు తగినయేర్పాట్లు చేతుము— అని లోధియను ప్రభువు తెలిపెను. పిమ్మట విచారణ జరిగినది.

"పంజాబు దొరతనమువారి ప్రధానకార్యదర్శి భారతప్రతినిధులకు క్షమాపణ తెలిపెను. దొరతనమువారు దీనినిగూర్చి మరల నొకసారి తెలిపెదరు. ఆ పోలీసుఆఫీసరుపైని శాఖాధికారులు తగినచర్య జరిపెదరు" అని లోధియను ప్రభువు తెలిపెను.

జలిత ఉద్ధారమండలి ప్రతినిధులు సాక్ష్యమిచ్చిరి. ఇది 1908లో నేర్పరుపబడెను. "యుక్తవయసు వచ్చినవారి కందరికిని వోటింగు అధికారము నియ్యవలెను. లేదా గ్రాములలో నెలకు 5 రూపాయిలకు తక్కువగాని ఆదాయముగలవారి కందరికిని పట్టణములలో నెలకు 10 రూపాయలకు తక్కువగాని ఆదాయము కలవారి కందరికిని వోటింగు హక్కునివ్వవలెను. ఆ ప్రకారము అస్పృశ్యులలో 100 కి 10 మందికి వోటింగు హక్కు లభించును. లాండు అలియేషను చట్టము అమలులో నున్నంతకాలమును వోటింగు అధికారమునకు భూమిని కలిగియుండుట నొక అర్హతగా నేర్పరుపకూడదు. సమష్టి నియోజకవర్గములను ప్రత్యేకస్థానములు నుండవలెను. ఈ రాష్ట్రమునందు అస్పృశ్యతి తొలగిపోవుచున్నది." అని వారు తెలిపిరి. అది ధర్మమండలి నేర్పరచినవారిలో నే నొకడను. దానికి మహమ్మదీయులే ధన మొసగిరి అని వారిలో నొకడు చెప్పెను.

పిమ్మట ధర్మమండలివారు సాక్ష్యమిచ్చిరి. "మా మతమేమ శాంతిమండలము ఆమతమును 20 లక్షల మంది అస్పృశ్యులవలంబించియున్నారు. ప్రత్యేక నియోజక వర్గము లుండవలెను" అని వారు తెలిపిరి. అంతటితో సభ ముగిసినది. (ఆ. ప్రె.)

కాకినాడ

సుసర్ల బ్రహ్మదేవశాస్త్రిగారు ఎరస్టగుట

కాకినాడ, ఏప్రిల్ 1:—

తూర్పు గోదావరిజిల్లా 5 వ డిస్ట్రేటరు సుసర్ల బ్రహ్మదేవశాస్త్రిగారు మార్చి 31 తేదీని ర్యాలిలో ఎరస్టు గావింపబడిరి. శాస్త్రిగారిని కాకినాడ తీసికొనిపోయిరి. 2 తేదీని విచారణ జరుగునని తెలియుచున్నది ముంగండ కాపుగుత్తులు పరస్వతుల సోమేశ్వరరావుగారిని 29 తేదీన సాయర్ల కోటలో ఎరస్టుగావించిరి. వీరిద్దరిని ఒకేకేసుక్రింద విచారణ చేయుదురట. (ఇ. వి.)

ఒకస్త్రీకి ఒక్క కాన్పుకు ముగ్గురుబిడ్డలు పుట్టుట

ముగ్గురును బ్రతికియుండుట

అల్లగడ్డ, మార్చి 30:—

ఒక పంచమస్త్రీ పదమూడవసారి గర్భవతి యయ్యెను. ఆమెకు ప్రసవసమయము రాగానే సబు అసిస్టెంటుసర్జను విభూషణారాయణగారి డిస్పెన్సరీకి తీసికొనివచ్చిరి. ఆమెకు సుఖప్రసవమైనది. మొదట మొగశిశువు పుట్టెను. తరువాత వరుసగా యిద్దరు ఆడశిశువులు కలిగిరి. ముగ్గురు శిశువులును తల్లియును లోకలు డిస్పెన్సరీలో ఆరోగ్యముగా నున్నారు. (ఒకవిలేఖ)

కాలిగటులో 29 వ తేదీన కె. మాధవమీనన్‌గారు అరెస్టు చేయబడిన పిదప మూడు ఉత్సవములగ ప్రజలు సముద్రతీరమున సభ చేయుటకు చేరగ పోలీసువారు చెదరగొట్టి పదిమందిని అరెస్టుచేసిరి. కన్ననూరులో పికెటింగు చేసిన వాలంటీరులను అరెస్టుచేసి విడుదల చేయుచున్నారు. (ఫ్రీ ప్రె.)

బెజవాడ బజారు ధరలు

(మా ప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, ఏప్రిల్ 1:—

		నుండి	వలకు
నియ్యంబస్తా 1-కి పా. తూకం		రు	రు
రామసాగరాలు	పా. 246	12-8-0	13-0-0
,,	క్రొత్తది	11-8-0	12-0-0
పసుపులు	పాతది ,,	10-12-0	11-0-0
,,	క్రొత్తది ,,	10-0-0	10-4-0
కొణామణి	పాతది ,,	10-12-0	11-0-0
,,	క్రొత్తది ,,	10-0-0	10-4-0
గులాబిఅక్కట్లు	పాతది ,,	10-4-0	10-8-0
,,	క్రొత్తది	10-8-0	10-12-0
తెలుపుఅక్కట్లు	పాతది ,,	11-8-0	11-12-0
,,	క్రొత్తది	11-0-0	11-8-0
ఢిల్లీభోగాలు	పాతది ,,	13-8-0	14-0-0
,,	క్రొత్తది	12-12-0	13-0-0
ఆకుపన్నాలు	పాతది ,,	12-8-0	13-0-0
,,	క్రొత్తది ,,	12-0-0	13-4-0
సెం 24 రు	పాతది ,,	14-8-0	15-0-0
,,	క్రొత్తది ,,	13-8-0	14-0-0
వడ్లు బస్తా 1 కి 166 పా. చొ			
ఆట్రగడాలు	క్రొత్తది ,,	4-15-0	5-0-0
పసుపులు	,,	4-12-0	4-13-0
సన్నాలు	,,	5-8-0	5-11-0
కొణామణి	,,	4-12-0	4-13-0
అక్కట్లు	,,	4-11-0	4-12-0
అవరాలు బస్తా 1-కి 26 పుంచములచొ			
కందులు	,,	6-0-0	9-8-0
పచ్చపెసలు	,,	9-12-0	10-2-0
నల్లపెసలు	,, ,,	9-0-0	9-10-0
శనగలు	,, ,,	9-0-0	9-4-0
నువులు	,, ,,	11-0-0	11-6-0
జనుములు	,, ,,	12-0-0	13-8-0
ఉలవలు	,, ,,	8-12-0	9-0-0
నువ్వులు	,, ,,	13-0-0	15-0-0
ఆలచందలు	,, ,,	9-0-0	9-5-0
జొన్నలు	,, ,,	8-0-0	8-4-0
రాగులు	,, ,,	4-8-0	5-4-0
సజ్జలు	,, ,,	5-0-0	6-0-0
ఆముదాలు		9-2-0	9-4-0
బేళవాళి మిర్చి మణుగు 1-కి		8-0-0	8-4-0
క్రొత్త చింతపండు	,,	1-4-0	1-12-0
బెల్లం మణుగు	,,	1-13-0	1-15-0
పేరుకగన ,,	,,	1-2-0	1-4-0
కనుపు పుట్టి 1-కి 20 మణుచొ			45-0-0
ప్రత్తి ,,	,,	38-0-0	40-0-0
దూది ,,	,,	109-0-0	110-0-0
పత్తివిత్తులు		14-8-0	15-0-0

పంచులు

చిట్టివలస	డి. డబ్ల్యు.	27-0-0
కలకత్తా	,,	26-15-0
కలకత్తా	కరోడా	38-8-0
గుంటూరు యల్. కె.		36-0-0
గుంటూరు సారా		22-4-0
చిట్టివలస సారా		33-0-0
చిట్టివలస పురి		54-9-0
కలకత్తా ,,		54-9-0

అద్భుతమైన ఆరోగ్యము

అలసటా? కృశించుటా? శక్తి యుడుగుటా? నిద్రలేమియా? చక్కని ఆరోగ్యమును, పుష్టిని, జవయుటకు నేడే నెసిల్సు మాల్టెడు పాలపద్ధతిని ప్రారంభింపుడు. ఏ. బి. డి. ఇ. విటమిన్లు విరివిగా నుండుటచే, వైద్యులు నెసిల్సు మాల్టెడు పాలను పెరిగే పిల్లలకు, దుర్బలులకు, రోగులకు, సంపూర్ణ టానిక్ ఆహారముగా సిఫార్సుచేయుచున్నారు. అమెరికాలో చేయబడిన నెసిల్సు మాల్టెడు పాలు ప్రతిచోటను దొరకును.

పెద్దసీసా 1-కి రు 2-1-0.

నెసిల్సు మాల్టెడు పాలను త్రాగుడు.

ఛోటాభాయ్, లల్లూభాయ్ & కో.,

వజ్రములను, నగలను తయారుచేయు వర్తకులు మేలిమైన బంగారు, వెండివస్తువులకు నమ్మకమైన చోటు. 2

కేటలాగు ఉచితము

ప్రదర్శనశాల, కర్మాగారము:-

182, చైనాబజార్ రోడ్,

మదరాసు.

నూతన ఓపెల్ కార్లను మీరు చూచినారా?



పూర్తివివరములకును, మాదిరి ప్రయాణములకును క్రిందివారి నడుగుడు:—

బైరామ్ షా అండ్ కో.,

లిమిటెడ్.

మౌంటు రోడ్డు, మద్రాసు.

తంతినిలాయము "మినోరు"-ఫోన్ నెం. 3157.

పాళ్యపు వెంకటాచల పండితులవారి ఆయుర్వేదీయ సిద్ధౌషధములు

అమృతాయుర్వేద కస్తూరిమాత్రలు

ఈమాత్రలను ప్రతిదినము తాంబూలముతోగాని, విడివిడిగాగాని 1-2 ను ఉపయోగించుచు వచ్చినయెడల, నోరు చాలాసేపు సువాసనగా నుండి, కఠినతరాహారములు జీర్ణమై, అంటువ్యాధులు చేరక, రక్తము దోషరహితమై వృద్ధియగును. పిల్లలుమొదలు ముదుసలివారి వరకును శీతము, జలుబు, దగ్గు, గోరలు, చలిజ్వరము, జ్వరము, అగ్నిమాంద్యము, శీతవాత బాధ, మలబద్ధము మున్నగు ఇంక అనేక వ్యాధులు పరిహారమగును. వ్యాయామము చేయ నవకాశములేని స్త్రీపురుషులకు సంజీవి. 800 మాత్రల సీసా 1-కి 4 అ

దంతోజ్జ్వలచూర్ణము

ఇది నలుపుపళ్లపొడి. పళ్లు నలుపు కానేరదు. జీడిగింజలచేచేయబడినది. సమస్తదంతవ్యాధులను హరించి, పళ్లను గట్టిపరచును. టిన్ 1-కి అ 2. మద్రాసు ఏజంట్లు:—

విశ్రాంతి కోరు బందరువిధి, మద్రాసు

. పి. ఆర్డరులకు విలాసము: శ్రీ సీతారాఘవ వైద్యశాల, మైసూరు.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి బెజవాడ

"ఆయుర్వేద గ్రంథములలో ప్రస్తుతము ఇట్టివి లేవని పొగడబడుచున్న"—ఆయుర్వేదౌషధ రత్నాకరం రు. 3-0-0 లు—ఆంధ్ర భై రత్నావళి రు. 2-0-0—భస్మ ప్రకాశిక రు. 1-0-0—చరక చికిత్సాస్థానము రు 6-0-0 లు కేటలాగు ఉచితము. (3)

ఆర్థిక, వ్యాపార విషయములు

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఏప్రిల్ 2 —

కుడరను 1 కి (రోసుధర)	16-13-0
,, (విల్లరధర)	16 13 6
బెంగి రూ 100 కు	55-8-0
,, తు 1 కి	0-3-6
మిలుబంగారు గట్టి తులము 1-కి	26-10-0
మూసా	26-4-0

బొంబాయి, ఏప్రిల్ 1:—

బెంగి 100 తులములకు తయారు	
వెండిబిల్ వాయిదా	54-4-0
(రెండవ వాయిదా)	54-8-0
టంకాల బంగారు తయారు తు 1-కి	26-11-0

మార్కెట్టు నామకము.

వేరు సెనగలు

చెన్నపురి, ఏప్రిల్ 2:—

కోరమండల్ ఇండియా పప్పు ఫ్రెంచి కర్నూలు (ఫ్యాక్టరీ డెలివరీ)	39-8-0
బటాంగాలు ఫ్రెంచి	
పోలిక్ రంగూన్ పప్పు తెలిపిన పప్పు రెడి డెలివరీ	36-8-0
కేలు కెనాడా (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గుడ్ 2-4) ఇంపరాను సిద్ధంగా	95 0-0
డిటో (పప్పు ఫిల్లరు రకము)	93 0-0
కేయూలు	98-0-0
కామలకాయ	
బిక్కలు రకము	
ఆముదము (మిల్ డెలివరీ)	
ఆర్ లండ్ కోకోండి 500 పౌనులుగలది	75-0-0

పంచదార ధరలు

చెన్నపురి, ఏప్రిల్ 2 —

బాలాపూర్ (ఫ్యాక్టరీ బైట్ బస్తా 1 కి)	23-0-9
,, (మార్చి-ఏప్రిల్)	
క్రిస్టల్ 4 పౌ పేకింగు తయారుకాలేదు.	

కృష్ణానదీ స్టీమరువార్తలు

2 — 4 — 1932

బొంబాయి నుండి వచ్చిన స్టీమరులు

స్టీమరులు	జెట్టీ నుండి వచ్చినవి	బయలుదేరు తేది
మహబూబ్ (కాకినాడ, కలకత్తా)	ఏప్రిల్ ..	
ఆంబుజాన్ (మార్సేల్స్)	3	
బిక్ ఫీల్డు	—	5

బొంబాయి స్టీమరులు

యెల్లింగా	(రంగూన్)	ఏప్రిల్ 4
మల్బరా	(కలకత్తా)	4
లీహార్	(లండన్, హండి, ఆంటెర్ప్, లాబర్ డాం	4
కాన్టిక్	(రంగూన్, కలకత్తా)	5
సిటీ ఆఫ్ కోర్	(కలకత్తా, చిటగాంగ్)	6
లక్ష్మి	—	9
కొహానా	(పెనాంగ్, సింగపూర్)	7
మహారాటా	(కలకత్తా)	9
యూనైటెడ్ స్టేట్స్	(కలకత్తా)	9
సిటీ ఆఫ్ ఎడ్వాటర్	(లండన్, డన్కిర్క్, లివర్ పూల్)	10
స్టోల్ బన్ కెల్సు	కాకినాడ, (కలకత్తా)	10
లూడోరు	(కలకత్తా)	10
ఎక్సిడ్ పుర	(రంగూన్)	11
నిజాము	(బొంబాయి)	12

నెహ్రూనివేదిక

ఆంధ్రానువాదము

ఇట్టి యుత్తమ రాజకీయగ్రంథ మిందు వరలో వెలువడియుండ లేదు. రాజ్యాంగ విధానమును తెలిసికొనగోరు ప్రతి ఆంధ్రుడును చదివి తీరవలెను.

త్వరి సులభము

కొలది మాత్రమే మిగిలియున్నవి.

వెల 1-0-0 మాత్రమే

తపాలా ఖర్చులు ప్రత్యేకము

వలయువారు

మేనేజరు, ఆంధ్రపత్రికాకార్యాలయము, పోస్టుబాక్సు నెం. 212, మద్రాసు.

చెన్నపురి ధరలు

మదరాసు, ఏప్రిల్ 2:—

మారకము

బి. సి. రేటు తంతి	పె. 17-31/32
బి. సి. రేటు దర్శనము	18
బ్యాంకు తంతిమారకము	18
బ్యాంకు దర్శనము అమ్మకము (లండనుకు)	18-1/32
బ్యాంకుదర్శనము, కొనుగోలు	
బ్యాంకుల (కొనుగోలు) 3 నెలల వాయిదా నామకము	
,, 6 నెలల వాయిదా నామకము	
ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము 693 ఫ్రాంకులు రు 100 కు	
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము 103 మార్కులు రు 100 లకు	
అమెరికా డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు 360 లనగా 100 రూపాలకు	
అమెరికా డాలర్సు బ్యాంకు (కొనుగోలు) దర్శనము రు 345 లనగా 100 డాలరులకు	
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు 155 లు 100 డాలరులకు	
సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) (దర్శనము) రు 150 లు 100 డాలరులకు	
హాంకాంగ్ బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 95 లకు 100 డాలరులకు	
షాంగాయ్ బ్యాంకులు (అమ్మకము) ప్రదర్శనము లేక తంతి రు 125 లు 100 టేల్ కు	
జపాను బ్యాంకులు అమ్మకము దర్శనము లేక తంతి 100 యెన్. 126 0-0	
జపాను బ్యాంకులు (కొనుగోలు) 60 దినములకు చూపు పద్ధతి మారకము	
జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 103 లకు (3 గిల్ డర్స్)	
జావా బ్యాంకు కొనుగోలు తంతి మారకము	
ప్యారిస్-లండన్ గ్రాస్ 96-1/16 ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు	
లండన్-న్యూయార్కు పౌ 3.50 డాలర్లు పౌను స్టర్లింగులకు	

వడ్డీ రేటు

ఇంపీరియల్ బ్యాంకు వడ్డీరేటు	6%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2½%
న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు	3 % (25-3-1932 నుండి)
బ్యాంకు ఆఫ్ ఫ్రాన్సు రేటు	2½ (3 జనవరి 1931 నుండి)
ఆక్సియుజనులోనూటికి చెన్నపురిలో వడ్డీ	0-10-0
,, రంగూనులో	0-9-6

స్టాకుధరలు

3½% ఇండియా గవర్నమెంటు రూపాయి కాకి తమ	రు 60-8 0	నుండి 62 0 0
4% లకు మార్పుచేయబడు 1931-36 ఋణపత్రములు	రు 90-8 0	నుండి 92-0-0
4% ఇండియా గవర్నమెంటు ఋణము 1934-37	రు 89-4 0	నుండి 90-12-0
4% ల ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణములు	రు 67-12-0	నుండి 69-4-0
4½% ఇండియా గవర్నమెంటు 1934 పత్రములు	రు 95-14 0	నుండి 97-6-0
4½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణపత్రములు	రు 77-10-0	నుండి 79-2-0
5% ఇండియా యుద్ధఋణములు 1929-47	రు 88-2-0	నుండి 89-0 0
5% ఇండియా గవర్నమెంటు 1935 బాండ్లు	రు 96-7-0	నుండి 97-15-0
5% ఇండియా గవర్నమెంటు 1939 44 ఋణములు	రు 89-2 0	నుండి 90 10 0
5% ఇండియా గవర్నమెంటు 1933 ఋణములు	రు 98-6-0	నుండి 100-14 0
5% ఇండియా గవర్నమెంటు 1945 55 ఋణములు	రు 97-13-0	నుండి 99-5-0
6% ఇండియా గవర్నమెంటు బాండ్లు 1932	రు 98-13-0	నుండి 100-12-0
6% ఇండియా గవర్నమెంటు 1933-36 బాండ్లు	రు 99-6-0	నుండి 100-14 0
6½% గవర్నమెంటు ట్రెజరీబాండ్లు 1935	రు 101-4-0	నుండి 102-12-0
5% మైసూరుసంస్థానపు 1955 ఋణపత్రములు	రు 95 0-0	నుండి 98-0 0
5½% మైసూరు ప్రభుత్వ 1938 ఋణము	రు 100 8-0	నుండి 101-12-0
6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 106-8-0	నుండి 107-8-0

ప్రభుత్వ 1941-51 ఋణపత్రములు 4½% 109-0-0 నుండి 110-0-0

చెన్నపురి బజారుధరలు

1932 నం॥ ఏప్రిల్ నెల 2-వ తేది శనివారము

ధాన్యములు		
బియ్యము బస్తాలు		
కనుము లెనాలిని ప 43 క	రు 7 4 0	7 8 0
నెల్లూరిని ప 42	రు 9 0 0	9 4 0
ఢిల్లీ పాతవి ప 43	రు	9 8 0
రాసులు 164 బస్తా 1-కి ప 65	రు 6 4 0	
నవ్వులు 175 ,,		16 0 0
ధాన్యము పప్పులు		
కందులు బి॥ 1 కి ర 205	రు	9 4 0
సెనగలు డిటో	రు 7 4 0	8 0 0
పెసలు డిటో	రు 9 4 0	9 8 0
మినుములు డిటో	రు 12 0 0	13 0 0
ఉలవలు డిటో 195	రు 7 0 0	6 12 0
సెనగపట్టు బస్తా 108		రు 2 0 0
నూనెవస్తువులు		
ఆముదము బా 1-కి	రు 85 0 0	85 0 0
నువ్వులనూనె బా 1-కి	రు	110 0 0
నెయ్యి మణుగు 1-కి	రు 20 0 0	24 0 0
టెంకాయ నూనె	రు	100 0 0
టెంకాయలు నెయ్యి		రు 45 మె 70
,, నిలోను ,,		రు 100 0 5
చిల్లర వస్తువులు		
చాకు మిరపకాయ బా 1-కి		61 4 0
కూరమిరపకాయ ,,	40 0 0	50 0 0
మిరియాలు మ 1-కి	రు 11 0 0	12 0 0
ఆవాలు బా 1-కి		రు 88 0 0
కొత్తకొత్తిమీర బా 1-కి		రు 49 0 0
డిటో పాతది		రు 88 8 0
మిరపకాయలు (గుంటూరు)		
కొత్తది బా 1-కి		రు 65 0 0
డిటో పాతది		రు 52 0 0
ధనియాలు ,, బా 1-కి	రు	38 8 0
వెల్లుల్లి బా 1-కి	రు 28 0 0	31 8 0
ఆస్కాచక్కెర బి॥ 1-కి		రు 28 0 9
లాటు		రు
జాటుచక్కెర బా॥ 1-కి	రు	40 0 0
చింతపండు బా 1-కి	రు 35 0 0	24 8 0
చింతపండు కొత్తది	రు 28 0 0	33 8 0
ఇనుము		
పట్టాకారం బా 1-కి		రు 26 8 0
చదరం ,,		
రఫుండు స్క్వాయర్		
పాతిక పొతికపొడవు		రు 22 0 0
పాతిక పరక		
నూలు		
నెం 20½ సింగం		రు 5 14 0
నెం 20 తెన్నీ సింగపు యార్నె		5 13 0
నెం 6 ,, కటారి		3 0 0
నెం 8½ ,,		3 12 0
నెం 10½ ,,		4 0 0
నెం 14½ ,,		5 0 0
నెం 40 రాటి		7 8 0
నెం 4 చెన్నీ మసీదు		3 10 0
నెం 20½ జుమ్మరు		5 9 0
నెం 40 జుమ్మరు		7 8 0
సోలాపూర్ నెం 24		6 4 0
,, నెం 12½		4 14 0
,, నెం 6½		3 10 0
,, నెం 22		6 2 0
,, నెం 40		7 12 0
రెండు జడలు నెం 20		5 8 0
,, నెం 24½		6 0 0
,, నెం 40		7 6 0

మైసూరు కాఫీమార్కెట్టు

(సర్కీయవిలేఖరి)

బెంగుళూరు, ఏప్రిల్ 1:—

ప్రస్తుతవారము ధరలు స్థిమితముగానున్నవని, ఒకప్లాంటర్ బ్రోకరు తెలుపగోరుచున్నారు. కాని, పాశ్చాత్యమార్కెట్టులో మైసూరు కాఫీ గింజలకు డిమాండు లేనట్లు తెలియుచున్నది. గత వారము లండన్ నగరములో మొత్తము 185 బ్యాగులు అమ్మబడినవి. మైసూరు గింజలలో తయారైన కాఫీకి వర్ణభేదమున్నదని, నేటివిపోర్టు సూచించుచున్నది. మార్కెట్టు ధరలు స్థిమితముగానూ, తగ్గుగానూ రోజురోజుకు, ఒక అణా చొప్పున భేదము గల్గించుచున్నది. కొడగు కాఫీ ప్లాంటరొకరు తమ గింజలకు 64 రూపాయలు కావలెనని చెప్పుచున్నారు. ఒక్కమంగళూరు, మూడిగెరె, మెంగళూరు పరిసరములో పాశ్చాత్య ప్లాంటర్లు తమ కాఫీని ఇంగ్లాండుకు ఎగుమతి చేసిరి. నేటివ్ ప్లాంటరు తమ గింజలను, యింకనూ అమ్మలేదు. పారిస్ నగరములో యిదివరకు హోటళ్లే యజమానులు, మైసూరు గింజలను కొనుచున్నారుగాని ప్రస్తుతసంవత్సరము కాఫీలో రుచి లేనందున డిమాండులను నిరాకరించి జావా కాఫీ గింజలను కొనిరి. ఇటీవల మార్కెట్టుకు గొప్ప నష్టము చేకూరినది.

ధరలు

"ఎ"రకము, (ప్లాంటేషను) రు 63-0-0

"బి"రకము(,, ,,) రు 58-0-0 రు 59-0-0

"సి"రకము (నేటివ్) రు 55-0 0 రు 56 0-0

పిబి మొదటి(గ్రేడు)రు 82-14-0 రు 83-0-0

పెరెయడలు(రెండవరకము)రు 58-12-0.

బెంగుళూరు మార్కెటు

బెంగుళూరు, ఏప్రిల్ 1:—

సెక్యూరిటీలు

ఇండియా గవర్నమెంటు సెక్యూరిటీలు

నూటికి	పన్నువేయబడు పంట॥లు	రేటు
8½%		61-6-0
4%	1931/36	90-4-0
4%	1934/37	89-0-0
4%	1960/70	69-12-0
4½%	1934	96-0-0
4½%	1955/60	77-12-0
5%	1929/47	88-14-0
5%	1935	97-0-0
5%	1939/44	88-12-0
6%	1933/36	99-0-0
6½%	1935	101-6-0
పన్నువేయబడనివి		
5%	1933	99-14-0
5%	1945/55	98-4-0
6%	1932	100-4-0

మైసూరుగవర్నమెంటు సెక్యూరిటీలు

నూటికి	సంవత్సరములు	రేటు
5½%	(1929/44) పన్నువేయబడునవి.	98-12-0
పన్నువేయబడనివి		
6½% ,,	1941/51	109-14-0
6¼% ,,	1940	106-14-0
5½% ,,	1938	101-0-0
5% ,,	1955	95-12-0

డిబెంచర్లు

ఋణములు—	
కోలార్	83-0-0
షిమోగా	84-8-0
చిటల్ డ్రుగ్	81-8-0
మైసూర్	103-0-0
బ్యాంక్ ఆఫ్ మైసూరు లిమిటెడ్	171-0-0
బెంగ్లూరు బ్యాంకు లిమిటెడ్	10-2-0
ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	240-0-0
బ్యాంకు ఆఫ్ ఇండియా	81-0-0

వాటాలప్రకటనము

మిల్లులు	
బెంగుళూరు పులెక్ కాటన్ అండ్ సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్-వారిమేర్లు చెల్లించినవి రు 100.	
ఆర్డినరిమేర్లు	75-0-0
డిటో 6% ప్రిఫరెన్సు	77-0-0
బకింగుహాం కర్నాటక్ కంపెనీ లిమిటెడ్ వారిమేర్లు ఆర్డినరి మేర్లు రు 100 చెల్లించినవి	141-0-0
డిటో 7½% ప్రిఫరెన్సు రు 100లు చెల్లించినవి	108-0-0
గోకక్ మిల్స్ లిమిటెడ్ డిటో	112-0-0
కెయిజర్ హింద్ పులెక్, కాటన్ అండ్ సిల్క్ మిల్స్ లిమిటెడ్ వారి యఫ్. వి. రు 2/8 మేర్లు రు 2/8 లు చెల్లించినవి	1-2-0
శ్రీ కృష్ణరాజేంద్రమిల్స్ లిమిటెడ్ వారి యఫ్. వి. రు 25 లు మేర్లు 25	6 0 0
మినర్వా మిల్స్ లిమిటెడ్ వారి యఫ్. వి. రు 100 మేర్లు. రు 100	42-0-0
మహారాజా 50/- చెల్లించినవి	27 0-0
మిశ్రమములు	
బెంగ్లూరు బిజ్ బలాపూర్ లైట్ రైల్వే కంపెనీ లిమిటెడ్ వారి మేర్లు రు 25 చెల్లించినవి	12-8-0
బెంగుళూరు ప్రింటింగ్, పబ్లిషింగ్ కంపెనీ రు 100 లు చెల్లించినవి	94-0-0
బార్టన్ సన్ కంపెనీ లిమిటెడ్ రు 10 లు చెల్లించినవి	8-0-0
బార్టన్ కంపెనీవారి 7½% ప్రిఫరెన్సు రు 10 లు చెల్లించినవి	7-0-0
తాతా-హైడ్రో ఆర్డినరి రు 100 లు	116-0-0
డిటో 7% ప్రిఫర్డు రు 100 లు	105-0-0
తాతా ఇనుము, ఉక్కుకంపెనీ లిమిటెడ్ వారి ఆర్డినరి రు 75 లు చెల్లించినవి	25-0-0
డిటోవారి డిఫర్డు రు 30 లు చెల్లించినవి	26-0-0
డిటోవారి 6% మొదటి ప్రిఫరెన్సు రు 150 లు చెల్లించినవి	108-0-0
డిటోవారి 7½% 2-వ ప్రిఫరెన్సు రు 100 లు చెల్లించినవి	46-0-0
యూనైటెడ్ బ్రీవరీస్ లిమిటెడ్ వారి మేర్లు ఆర్డినరి మేర్లు రు 75 లు పూర్తిగ చెల్లించినవి	102-0-0
డిటోవారి 6% ప్రిఫరెన్సు రు 100 లు చెల్లించినవి	77-0-0
స్పిన్నర్లు కంపెనీ	73 0-0

కోలార్ బంగారు గనులు

	పా.షి.పె.
బాలఘట్ గనులు లిమిటెడ్ ఆర్డినరి షి 10 లు	0-5-9
డిటోవారి 10% ప్రిఫరెన్సు షి 10 లు	0 8-8
ఛాంపియన్ రీఫ్ జి. యం. ఇండియా లిమిటెడ్ వారి మేర్లు షి 10 లు చెల్లించినవి	0-7-9
మైసూర్ గోల్డుమైనింగ్ లిమిటెడ్ వారిమేర్లు షి. 10 లు చెల్లించినవి.	0-6-11
నందిదుర్గ్ మైన్స్ లిమిటెడ్ వారిమేర్లు షి. 10 లు చెల్లించినవి	0-17-0
ఊర్గామ్ జి. యం. కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ఆర్డినరి మేర్లు షి. 10 లు చెల్లించినవి	0-3-0
డిటోవారి 10% ప్రిఫరెన్సు షి-10 లు చెల్లించినవి.	0 4-11

బొంబాయి మార్కెటు

(అస్సోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఏప్రిల్ 1:

మార్చినెల ఆఖరుదినమగుటచే యీనాడు నగర పువాటాల వ్యాపారము చక్కగానుండెను. మిల్లుల వాటాలు, మిశ్రమములవాటాలు తగ్గుధరలమీద ఘుమలిడెను. మిశ్రమములలో తాతాఉక్కు వాటాలకు మాత్రము కొంచెము గిరాకీ యేర్పడెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడగానుండెను.

మారకము

తంతిద్వారా రు 1-కి	షి. 1-6-1/16
నండి	షి 1-6-3/32
మూడునెలల దర్శనము (అప్పు)	షి 1-6-9/32
మూడునెలల దర్శనము (వాయిదా)	
తంతి ద్వారా	షి 1-5-19/32

ఎన్నుటకైనా హోజరు 5½% వడ్డీ.

గవర్నమెంటు సెక్యూరిటీలు	
3½% గవర్నమెంటు బేండరు	61-4-0
4% 1931-36 మార్చుదలఋణపత్రములు	91-4-0
4½% 1955/60 ఋణములు	78-6-0
5% యుద్ధఋణపత్రములు 1929/47	88-14-0
6% 1933/36 బాండ్లు	100-2-0
6% 1922 బాండ్లు	100-9 0
6½% 1935 బొంబాయి అభివృద్ధి ఋణము 1935	103-4-0
6½% ట్రెజరీ బాండ్లు 1935	102 0-0
మిల్లుల వాటాలు	
అహమ్మదాబాదు అడ్వాన్సు	రు. 272-8-0
బొంబాయి కలంకారి	669-6-0
క్రీసెంటు	51-4 0
సెంచరీ	203-2-0
సెంట్రల్ ఇండియా	262-8-0
పదనీ	93-12-0
ఫజల్ బాయి	297-8-0
ఇండియన్ స్టీలింగ్	133-4-0
ఇండోర్ మాల్వా	333-12-0
పానస్వ	276-4-0
స్వదేశీ మిల్లు	197-8 0
సోలాపూర్	1575-0-0
కొహినూర్	128-12-0
మిశ్రమములు	
అల్ కాక్	111-4-0
బొంబాయి, బర్మా పాతది	317-8-0
,, కొత్తది	115-0-0
ట్రాం	109-2-0
స్టీం	130-0-0
ఇండియన్ సిమెంటు	182-8-0
కాత్మి (ఆర్డి)	148-2-0
,, (డిఫర్డు)	600-0-0
తాతా స్టీల్ మిల్సు (ఆర్డి)	21-12-0
,, (డిఫర్డు)	260-0-0
,, హైడ్రో	118-2-0
,, పవర్	448-12-0
అంధ్ర (ఆర్డినరీ)	797-8-0
బ్యాంకులు	
ఇంపీరియల్ బ్యాంకు కొత్తగను చెల్లింపబడినవి	987-8-0
కొంత చెల్లించినవి	289 6-0
ఇండియా	85-8-0
సెంట్రల్	15-0-0
రైల్వేలు	
అహమ్మదాబాదు ప్రాంట్	630 0-0
తపతివాటి	589-12-0

కలకత్తా మార్కెటు

కలకత్తా, ఏప్రిల్ 1:—

నారమరల వాటాలు నిలకడ ధరలలో మొదలిడెను. జ్యూటనుల వాటాలలో కొలది వ్యాపారము మాత్రమే జరిగెను. తేయాకు వాటాలు తగ్గు ధరలలో నిలకడగానుండెను. వ్యాపారముకూడ కొలది మాత్రమే జరిగెను. మిశ్రమములలో పంచదార వాటాలు మాత్రము కొంచెము స్థిమితముగానుండెను, సెక్యూరిటీలు నిలకడగానుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

3½% పేపర్	61-0 0
5% బాండ్లు 1934	96-8-0
4% ఋణములు 1939/44	90-14 0
డిటో 1945/55	98-13-0
5% బాండ్లు 1933	100-1-0
డిటో 1935	97-4-0
బ్యాంకులు	
ఇంపీరియల్ బ్యాంక్ కాంటీ	237-8-0
జ్యూట్గనులవాటాలు	
బాన్స్కిలోపూర్	6-0-0
బ్రుర్హూర్	10-4-0
ఖాస్ఖైర్యా	22 4 0
రాణిగంజ్	30-0-0
నారమరలవాటాలు	
బెయిట్	191-0-0
కైవ్	20-6 0
యంపైర్	30-4-0
హౌరా	38-6-0
హంపండ్ ఆర్డినరి	19-4-0
కమర్హాత్తి	339-4-0
నేమనన్	17-12-0
ప్రెసిడెన్సీ	4-11-0
రిలైయన్స్	56-14-0
మిశ్రమములు	
బెంగాల్ కెమికల్ ప్రిఫర్డు	10-15-0
బెంగాల్ పెలిఫోస్ ఆర్డినరి	9-8-0
ఇండియన్ యినుము, ఉక్కు	3-12-0
బి. ఐ. కార్పొరేషన్ ఆర్డినరి	47-4-0
పంచదార వాటాలు	
కరూ అండ్ కో	13-4-0
కాన్పూరు	23-4-0
న్యూసేవాన్	13-13-0
సమిస్తిపూర్	14-12-0
తేయాకువాటాలు	
డిమారుని	148-0-0
కిల్ కాట్	51-0-0
డిబెంచర్లు	
4% కలకత్తా పోర్ట్ ట్రస్టు 1908/38	86 0-0
4% డిటో 1911/41	80-12-0
4% డిటో 1906/36	89-4 0

గుంటూరు బజారుధరలు

(ప్రత్యేకవిలేఖరి)

1-4 32

బియ్యము బస్తా 1 కి పా 246 చొ॥ మొదలు వరకు	రు.అ.పై.	రు.అ.పై.
రామసాగరాలు	12 0 0	12 4 0
,, కొత్తవి		
కనుములు 1 నెం	10 8 0	10 10 0
డిటో కొత్తది	9 12 0	9 13 0
మొలకొలుకులు	15 0 0	
డిటో కొత్తది		
ఢిల్లీ భోగాలు	14 12 0	15 0 0
డిటో కొత్తది	13 8 0	13 12 0
దడ్డు బస్తా 1 కి 174 పా. సంచిలో సమా		
అట్రగడాలు	5 0 0	6 2 0
డిటో కొత్తది	4 14 0	4 15 0
సన్నాలు	6 10 0	6 12 0
డిటో కొత్తది	5 10 0	5 12 0
కనుములు పాతవి	5 0 0	5 1 0
డిటో కొత్తది	4 12 0	4 13 0
పెండలొలుకులు	6 8 0	6 9 0
డిటో కొత్తది	5 4 0	5 8 0
తేయాకుసెనగకాయలు మ 1 కి	1 4 0	1 6 0
తేయాకుసెనగపప్పు బస్తా 1-కి 177 పా చొ॥ (రెడి) స్పెషల్ రేటు		
డిటో (మే అడ్వాన్సు)		
డిటో (ఏప్రిల్ వాయిదా)		13 12 0
తేయాకుసెనగ పిండి		
పు 1-కి 500 పా చొ॥		12 12 0
పుడ్డిపిండి		9 0 0
డిటో నూనె మ 1-కి (రెడి)	8 13 0	8 14 0
డిటో (ఏప్రిలు వాయిదా)		8 14 0
డిటో (మే వాయిదా)		4 2 0
ప్రత్తి ఎర్రనిది		
పు 1-కి మ॥ 20 చొ		36 0 0
డిటో తెల్లనిది ,,		35 0 0
ప్రత్తి నింబలు క్రొత్తవి	15 0 0	16 0 0
,, జీనుదూది		102 0 0
పొగాకు నాటుది పు 1 కి		
కొత్తది తెలుపు	80 0 0	
,, ఎరుపు	60 0 0	80 0 0
డిటో బర్జినీ (కంపెనీది)		
డిటో కొత్తది		40 0 0
గోనుగార పు 1 కి	88 0 0	85 0 0
కొత్త మిర్చి మ 1-కి	2 12 0	3 9 0
కెయ్యి మ 1 కి	12 12 0	12 14 0
ఆముదము మ 1 కి	8 12 0	
కెల్లము మలుసు 1-కి	1 9 0	1 11 0
కనుపు మ 1-కి కొత్తది	1 15 0	
గుంటూరు మిల్ గోతాలు 100 కి		
40 × 28	26 0 0	
డిటో కెల్లిమట్ల	లేవు.	
అవిశాలు రు 1-0-6 కి	మా. పి.	మా. పి.
కందులు కొత్తది	6 0	6 4
పెసలు (పల్లపి)	5 0	5 2
పప్పుపెసలు	5 8	
మినుములు	4 4	4 8
అలసందలు	6 0	
కొరలు దేశవాళి	5 4	
ధనియాలు	7 8	9 0
ఉలవలు	5 8	5 12
తెల్లజొన్నలు	6 0	6 12
పప్పుజొన్నలు	5 12	6 8
డిటో స్టైజానువి		
సజ్జలు	6 8	
గోధుమలు	4 6	

నిమ్నజాతుల ప్రాతినిధ్యము లోథియనుకమిటీ విచారణ

యం. సి. రాజాగారి సాక్ష్యము

అంబేద్కరుగారితో వివాదము

ఢిల్లీ, మార్చి 30:—

రాబోవు రాజ్యాంగవిధానమునందు భారతీయుల వోటింగు హక్కులను నిర్ణయించుటకై కొండుసేబిలుసభా కర్యవసానముగా నియమింపబడిన లోథియను విచారణసంఘమువారు ఢిల్లీలో కొందరు ప్రముఖుల సాక్ష్యజాబ్జాలములను గైకొనుచున్నారు.

నిమ్నజాతులకు శాసనసభలో నెట్టి ప్రాతినిధ్య మొసంగదగును అనునిషయమై యం. సి. రాజాగారి సాక్ష్యము గైకొనబడెను. మద్రాసులోని నిమ్నజాతులసంఘమునకు యం.సి. రాజాగారు అధ్యక్షులు. వీరు అసెంబ్లీ సభ్యులు. యం. సి. రాజాగారిట్లు చెప్పిరి:—

కులస్పర్ధలతో కూడిన మా మద్రాసు రాజధానిలో కూడ నిమ్నజాతులయెడ అగ్రకులముల వారికి నూతన ఆపరణభావము లేర్పడుచున్నవి. కాబట్టి అగ్రకులములకు జెందిన యితరహిందువులతో కలిపి నిమ్నజాతులకు గూడ సమష్టినియోజకవర్గముల నేర్పాటు చేయవలయు ననియు నిమ్నజాతుల జనాభా సంఖ్యనుబట్టి కొన్ని సభ్యత్వస్థానములను ప్రత్యేకించినచో చాలు ననియు నేను కోరుచున్నాను.

ఈరీతిగా యం. సి. రాజాగారు చెప్పినతోడనే అంబేద్కరుగారికి కొంత మనస్సు కలవరమయ్యెను. లోథియనుకమిటీ మెంబర్లలో అంబేద్కరుగారొక సభ్యులు. నాగపూరు శాసనసభలో నిమ్నజాతుల ప్రతినిధియైయున్న గవాయిగారుకూడ యం. సి. రాజాగారి పక్షమునే అవలంబించిరి. అంబేద్కరుగా రెట్లైనను తమ ప్రశ్నలవల్ల గవాయిగారి సాక్ష్యమును తారుమారు చేయవలయునని యెంచి ప్రత్యుత్తరమూచకమైన ప్రశ్నపరంపరలను అడిగిరి. కాని, గవాయిగారు డేరామేషవలె అంబేద్కరుగారి కుయుక్తులకు లొంగలేదు.

యం. సి. రాజాగారినికూడ పెడత్రోవల బట్టించవలయునని యెంచి అంబేద్కరుగారు చిక్కుల బెట్టుచు ప్రశ్నలను పెక్కింటిని అడిగిరి.

ప్రశ్న:—నిమ్నజాతులనగా నెవరు?

యం. సి. రాజాగారు:—

గ్రామములోని బావుల వద్దకును, రాజమార్గములలోనికిని ఎవరినైతే ఇతర హిందువులు రానీయక నిషేధించుచున్నారో వారే నిమ్నజాతులు.

ప్రశ్న:—ఇతర హిందువులకు నూతనాదరణ భావ ముదయించిన దనుటకు మీకు ఆధారమేమిటి?

యం. సి. రాజాగారు:—హిందువుల ఫలహార మందిరములలోనికి నిమ్నజాతులవారిని రానిచ్చుచున్నారు. నిమ్నజాతుల సభయొక్క వర్కింగు కమిటీ మెంబర్లుగా నున్న రావుబహదూరు శ్రీనివాసనుగారింట జరిగిన వివాహమునకు బ్రాహ్మణపురోహితుడే మంత్రతంత్రము నంతను జరిపించెను.

యం. సి. రాజాగారిట్లు చెప్పిరి:

వోటింగు హక్కును కలిగియుండుటకు కొంత అర్హతా ప్రమాణమును నిర్ణయించుటలో సదరు అర్హతా ప్రమాణమును హెచ్చుగా నిర్ణయించక తక్కువ అర్హతలుగలవారికి కూడ వోటింగు హక్కు నొసంగుటకు నిర్ణయించేయెడల నిమ్నజాతులలో చాలమందికి వోటింగు హక్కు లభింపగలదు. నేను నిమ్నజాతుల సంఘమునకు అధ్యక్షుడను మా సంఘము 1925 సంవత్సరములో ప్రారంభింపబడెను. మా సంఘములో 40 వేల మంది మెంబర్లు కలరు. మా సంఘములో చాల మంది చందాలను కూడ చెల్లింపజాలరు. వోటింగు హక్కులను గూర్చి నిర్ణయించవలసిన ముఖ్య ప్రశ్నావళిని ఈలోథియను కమిటీవారు తయారు చేసియుండినందున సదరు ప్రశ్నావళిని గూర్చి మా నిమ్నజాతుల సంఘముయొక్క వర్కింగు కమిటీవారు ఫిబ్రవరి 21, 22 వ తేదీలయందు చర్చించి యుండిరి. ఈ రెండు మీటింగులయందును సమష్టినియోజకవర్గముసే కొలది ప్రత్యేక సభ్యత్వస్థానములతో ఏర్పాటు చేయవలె నని తీర్మానించిరి.

రామస్వామి ముదలియారుగారి ప్రశ్న:—తాలూకాబోర్డులు మున్సిపు స్థానికసంఘముల ఎన్నికలయందు సమష్టినియోజక పత్రికల ననుసరించి మీరు కోరినప్రతినిధులే ఎన్నుకొనబడి రని మీరు చెప్పగలరా?

ఎం. సి. రాజాగారు:— మాకు ప్రత్యేకింపబడిన స్థానములను మేము ఆక్రమించుకొనుటయే గాక మాప్రతినిధులని చెప్పుకొనదగిన మెంబర్లను మరికొందరిని ఎన్నుకొంటిమి.

ముదలియారుగారు:—నిమ్నజాతుల జనసామాన్యమంతయు మీరు సూచించిన నియోజకవర్గతులను అంగీకరించెదరా?

అధ్యక్షుడు:—ఈసభలో అడుగదగిన ప్రశ్న కాదు.

చింతామణిగారు:—నిమ్నజాతులపు విద్యాసంస్కారము లేక వెనుకబడియున్నారుకదా! వారియొక్క జనసంఖ్య ప్రమాణముబట్టి విరివిగా వారికొరకు ప్రత్యేక స్థానములను నిర్ణయించేయెడల, సదరుస్థానముల ఎన్నికలకిని, సభ్యులను నిమ్నజాతులవా రిపుడున్నుకొనగలరా?

ఎం. సి. రాజాగారు:—పట్టభద్రులైనవారు నిమ్నజాతులలో చాలామంది లేకున్నను సామాన్యవ్యవహారజ్ఞానము ప్రపంచజ్ఞానముకలిగి శాసనసభలో జరిగెడు వాదప్రతివాదములను అర్థము చేసికొనకలిగిన సమర్థులు ఎన్నుకొనబడగలరు.

అంతట అంబేద్కరుగారు రాజాగారికిని మూంజిగారికిని జరిగిన ఒడంబడికను ఖండించుచు నిమ్నజాతుల యువజనసంఘము పంపిన తంతివార్తను చదివిరి.

ఎ. సి. రాజాగారు:—ఈ తంతివార్త కేవలము కృత్రిమము. ఆయువజన సంఘమునకు నేను ప్రధానకార్యదర్శిని. నే నిచ్చట ఢిల్లీలోనుండగా సదరు యువజనసంఘసమావేశము జరిగియుండజాలదు. ఇంకొకకార్యదర్శి యిప్పు డామపత్రిలో నున్నాడు. అంతట అంబేద్కరుగారు తమకు ఆంతరంగికముగా వ్రాయబడిన ఉత్తరమును సభవారికి జూపించిరి.

చింతామణిగారట్టి ఉత్తరమును గూర్చి సభలో చర్చించుటకు వీలు లేదని యు లోథియను కమిటీవారి యెదుట అధికారపూర్వకముగా దాఖలు చేయబడిన కాగితముల గూర్చియే చర్చించుటకు వీలు కలదనియు ఆక్షేపించిరి.

అంతట కమిటీ అధ్యక్షుడు లేచి చింతామణిగారి ఆక్షేపణ సమ్యమైనదనియు, కాని యితర కాగితము లెవ్వియు సభవారిచే చర్చింపబడుటకు అవర్హములనియెడి నిషేధము లెవ్వియు లేవనియు, సందర్భావసరముల బట్టి ఆయా కాగితములను గూర్చి చర్చింపవచ్చుననియు చెప్పిరి.

ఎం. సి. రాజాగారు ఇటువంటి ఆంతరంగిక ఉత్తరములు నేనుకూడా కోరినన్ని మీ యెదుట దాఖలు చేయగలను.

అంబేద్కరుగారు:—మీ నిమ్నజాతుల సంఘముయొక్క వర్కింగుకమిటీ మెంబర్ల పేర్లను మీరు చెప్పగలరా?

ఎం. సి. రాజాగారు:—పేర్ల నన్నిటిని ఇప్పుడు చెప్పజాలను. కాని మీకు కావలసిన యెడల వ్రాసి పంపెదను.

అంబేద్కరుగారికిని, ఎం. సి. రాజాగారికిని వాదప్రతివాదము జరిగెను. ఒక సందర్భములో అవును, కాదు అని ఒక్క మాటలో జవాబు చెప్పవలెనని రాజాగారిని ఒత్తిడిచేసిరి. ఎం. సి. రాజాగారు అంతట చీకాకుపడి అయ్యా! నేనిచ్చట నాభిప్రాయములను, నాయొక్క సలహాలను చెప్పుటకై వచ్చితినికాని, మూడవక్లాసు మేజస్ట్రీటుయెదుట సాక్ష్యమిచ్చెడి ముద్దాయిసలె నేనిచ్చట నిలవబడలేదు.

అంబేద్కరుగారు:—మీ నిమ్నజాతులసంఘమువారు మెంబర్ల వద్దనుండి చందాలను వసూలు చేసెదరా?

రాజాగారు:—మాసంఘసభ్యులు పేదవారగుటచే చందాలనీయరు.

చింతామణిగారు:—ఈ కమిటీవారి యెదుట నిమ్నజాతుల ప్రతినిధులగు మీరు చెప్పవలసిన విషయములు ఏరీతిగా నుండవలయునో సమూనా వ్రాసి అంబేద్కరుగారు మీకందరికిని ఉత్తరములనంపిన మాట నిజమేనా?

ఎం. సి. రాజాగారు:—అంబేద్కరు గారు వ్రాసిన ఉత్తరముయొక్క ప్రతులను నేనీసభలో అందరికిని సమర్పించితిని.

అంబేద్కరుగారు లేచి ఆ ఉత్తరములో వ్రాసిన విషయములన్నియు నా స్వకీయాభిప్రాయములేగాని, ఆఅభిప్రాయము లన్నిటిని అందరు శిరసావహించాలని నా ఉద్దేశముకాదు.

గవాయిగారు:—అవును. అమాట నిజమే.

అర్. శ్రీనివాసనుగారిట్లు వ్రాయుచున్నారు.

లోథియన్ కమిటీవారి ఎదుట ఎం. సి. రాజాగారు సాక్ష్యమిచ్చుచూ నాకుమారుని వివాహసందర్భమున బ్రాహ్మణ పౌరోహిత్యము జరిగెనని నుడివిరి. ఇది యథార్థముకాదు. మాకులస్థులే ఒకరు మంత్రతంత్రములను జరిపిరి. (అ. ప్రె.)

మూంజీ—రాజా ఒడంబడిక

గుజరాతు తోడ్పాటు

ఢిల్లీ, మార్చి 31:—

రావు బహదూర్ ఎం. సి. రాజాగారికి బొంబాయి నుండి మహియువంపి సమాజము (గుజరాతుశాఖ) వారు రాజా-డా॥ మూంజీ ఒడంబడికను బలపరచుచున్నట్లు తంతివార్తపంపెను. సమాజము అధ్యక్షుడగు జె. ఎస్. కాసుగారు తంతివార్త పంపిరి. (అ. ప్రె.)



మానవకతమైన అవయవములు, ఆర్థోపెడిక్ చికిత్సలు నడుమునకుఒఱుకు బీజముల కుపయోగించు పెట్టులు, ట్రస్సులు, వికలాంగులకగత్యమైన ఫర్నిచరు వగైరాలు నిపుణులైనవారి విచారణ క్రింద తయారు చేయబడుచున్నవి.

N. POWELL & CO., BOMBYA. 4.

సైనిక వ్యయకర్తనము

వ్యయకర్తనవిచారణసంఘనివేదిక

ఢిల్లీ, మార్చి 30:—

సైనికవ్యయమును తగ్గించుటకు గల సాధకబాధకములను అవకాశములను గూర్చి పరిశీలించి నిర్ణయించుటకై ఒక వ్యయకర్తనసంఘము నియమింపబడెను. ఆ కమిటీవారు తమ నివేదికను తయారుచేసిరి.

ఈ సైనిక వ్యయ విషయములలో సైనిక వ్యవహార ప్రావీణ్యము గల వారు ప్రత్యేకముగా పరిశీలించి వ్యయమును ఏ యే రీతిగా తగ్గింపనగునో నిర్ణయించవలయు నని సదరు కమిటీవారు సూచించిరి.

ఈ కమిటీవారు సూచించిన వ్యయకర్తనమార్గములను ఈసరకే సైనికాధికారులు కొన్నింటిని అవలంబించిరి

ఈ నివేదికను కమిటీమెంబర్లు అందరును ఏకగ్రీవముగా తయారుచేసిరి. ఈ కమిటీమెంబర్లగు రామస్వామిమొదలియారుగారును, పర్దాతయుబెహాయిగారును, యాకూబుగారును హాగాతేనవాబుగారును బెంథాలుగారును, యఫ్. సి. బొవ్వైసెనుగారును సంతకములు చేసిరి.

సైనిక ఖజానా వ్యవహారశాఖయొక్క సిబ్బంది వగైరా ఖర్చు 1931-32 సంవత్సరములో రు 6,96,000. కాని యిప్పుడు సూచింపబడిన వ్యయకర్తన మార్గములను బట్టి సదరు ఖర్చు రు 5,83,200 ఉండగలదు.

సైన్యమునకు కావలసిన ఆయుధ సామగ్రి మందుగుండు సామానులు దుస్తులు వగైరా పటాలపు సరకు సామగ్రియంతయును సుమారు రూ॥ 11,73,00,000 లు కలదు. దీనిని రు 9,44,80,000 లకు తగ్గించవచ్చు నని కమిటీవారు సూచించిరి.

సైనికసామగ్రి నిల్వయుంచెడి ఉగ్రాణములను తనిఖీ చేయుటకు కొందరు ఇనస్పెక్టరులు కలరు. యీ తనిఖీ సిబ్బందిలో బ్రిటిష్ ఆఫీసర్లు చాలమంది కలరు. వీరి జీతములు చాల హెచ్చుగా నున్నవి. ఆ పదవులయందే భారతీయులం నియమింపబడినచో తక్కువ జీతములకు పనిచేయుగలరు. 25 గురు మిలిటరీ ఆఫీసర్లు పైజెప్పిన తనిఖీదార్లుగా హెచ్చుజీతములను పని చేయుచున్నారు. వీరికి ఒక్కొక్కరికి నెలకి రు 1,400/లు జీతము. కాని సివిలియను ఉద్యోగులే ఆ పదవులకు నియమింపబడే యెడల నెల 1 కి రు 900/లకు మాత్రమే పనిచేయుచున్నారు. కనుక సివిలియను ఉద్యోగులనే పై జెప్పిన మిలిటరీ ఆఫీసర్లకు బదులుగా తక్కువజీతములకు ఏర్పాటుచేసేయెడల చాలవరకు యీతనిఖీదార్ల సిబ్బందిఖర్చు తగ్గగలదు అని కమిటీవారు సూచించిరి.

సైనికపటాలముల తాలూకు నిర్వహణకార్యాలయములలో నున్న పరిపాలకసిబ్బందియొక్క ఖర్చు చాలవరకు తగ్గించవచ్చునని సూచించిరి.

మిలిటరీ ఇంజినీర్ల యుద్యోగములనుగూర్చి కమిటీవారు బాగుగా వ్రాసిరి.

సైనిక వ్యవహారశాఖయొక్క ప్రధానకార్యాలయములలోని ఉద్యోగీయులయొక్కయు సమస్తాలయొక్కయు సిబ్బందిఖర్చును చాలవరకు తగ్గించవచ్చునని చెప్పిరి. ఇప్పుడవున్న సమస్తాలలో పదమూడుమంది ఆంగ్లేయులును సగమూమంది భారతీయులను కలరు. ఆంగ్లేయులకు నెల 1 కి రు. 340 లు జీతము భారతీయునకు నెల 1-కి రు 180 లు జీతము ఇయ్యబడుచున్నది. కనుక సగమువరకు ఆంగ్లేయు లుండుటకంటె నాల్గవవంతు ఆంగ్లేయులు మాత్రమే సమస్తాలంగా నుండేయెడల ఖర్చు 2 లక్షలవరకును తగ్గగలదని సూచించిరి.

కాని మొత్తమునూద సైనిక వ్యవహారశాఖల విషయములో కేవలము వ్యయభారమును తగ్గించుటయే ప్రధాన విషయముగా భావించి ఆయా ఖర్చులను తగ్గింప వీలులేదు. సైనికవిషయములో రాజ్యాంగతంత్రములను రాజ్యాంగవ్యవహార రహస్యములను ముఖ్యముగా గమనించి కొన్ని ఖర్చులను తగ్గించుటకు వీలులేదు అని కమిటీసభ్యులభిప్రాయ మొసంగిరి. (అ. ప్రె.)

రేవుపనివాండ్ర సమ్మెకట్టు

గాయపడినవాడు మృతినొందుట

బొంబాయి, మార్చి 31:—

నవాబుబందరుద్దీనుగారు కస్టమ్సుశాఖ ఉద్యోగి బుధవారమునాడు క్రొత్తగ పనిలోచేరిన పనివాండ్రచే కొట్టబడినవాడు నిన్న సాయంకాలము చనిపోయెను. ఇంకొక సమ్మెదారుడు ప్రమాదావస్థయందున్నాడు. సమ్మెదారులనాయకుడు షేకు ఇమాము కార్మికకార్యాలయమునుండి క్రిందకు త్రోయబడినవాడు, కాళ్ల ఎముకలు విరిగి ప్రమాదావస్థయందున్నాడు.

కంట్రాక్టరుతో రాజీకుదురనందున సమ్మె కొనసాగించుటకే నేడుగూడ, తీర్మానించిరి. (ఫ్రీ ప్రె.)

ఆర్థరసాయనశాల,

ముక్త్యాల (కృష్ణా)

ఆయుర్వేదౌషధములకు నిలయము. మీకు ఏమందు కావలసినను, పైచిరునామాకు వ్రాసిన యెడల, నమ్మకమైన మందులు లభింపగలవు. కేటలాగు ఉచితము. 6

వేటూరి శంకరశాస్త్రి, ఎ. ఎం. ఎ. సి.

ఆయుర్వేదభూషణ, భీమవ్వర.

ఒక నమ్మకమైన సందేశము

వీర్యశక్తిని బోగొట్టుకొనిన యౌవనవంతులకు

సహజమైన యౌవనత్వము ముందుగ— వ్యాధివలనగాని, శీతోష్ణస్థితివలనగాని, లేక మనఃపూర్వకముగ గాని, పోయియుండిన-జీవితమే దుర్భరముగ నుండును. ఎవరియొక్క యౌవనశక్తి తగ్గియుండి, బలహీనమై, పుంసత్వము తగ్గెనో అట్టివారు తగ్గిన వీర్యశక్తిని మరల పొంది, యౌవనత్వమును నిర్మించగలిగి మరల జీవితమును దీర్ఘకాలము సంతోషముగ గడుపునటుల చేయును.

స్విట్జర్లండ్‌లోని బర్నీ విశ్వవిద్యాలయములోని వైద్యశాస్త్ర ఉపాధ్యాయులగు డాక్టరు ఈ. బర్గిగారికి యిట్టి కొద్దివలలో, పోగొట్టుకొనబడిన యౌవనత్వమును మరల నొసంగ గలిగిన యౌషధము తయారుచేసినందుల కెంతయో వందనీయులు, ఫైలోసన్ వాడుడు. భోజనమునకు పూర్వము దినమునకు మూడ్సారు పుచ్చుకొనుము. దీని యద్భుత గుణములు విజ్ఞుల సంతుష్టి చేయగలదు.

ఫైలోసన్ ఔషధము డాక్టరు ఈ. బర్గిగారి, స్వంతతనిఖీక్రింద తయారుగాబడినది. దీనియందు ప్రమాదకరమగు వస్తువులు, జంతుక్రొవ్వులు గూడ చేరియుండలేదు. 30 ఔ॥ లు పైబడి యౌవనమును గోల్పోయిన ప్రతివారికిని తిరిగి నూతన బలమును యుత్సాహమును కలుగజేయుటలో యసమానమైనది.

నేటి నుండియే

ఫైలోసన్ పుచ్చుకొనుటకు ప్రారంభింపుడు.

'PHYLLOSAN'

Regd.

అకాలముగ సంభవించు ముసలితనము, హృదయ బలహీనత, ఎక్కువ రక్తపోటు, తక్కువ వీర్యశక్తి, శరీరదౌర్బల్యము, మలేరియా మొదలైన వాటికుపయోగపడును. కెమిస్టులచేతను, బజార్లలోను అమ్మబడును.

డిస్ట్రిబ్యూటర్లు:

వాట్ కార్ట్ బ్రదర్సు.

బొంబాయి, కరాచీ, మద్రాసు, కలకత్తా, లాహోరు.

కార్పొరేషను రేడియోసర్వీసు

రెండవసాంవత్సరికనివేదిక

చెన్నపురి కార్పొరేషనుయొక్క రేడియో సర్వీసుయొక్క రెండవ సాంవత్సరికనివేదిక యీ క్రిందివిధమున ప్రకటింపబడినది:—

ఈసంస్థనెలకొల్పబడి నిన్నటితో (31-3-1932) రెండుసంవత్సరములు పూర్తియైనవి. రేడియో యొక్క యుపయోగము నానాటికి అధికమగుచున్నదని ప్రజలిప్పుడు గ్రహింపగలుగుచున్నారు. సామాన్య ప్రజలయందు ప్రబోధమును, మనోల్లాసమును గలిగించుటకు రేడియో యొక ముఖ్యసాధనముగా దలంపబడుచున్నది. నగరప్రముఖులకులు ఇతర స్థలములలో కూడ రేడియో నెలకొల్పబడవలెనని యాతురపడుచున్నారు. తిరువళిక్కేణి సముద్రతీరమందు నెలకొల్పబడిన రేడియో యంత్రము పలువుర నాకర్షించుచున్నది. నగరమధ్యభాగమందు నివసించుచున్నవారి యుపయోగముకొరకు తాబిస్సను పార్కులో గూడ నొక రేడియోయంత్రము నెలకొల్పబడియున్నది

రేడియో సంగీత ప్రదర్శనములు మాత్రమే కాక అనేక సామాన్య విషయములగూర్చి చిన్న యుపన్యాసములు కూడ అనేకులచే ప్రసంగింపబడుచున్నవి. ఇట్టి యుపన్యాసముల నేర్పాటుచేయుట కుపక్రమించిన రెవ॥ చాలెను డబ్ల్యు. రాన్సక్‌గారికి మే మెంతయు కృతజ్ఞులము. మేము కోరినపుడెల్లను తమ యొక్క యితరపనులనువిడిచి వెంటనే మాకు రేడియో యుపన్యాసముల నొసగినట్టి పెక్కండ్రు ప్రముఖులకును, ప్రముఖురాండ్రకును కూడ మా యొక్క వందనముల నొసగుచున్నాము.

రేడియో సంగీత విద్వాంసులు మునుపటికంటె నెక్కువ ప్రశస్తము గావింపబడినది. చెన్నపురి సంగీత పరిషత్సభవారి తోడ్పాటువల్లనే దీనిని సాధ్యపడినది. సంగీతమును వృత్తిగా నవలంబించుచున్న కొందరు గానప్రవీణులు రేడియోమీద పాడుటకిష్టపడనపుడు అట్టివారికి రేడియోసంగీతముయొక్క యుపయోగమును బోధపరిచి, రేడియోమీదపాడుటకు వారినిప్రోత్సహించుటయందు కూడ సంగీత పరిషత్సభ వారు మాకు తోడ్పడిరి.

మాయొక్క "స్టూడియో"ను దర్శించిన ప్రఖ్యాతవ్యక్తులలో ముఖ్యులైనవారు: (1) సర్ సి. వి. రామనుగారు 18-3-31 తేదిన దర్శించిరి. తాము నిలిపెట్టిన కాంతికిరణములు "రామన్ ఎఫెక్టు") గూర్చి యొక యుపన్యాస మొసగిరి. (2) లోథియను ప్రభువుగారు 5-3-32 తేదిన దర్శించిరి. "వోటింగు హక్కునకు సంబంధించిన కొన్ని సమస్యలు" గూర్చి యొక యుపన్యాస మొసగిరి.

మద్రాసు గవర్నరుగారు తమ బ్యాండు మేళము నెల కొకసారి "స్టూడియో"వద్ద బ్యాండు వాద్యమును ప్రదర్శించుటకు అనుమతి నొసగినందులకు గవర్నరుగారికి మాకృతజ్ఞతను ప్రకటించుచున్నాము.

మరియు 1. మహమ్మదు ఇబ్రహీం కంపెనీ ద్వారా 62 దక్షిణదేశ రికార్డులను మాకు బహూమాన మొసగినట్టి కలకత్తా గ్రామోఫోను కంపెనీవారికిని 2 10 దక్షిణదేశరికార్డులు నిచ్చినట్టి ఆర్టుసు కొలంబియా హజానువారికిని 3. 11 దక్షిణదేశ రికార్డులు నిచ్చినట్టి షీషియరు మ్యూజికుమార్టు ప్రొప్రైటరుగారికిని 4. ప్రతిమాసమునకును సంగీత కార్యక్రమము సుచితముగా అభివృద్ధిచినట్టి హోమటకంపెనీవారికినికూడ మాయొక్క వందనములను ప్రకటించుచున్నాము.

1932 మార్చి 31 వ తేదీతో అంత్యమైన సంవత్సరమందు కార్పొరేషను రేడియో కార్యక్రమముయొక్క వివరముల నిచ్చట పొందు పరుచుచున్నాము.

వివిధ సంగీత ప్రదర్శనములకు వినియోగింపబడిన గంటల సంఖ్య.

	1930-31	1931-32
(1) దక్షిణదేశ సంగీతము	Koll nil	Koll nil
గాత్రము	261-20	365-22
గ్రామోఫోను రికార్డులు	3-30	23- 2
యంత్రవాద్యము	40-45	50-27
ఉపన్యాసములు, కాలక్షేపములు	11- 5	6-4'
మొత్తం.	316-40	445-32

	1930-31	1931-32
(2) హిందూస్థానీసంగీతము	Koll nil	Koll nil
గాత్రము	92-0	93-33
గ్రామోఫోను రికార్డులు	26-0	35-25
యంత్రవాద్యము	30-0	0-25
మొత్తం	121-0	129-23
(3) ఆంగ్లసంగీతము		
యంత్రవాద్యసమ్మేళనము ఆర్కెస్ట్రా	36-10	29-36
గ్రామోఫోను రికార్డులు	37-15	20- 4
కన్సర్టు	10-30	18-40
ఉపన్యాసములు	5-30	7-28
మొత్తం.	139-25	70-58.

1932 జనవరినుండి ఆస్ట్రేలియేటెడు ప్రెస్సు చే సప్లయి చేయబడిన వార్తలు మొత్తముమీద 8 గంటల 38 నిముషముల కాలమువరకు బ్రాడుకాస్టు చేయబడెను.

1932 మార్చి 31తో అంతమైన సంవత్సరమందు రేడియో కార్యక్రమములో మొత్తముమీద 101 స్త్రీలును, 476 పురుషులును పాల్గొనిరి వీరిలో సంగీతవృత్తి నవలంబించుచున్నవారు 28 స్త్రీలు, 285 పురుషులు.

ఈసంవత్సరములో మొత్తముమీద 288 విధములగు దక్షిణదేశ సంగీత రాగములు ప్రదర్శింపబడెను.

ఘనసారచందిని

సెగ-అంటువ్యాధులకు, స్త్రీల కుసుమవ్యాధులకు శ్రేష్ఠమయినది. మూత్రపుంటను హరించును సీసా 1 కి రు. 1—4—0. అనుపానమునకు చందిని అత్తరు సీసా రు. 1-0-0. పోస్టేజి వేఅం. పి.సి.ఏ. అందు కో., ఆయుర్వేదసమాజం. పెరిదేపి—నెల్లూరుజిల్లా. 3

కఫహరిచూర్ణము

దగ్గు, ఉబ్బసములకు దివ్యౌషధము

డబ్బి 1-కి 0-8-0 తపాలఖర్చులు ప్రత్యేకము.

అమృతాంజనండిపో, మద్రాసు.

ఈ క్రింద తెలుపబడిన రికార్డులు:—

ది సౌత్ ఇండియన్ మ్యూసిక్ ఎంపోరియమ్,

3 బ్రాడ్వేలోను

కొలంబియా సెలూన్స్, 190 మౌంటురోడునందును దొరకును.

MAGIC NOTES TRADE MARK

Columbia

NEW SOUTH INDIAN RECORDS

ఆరవ పర్యాయము

గొప్ప సంగీతవిద్వాంసులచే నొప్పంగబడినవి

లైట్ బ్లూ లేబిల్ 10 అం. రెండుప్రక్కలు వెల 1 కి రు 4-0-0.

తమిళ — మిస్. కే. బి. సుందరాంబాళ్, కొడుమూడి.

ఎల్. బి. ఇ. 15. { పిత్తం తెళిదు — పెన్ బ్రాట్టి; వాళిపాయిండ ఒరుమాన్ — హిందూస్థాని భర్ణమెట్టు

మిస్టర్. ఎస్. జి. కిట్టప్ప మెనన్‌కోట

ఎల్. బి. ఇ. 16. { అండనక్ దరిశనమె — హిందూస్థాని అసావేరి; నాన్ ఏన్ ఏవినెన్ — పింగళి శైరవి

పర్‌పుల్ లేబిల్ 10 అం. రెండు ప్రక్కలు ఒకటికి రు 3-8.

మిస్ డి. ఆర్. ముత్తులక్ష్మి-మధుర

వి. ఈ. 35. { చంద్రకాంత మాముగ — హిందూస్థాని భర్ణమెట్టు; అక్క అవంతాన్ పైత్యకారన్ — హిందూస్థాన్ బేహాగ్

వేల్‌గ్రీన్ లేబిల్. 10 అం. రెండువైపులు ఒకటికి రు 2-12.

శ్రీమాన్ సంగీతవిద్వాన్ ఎస్. వి. సుబ్బయ్యభాగవతర్

జి. ఇ. 74 { రాగ ఆలాపన — భైరవి; వాడై తరువలర్ ఓడై — భైరవి

జఫూన్ షణ్ముగమ్, మధుర

జి. ఇ. 75 { ఎన్నడి ఎన్నడి పెణ్మణియే — మధ్యమము; నాన్ పిరందదు పెరియకుళమ్ — హంస్వనము

మిస్టర్. సెరుకలత్తూర్ శర్మ

జి. ఇ. 76 { నూదర్ పిర్‌యి కన్నియానే — రాగమాలిక; సెన్నికుళ నగర్ వాన్ — కాపీసింధు

తెలుగు — మిసెస్. గోమతి అమ్మాళ్

జి. ఇ. 77 { బంటురీతి — హంసనాథమ్; కాలహరణ — శుద్ధసావేరి

మిస్. పి. సి. మస్తాన్, మద్రాసు.

జి. ఇ. 78 { జయచంద్ర — కీరవాణి; నా ప్రాణనాథ — కాఫీ

మిస్టర్. వేంకటసుబ్బ నీలకంఠశాస్త్రి

జి. ఇ. { నీదర్శనము సజా — భైరవి; కోప మెటుల రాక — కేదారగౌళ

పర్‌పుల్ లేబిల్ 10 అం. రెండువైపులు ఒకటి రు 2-12

మిసెస్ సీతమ్మ; వారికొమార్తెలు

(వీణ, సితార్, ఫిడేలు)

తమిళ

వి. ఇ. 36 { సీతాపతి — కమాస్; ఇంగ్లీషు కీర్తన — శంకరాభరణము

వేల్‌గ్రీన్ లేబిల్ 10 అం. రెండువైపులు. ఒక్కొక్కటి రు 2-12.

మాస్టర్ గుల్ మహమ్మద్ కొచ్చిన్

జి. ఇ. 80 { తిరువరాయి పీర్ — గుల్ మహమ్మద్; ,, ,, — 1 భాగము-సారంగ; ,, ,, — 2 భాగము-సారంగ

మిస్టర్ మీర్ రహీమ్ ఆట

జి. ఇ. 81 { నహి హాయి కుచ్‌కోఫ్ — ఘజల్; జార్స్ జెమోబాపయార్ — దద్రిటుంబ్రి

రికార్డులు దొరకు స్థలములు:—

ఆర్స్ కొలంబియా హౌస్, మద్రాసు

మరి యితర అనుమతిపొందిన వ్యాపారస్థులయొద్దను దొరకును

పై రికార్డులు:

తిరుచినాపల్లి జిల్లాకు కొలంబియా రికార్డులకు

సోల్ ఏజెంట్లగు

కన్నన్స్ కొలంబియా హౌస్‌లో, దొరకును.

హైందవపరిశ్రమల ప్రోత్సహింపుడు. కేవలము హిందూ దేశములోనే తయారయినది, మరియు నవిగనున్నవి.

మీ గృహమును

కిర్‌లాస్కర్ ఉక్కుసామానులతో నింపుడు



మంచములు

కుర్చీలు

&

బెడ్‌స్టెడ్స్

ఇంకను వివరముల కీదిగువవిలాసమునకు వ్రాయుడు:—

కిర్‌లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్,

KIRLOSKAR BROTHERS, LTD., కిర్‌లాస్కర్‌వాడి,

(సతారాజిల్లా, బొంబాయి ప్రెసిడెన్సీ)

స్టాకిస్టులు :—

ఆంధ్ర ఇంజినీయరింగ్ కంపెనీ, బెజవాడ, రెడ్డి అండు కంపెనీ, తాడేపల్లి.

కిర్‌లాస్కర్ ప్రాడక్ట్సు సప్లయి కంపెనీ, 161, నరసింహాచారిరోడ్డు. బెంగుళూరు సిటీ.

యం. సి. సుందరరాజన్ అండు కో., 27 లింగచెట్టివీధి, మద్రాసు.

ఇండియన్ ఇండస్ట్రియల్ కంపెనీ, లిమిటెడ్, 86ది ఎస్ప్లనేడ్, మద్రాసు.

మానవజీవితము - భగవద్గీత

(దిట్టకవి రామకృష్ణయ్యగారు)

2

కర్మయోగము

మానవుడీ లోకమందు యేమి చేయవలయును అను ప్రశ్న విచారించవలసియున్నదను విషయము లోగడ వ్యాసమునందు తెలిపితిని. ఈ ప్రశ్నయే అర్జునుడు శ్రీ కృష్ణభగవానుని అడిగియున్నాడు. ఆ ప్రశ్నకు పరమాత్మ యిచ్చిన జవాబే గీతోపదేశము. అదియే కర్మయోగము. శ్రీ కృష్ణుడు కర్మనుచేయుటకు మాత్రమే మానవునకు అధికారము కలదనియు, ఫలము లభించుటగాని లభించకపోవుటగాని యెప్పుడును అతని అధీనము కాదనియు కనుక కర్మల క్షీణభగవు ఫలము కావలెనని అభిలాషచే కర్మ చేయకూడదనియు, కర్మలను చేయుకపోవుటయందు సయికము ఆగ్రహమును చెంద తగదనియు స్పష్టముగ చెప్పియున్నాడు.

"కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన,
మాకర్మ ఫలహేతుర్భూర్మాతే సంగోస్త్వకర్మణి.
(గీత 2.47)

కర్మ సిద్ధించినను, సిద్ధించకపోయినను "యోగస్థుడు" వై కర్మలను చేయుమని చెప్పబడినది. కర్మ సిద్ధించుట లేక నిష్ఫలమగుటయను విషయములో సమానమగు మనోవృత్తియే యోగమని స్పష్టీకరింపబడినది.

"యోగస్థుకురుకర్మాణి సంగంత్యక్త్వాధనంజయ
సిద్ధ్యసిద్ధ్యోస్సమోభూత్వా సమత్వం యోగ ఉచ్యతే

ఫలాపేక్షతో చేయబడినకర్మ నికృష్టమైనదనియు నిష్కామ కర్మయే మోక్ష ప్రాప్తికి మార్గమనియు బంధనము లేనిదనియు గీత కాంచుచున్నది. ఫలమును గోరి కర్మచేయువారు కృపణులనియు కర్మకన్న బుద్ధి శ్రేష్ఠమనియు, సామ్య బుద్ధి యుక్తుడైనవాడు యీ లోకమున పుణ్య పాపములచేత లిప్తుడనియు ఆకారణమున యోగము నాశ్రయింపుమని అర్జునునకు హితోపదేశము చేయబడినది.

"దూరేణహ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ
బుద్ధౌశరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః
బుద్ధియుక్తోజహీ హ ఉభేసుకృతదుష్కృతే
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగఃకర్మసు
[కౌశలమ్".
(గీ 2-49, 50)

సమత్వబుద్ధిచే యుక్తులైనవారు కర్మఫలమును వదలినందువలన జన్మబంధమునుండి విముక్తులై దుఃఖ విరహితమైన పదమును పొందుదురు.

"కర్మజంబుద్ధియుక్తా హిఫలంత్యక్త్వామనీషిణః
జన్మబంధ వినిర్ముక్తాః పదంగచ్ఛన్త్యనామయీ"
(గీ. 2-51)

ఎవరియొక్క ప్రయత్నములు ఫలరహితములై యున్నవో వానినే జ్ఞానాగ్నిచే దగ్ధమైన కర్మలు గల పండితుడని జ్ఞానులు చెప్పుచున్నారు.

"యస్యసర్వేసమారంభాః కామసంకల్ప వర్జితాః
జ్ఞానాగ్నిదగ్ధ కర్మాణంత మాహుఃపండితంబుధాః"
(గీ. 4-19)

కర్మఫలమునందు ఆసక్తి విడం కర్తవ్యకర్మలు తప్పక చేయువానికి పరమగతి లభించునని 8 వ అధ్యాయము 19 శ్లోకమునందు కూడగలదు.

"తస్మాదసక్తస్సతతం కార్యం కర్మ సమాచర
అసక్తోహ్యాచరన్ కర్మపరమాప్నోతి పూరుషః".

కర్మయోగ యుక్తుడైనవాడు కర్మఫలములను వదలివేసినందున తుదకు పూర్ణమగుశాంతిని పొందును. ఫలాశ గలవాడు పుణ్యపాపములచే బంధింపబడును.

"యుక్తఃకర్మఫలంత్యక్త్వాశాంతిమాప్నోతినైష్ఠికీం
అయుక్తఃకామకారేణ ఫలేసక్తో నిబధ్యతే."
(గీ. 5-12)

సృష్టియొక్క సంసారవృక్షమును (అశ్వత్థము) అనాసక్తియను బలిష్ఠమగు పట్టాకత్తితో ఛేదించవలయునని 15 వ అధ్యాయము 3 శ్లోకమునందు చెప్పబడినది. "అశ్వత్థమేనంసు విరూఢమూల సంగశస్త్రేణదృఢేనఛిత్వా." ఈ రీతిగా గీతాశాస్త్రమునందు నిష్కామకర్మయే శరణ్యమని సిద్ధాంతీ కరించబడినది. మీదుమిక్కిలి కర్మయోగియే అందుకు గొప్పవాడనియు, కావున కర్మయోగి యగుటకే ప్రయత్నించవలయుననియు అర్జునునికి స్పష్టముగ అనేకచోట్ల హితోపదేశము చేయబడినది. తపస్సుల కంటెను, (అరణ్యములకు పోయి ఉపవాసాదికాయక్లేశకరములగు వ్రతాదులచేతను హఠయోగాది సాధనములచేతను సిద్ధిని పొందదలచువారు) జ్ఞానులకంటెను (కర్మలను బొత్తిగ వదలివేసిన సాంఖ్యనిష్ఠులు) కర్మఠులగు మీమాంసకుల కంటెను కర్మయోగి శ్రేష్ఠుడనియు ఆ కారణముచే నీవు యోగివి కావలసినదనియు భగవంతుడు అర్జునునికి 6 వ అధ్యాయము 46 వ శ్లోకమునందు స్పష్టముగ నిస్సంశయముగ చెప్పియున్నాడు.

"తపస్విభ్యోధికోయోగీజ్ఞానిభ్యోపి మతోధికః
కర్మిభ్యశ్చాధికోయోగీతస్మాద్యోగీభవార్జున."

అభ్యాసము కంటె జ్ఞానము మిక్కిలి మంచిదనియు, జ్ఞానము కంటె ధ్యానము మిక్కిలి యోగ్యతకలదియనియు, దానికంటె కర్మఫల త్యాగము యొక్కువ శ్రేష్ఠమైనదనియు అందువలన నే వెంటనే శాంతి కలుగుననియు 12 వ అధ్యాయము 12 శ్లోకమునందు పరమాత్మ స్థిరపరచినాడు.

శ్రేయోహి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ధ్యానాత్కర్మఫల త్యాగం త్యాగాచ్ఛాంతి రనంతరం."

ఈపైవిషయములన్నియు యోచించినచో నిష్కామకర్మయోగమే శ్రేష్ఠమనియు భగవద్గీత యందిదియే ప్రతిపాద్యమనియు అంగీకరింపక తప్పదు. కొందరు సాంప్రదాయికులు కర్మసన్యాసము గీత బోధించుచున్నదనియు సన్యాసము స్వీకరించినగాని మోక్షప్రాప్తి కలుగదనియు కర్మయోగము నికృష్టమైనదనియు వాదించుచున్నారు. ఆవాదన సరియైనది కాదనియు సాంప్రదాయిక ఆగ్రహము చే బుద్ధి అవకలినదనియు నిష్పక్షపాతబుద్ధితో చూచినచో అది పట్టిదేయనియు మనము గ్రహింతుము.

1. అర్జునుడు తాను భ్రమచెందుచున్నానని యు కావున కల్యాణము కలుగునట్టి యొకదానినే నిశ్చయించి తనకు చెప్పవలసినదనియు మూడవ అధ్యాయారంభమున చెప్పియున్నారు. "తదేకం వద నిశ్చిత్యయేన శ్రేయోహమాప్నుయాం" దీనిం బట్టి శ్రీ కృష్ణపరమాత్మ యేదియో ఒక్క మార్గమునే అర్జునుని కుపదేశించెనని చెప్పకతప్పదు. అది యేది యనునదియే ప్రశ్న. ప్రథమమునకటే ఎవరైనను యేదో యొక కర్మ చేయకుండ క్షణమాత్రమైన నుండలేరనియు ప్రకృతియొక్క గుణములు పరతంత్రులైన మనుజునికర్మను చేయునట్లు ప్రవర్తింప జేయుచున్నవనియు స్థిరపరచెను.

"నహికశ్చిత్ క్షణమపి జాతుతిష్ఠత్యకర్మకృత్
కార్యతేహ్యవశః కర్మసర్వః ప్రకృతిజైర్గుణైః

నియతమైన కర్మను చేయవలసినదనియు, కర్మ చేయక పోవుటకంటె చేయుటయే మిక్కిలి మంచిదనియు; కర్మచేయక పోయినచో శరీరసంరక్షణయు సంభవింపదని 3 వ అధ్యాయము 8 శ్లోకమందు స్పష్టపరుపబడినది.

"నియమంకురు కర్మత్వంకర్మజ్యాయోహ్యకర్మణః
శరీరయాత్రాపిచతేనప్రసిద్ధ్యేదకర్మణః.

ఇంతేకాక దేహధారియైనవాడు కర్మను నిశ్శేషముగ త్యజించుటకు వీలులేదు. కాన కర్మలను వదలక కర్మఫలములనుమాత్రము వదలినవాడే నిజముగా సన్యాసి యని, త్యాగియని 18 అధ్యాయము 11 వ శ్లోకములో చెప్పబడినది.

"నహిదేహభృతాశక్యంత్యక్తుం కర్మాణ్యశేషతః
యస్తుకర్మఫలత్యాగీసత్యాగీత్యభిధీయతె"

పైదానినిబట్టి కర్మచేయక యెవ్వరికిని తప్పదని తేలుచున్నది.

(2) కర్మలను ప్రారంభింపకపోవుట మాత్రముచేత ఎవ్వరికి నైష్కర్మ్యము సిద్ధింపదు. కర్మలయొక్క సన్యాసము చేయబడినంతమాత్రమున మోక్షము లభింపదు.

"నకర్మణామనారంభా న్నైష్కర్మ్యం పురుషోశ్నుతే
నచసన్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి."
(గీత 3-4)

(3) జనకాదులు నిష్కామకర్మలనోతనే సిద్ధి సంపాదించిరి. లోక సంగ్రహదృష్టిచే కర్మ చేయుటయే ఉచితమైనపని.

"కర్మణైవహిసంసిద్ధి మాస్థితాజనకాదయః
లోకసంగ్రహమే పాపిసంపశ్యన్ కర్తుమర్హసి."
(గీ. 3-20)

(4) లోక సంగ్రహము చేయవలయునని తలచుచు జ్ఞాని కర్మలయందాసక్తులగు అజ్ఞానులవలెనే కర్మచేయును. కాని ఆసక్తినివదలి ఆచరించవలయును.

"సక్తాఃకర్మణ్య విద్వాంసో యథాకుర్వంతి భారత
కుర్యాద్విద్వాంస్తథా సక్తశ్చికీర్షుర్లోక సంగ్రహం
(గీ. 3-25)

(5) మానవుడు యోగయుక్తుడో సర్వకర్మలను చేయుచు నాడై లోకులను సంతోషపూర్వకముగ ఆకర్మలను చేయునట్లు చేయవలయును.

"జోషయేత్సర్వకర్మాణి విద్వాన్ యుక్తః
సమాచరన్"
(గీ. 3-26)

శ్రేష్ఠుడు చేయు పనినే సామాన్య జనులు సైతము చేయుదురు. అతడు ప్రమాణముగ గ్రహించిన విషయమునే లోకు లనుసరింతురు.

"యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేత రోజనాః
సయత్ప్రమాణం కురుతే లోకస్త దనువర్తతే."
(గీ. 3-21)

6. భగవంతుడు తనకు కర్మ చేయవలసిన అగత్యము లేకపోయినను కర్మలు చేయుచున్నాననియు, కర్మలను అలక్ష్య భావముతో చేయకపోయినచో మనుజులందరు అన్నివిధములచేతను ఆ మార్గమునే అనుసరింతు రనియు లోపము లుత్పన్నములగు ననియు ప్రజలకు రోత కలుగుననియు స్పష్టముగ చెప్పియున్నాడు. భగవంతుడు తన ఉదాహరణముచే కర్మయోగమును బాగుగ దృఢపరచినాడు. లోక సంగ్రహ మనునది గొప్ప పని యగుటచేతనే ధర్మము చెడి అధర్మము జగత్తునందు ప్రబలమగుచున్నదో, సాధువుల సంరక్షణకొరకును, దుష్టుల నశింపజేయుటకొరకును ధర్మసంస్థాపనము చేయుటకు తా నుద్భవించుచున్నాడనని శ్రీకృష్ణుడు చెప్పియున్నాడు.

"నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన
నానవాప్తమ వాప్తవ్యం వర్తయేవచకర్మణి"
"యదిహ్యహం నవర్తేయం జాతు కర్మణ్య తంద్రితః మమవర్త్మను వర్తంతే మనుష్యాః పార్థ సర్వశః"
"ఉత్సీదేయురిమే లోకా నకుర్యాం కర్మ చేదహం సంకరస్యచ కర్తాస్యా ముపహన్యామిమాః ప్రజాః" (గీ. 3-22-24)
"యదాయదాహిధర్మస్య గ్లానిర్భవతిభారత
అభ్యుత్థాన మధర్మస్యతదాత్మానంసృజామ్యహం"
"పరిత్రాణాయసాధూనాం వినాశాయచదుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే"
(గీత. 4-7, 8)

(7) ఈ కర్మయోగమార్గముతోను క్రొత్తగా అప్పుడు చెప్పబడుచున్నదికాదనియు, ప్రాచీనమైనదనియు, తాను సూర్యునకు చెప్పితినని యు, అతడు మనువునకు చెప్పెననియు అతడిక్ష్వాకునకు చెప్పెననియు యీ యోగము లోకమునందు నశించెననియు అది ఉత్తమమైనదిగాన భక్తుడును, స్నేహితుడును అయిన అర్జునున కుపదేశించుచున్నారనియు శ్రీ కృష్ణభగవానుడు నాల్గవ అధ్యాయారంభమున స్పష్టపరచినాడు.

"ఇమంవివస్వతేయోగంప్రోక్త వానహమవ్యయం
వివస్వాన్మనవేప్రాహ మనురిక్ష్వాకవేబ్రవీత్"
"ఏవంపరంపరాప్రాప్త మిమంరాజర్షయోవిదుః
సకాలేనేహమహతా యోగోనష్టఃపరంతప"
"సఏవాయంమయాతేద్యయోగఃప్రోక్తఃపురాతనః
భక్తోసిమేసఖాచేతి రహస్యంహ్యేతదుత్తమం"
(గీత. 4-1, 2, 3)

(8) కర్మఫలమునం దిచ్ఛలేనివానిని కర్మలు బంధింపవు. దీనిని తెలుసుకొనియే పూర్వపు ముముక్షువులు పయితము కర్మచేసిరి. కావున వారి వలెనే నీవును కర్మచేయవలసినదని అర్జునునకు నిశ్చయముగ ఉపదేశించెను.

"నమాకర్మాణిలింపంతి నమేకర్మఫలేస్పృహా
ఇతిమాంయోభిజానాతి కర్మభిర్నసబధ్యతే"
"ఏవంజ్ఞాత్వాకృతంకర్మ పూర్వైరపిముముక్షుభిః
కురుకర్మైవతస్మాత్త్వం పూర్వైఃపూర్వతరం కృతం" (గీత. 4-14, 15)

9. కర్మసన్యాసము కర్మయోగమును రెండిటిలో యేది శ్రేష్ఠమనుయనదో నిశ్చయముగా చెప్పవలసినదిగా 5వ అధ్యాయారంభమున శ్రీకృష్ణుని ప్రశ్నించినాడు. ఆప్రశ్నకు కర్మయోగమే అధికమైనదని భగవానుడు ఉత్తరవు యిచ్చినాడు. అకర్మయోగమే గీతలయం దుపదేశించినాడు.

"సన్న్యాసం కర్మణా కృష్ణ పునర్యోగంచ శంససి యచ్ఛ్రేయ యేతయోరేకం తన్మేబ్రూహి సునిశ్చిత". తయోస్తు కర్మసన్యాసాత్ కర్మయోగోవిశిష్యతే. (5—1, 2)

10. పై రెండుమార్గములను వేరైనవని మూర్ఖులు చెప్పుదురనియు పండితులట్లు చెప్పరనియు తెలుసుకొనినవాడే నిజమగు తత్వము నెరింగినవాడని శ్రీ కృష్ణుడు చెప్పుచున్నాడు. 'సాంఖ్యయోగౌపృథగ్బాలాఃప్రవదంతినపండితాః ఏకం సాంఖ్యంచ యోగంచయః పశ్యతిసపశ్యతి.

కర్మఫలము నాశ్రయింపక యెవడు కర్తవ్య కర్మల చేయుచున్నాడో యతనినే సన్యాసి యనియు కర్మయోగియనియు చెప్పవలయును. అగ్నిహోత్రాదికర్మలు వదలివేయువాడు కాని అక్రియుడుగాని నిజమైన సన్యాసికాడు. దేనిని సన్యాసమని చెప్పుచున్నారో అదియేకర్మయోగము. కామ్యబుద్ధిరూపకమగు ఫలాన్ని త్యజించనగాని కర్మయోగిడుకాజేరడు. సన్యాసము బుద్ధి యందున్నది. గాని బాహ్యక్రియలయందు లేదు.

"అనాశ్రితం కర్మఫలం కార్యంకర్మకరోతియః
ససన్యాసీచయోగీచనచనిరగ్నిర్నచాక్రియః."
"యంసన్యాసమితి ప్రాహుర్యోగంతంవిద్ధిపాండవ
నహ్య సన్యస్త సంకల్పో యోగీభవతి కశ్చన"
(గీ. 6—1,2)

11. కర్మసన్యాసము గైకొను యోగములేక అనగా కర్మ లేకయే మోక్షము సిద్ధించుట దుర్లభము. ఏమని కర్మయోగము కుడుగనో అతడు బ్రహ్మమునొందుటకు అలక్ష్య ముండదు.

"సన్యాసస్తు మహాబాహో దుఃఖ మాప్తుమయోగతః యోగయుక్తోమునిర్బ్రహ్మనచిరేణాధిగచ్ఛతి" (గీ 5-6)

12. కామ్యకర్మలను వదలుటను బుద్ధిమంతులు సన్యాసమని చెప్పుచున్నారు. సర్వకర్మలయొక్క ఫలములను వదలుట పండితులు త్యాగమని చెప్పుచున్నారు.

"కామ్యానాం కర్మణాన్యాసం సన్యాసం కవయోవిదుః,సర్వకర్మఫలత్యాగం ప్రాహుఃత్యాగం విచక్షణాః" (గీ 18-1)

13. కర్మసన్యాసము యెవరికిని యోగ్యమైనదికాదు. మోహముచే చేయబడిన యీత్యాగము తామసమని చెప్పబడును.

"నియతస్యతుసన్యాసః కర్మణో నోపపద్యతే
మోహాత్తస్య పరిత్యాగ స్తామసః పరికీర్తితః"
(గీ 18-7)

ఇంతవరకును చేసిన విచారణనుబట్టి కర్మయోగమే గీతలో ప్రతిపాదింపబడినదనియు, ప్రతిమానవుడును కర్మయోగ శుద్ధిసంచి జీవితకాలము గడుపవలయుననియు కర్మయోగమే యిహపరసాధనమనియు తేలినది. ఈ కర్మయోగాభ్యాసమువలన యేమిలాభమో, యీ కర్మయోగాభ్యాసమున నేమియో, యీయోగము యొక్క దృఢస్వరూపము యాచరింపవలసినది మొదలుగాగల విషయములన్నియు నుందు రాబోవు వ్యాసములలో విచారింపబడును.

చక్కగా పరిమళింపజేయబడిన

బాద్ షాహి

డెపిలేటరీ పౌడరు

సాగకరీరమం దేభాగమున నైనను రోమముల గడుసుగాను, సుఖముగాను తొలగించును.

వెల 10 అణాలు. పోస్టేజి 6 అణాలు.

3 సీసాలు రు 2-4-0 : పోస్టేజి ఇనాం.

ఈ క్రిందివిలాసమునకు వ్రాయుడు. 3

సి. సి. మహాజన్ అండు కో,

281 జాహ్నవీవీధి, బొంబాయి. నెం. రు. 2.

ది మద్రాసు అండు సదరన్ మహారాటా రైల్వే కంపెనీ, లిమిటెడ్

(ఇంగ్లాండులో ఇన్‌కార్పొరేట్ చేయబడినది)

ప్రకటన

1932—33

సంవత్సరమున బెజవాడ కృష్ణాబ్రిడ్జిపై దాటుటకు రుసుములు

బెజవాడలో కృష్ణానది కంటెన పైభాగమున కట్టబడిన మార్గము గుండా పోవుచారియొద్దనుండి రుసుములను ఒక సంవత్సర కాలము అనగా 15 ఏప్రిల్ 1932 మొదలు 14 ఏప్రిల్ 1933 వరకు వసూలుచేయుటకు టెండర్లను మద్రాసు సదరన్ మహారాటా రైల్వేకంపెనీ, జనరలు ఆఫీసులలోని చీఫ్ ట్రాన్సుపోర్టేషన్ సూపరింటెండెంటు అండ్ ట్రాఫిక్ మేనేజరుగారి ఆఫీసువద్ద 1932 సం॥ ఏప్రిల్ 8-వ తేది మధ్యాహ్నము 12 గంటల వరకు స్వీకరించబడును.

2. కంట్రాక్టు చేయవలసిన ఫారమును మద్రాసు అండ్ సదరన్ మహారాటా రైల్వే జనరల్ ఆఫీసులలో మన్న, చీఫ్ ట్రాన్సుపోర్టేషన్ సూపరిన్‌టెండెంటు అండ్ ట్రాఫిక్ మేనేజరుగారి ఆఫీసువద్దను బెజవాడ డిస్ట్రిక్టు ట్రాన్సుపోర్టేషన్ సూపరిన్‌టెండెంటువారి (ట్రాఫిక్) ఆఫీసులోను లేక బెజవాడ స్టేషన్‌మాస్టరు ఆఫీసులోను చూడవచ్చును. ఇందులకు టెండరు ఫారములు పై ఆఫీసులందు దొరకును.

3. చార్జి చేయవలసినరుసుములు క్రింద తెలుపబడినవి:—

	రు.	అ.	పై
ఒకమనిషికి	0	1	0
,, చిన్నబిడ్డకు	0	0	6
,, ఒక కావడి బరువు లేక గోతం	0	0	6
,, ఒకపల్లకి, అందున్న మనుష్యులును మోయువారునుగాక	0	4	0
,, ఒక డోలీ ,, ,,	0	2	0

4. ఎవరి టెండరైతే యంగీకరించబడునో వారు తమ యిష్టానుసారము ఈ నోటీసులోని 3వ క్లాజుప్రకారము రేట్లు తగ్గించవచ్చును. కాని ఎట్టి పరిస్థితులలోనైనను హెచ్చించరాదు.

5. ప్రతి యొక్క టెండరువెంటను (1) కంట్రాక్టు పూర్తిచేయుటకుగాను మూడుమాసముల రుసుమును ధరావత్తుగా చెల్లించవలయును? (2) మరి యింతసొమ్మును టెండరును అంగీరించిన పిదప ఒడంబడిక సంతకము చేయుక పూర్వము మొదటి 3 మాసముల రుసుమును చెల్లింప వలయును. ఎవరి టెండరైతే యంగీకరించబడినటుల తెలిపిన పదునైదు రోజులలోగా కంట్రాక్టు ఫారము సంతకము చేసి ఒడంబడిక పరతులు నెరవేర్చవో వారి ధరావత్తుసొమ్ము కంపెనివారు స్వాధీన పర్చుకొనగలరు. ప్రతి మూడుమాసముల సొమ్ము ముందు చెల్లింపుచుండవలెను. ఎవరి టెండరైతే యంగీకరించబడదో వారి ధరావత్తు సొమ్ము తిరిగి యిచ్చివేయబడును.

6. హెచ్చు టెండరుమంగాని లేక యే యితర టెండరుమంగాని అంగీకరించవలెననెడి నిర్బంధము కంపెనీవారికి లేదు.

ఉపయోగమెంతో అలంకారమంత-

"JEWEL"

"జూయెల్"

ఫౌంటెన్ కలములు

అన్నిరకములు

సంకులు, పాయింట్లులోను

గలవు.

ప్రత్యేక పేర్లుగలిగిన

కలములుగూడ

సప్లయి చేయబడును.

బెజవాడ, స్టేషనరి పాన్సిమార్టు

వారివద్ద దొరకును.

స్టేషనర్లందరి యొద్దను

దొరకును.

ఇండెంట్లకు సరఫరా చేయబడును.

ఇంకను వివరములకు, యీ దిగువ

విలాసమునకు వ్రాయుడు:—

బి. ఇ. సంపత్తు చెట్టి అండ్ కో.,

మద్రాసు.

దంతచూర్ణము

పండ్లను ముత్యములవలె నుంచును. దుర్గంధములను పారద్రోలి, నెత్తురు కారుటను ఆపి, పండ్లను గట్టిపరచును. బజారులో దొరుకు నాన్నో విధములగు పండ్ల పొడులు బయలుదేరినవి. మాది అటువంటిది కావు. చాలరోజుల నుండి అనుభవముతో చేయుచున్నాము. ఒక దఫా ఉపయోగించి చూడగోరెదము. వెల 0-2-0 తపాలా ఖర్చులు ప్రత్యేకము.

అమృతాంజనము డిపో, మద్రాసు.

గౌతమ ధర్మసూత్రములు

(జటావల్లభుల పురుషోత్తముగారు బి.ఏ.)
కాకినాడ

పైప్రకటనతో 18-3-32 తేదీన ఆంధ్రపత్రికలో ప్రచురింపబడిన శ్రీ వల్లూరి సూర్యనారాయణరావుగారి వ్యాసమును చదివి, యందలి సంగతులకే పత్రికాముఖమున వ్యాపకర్తలకును పాఠకులకును సమాధానము నిచ్చుచున్నాను.

సూర్యనారాయణరావుగారు తమ ప్రశ్నావళిని వేయుటకుపూర్వము చెప్పినవాక్యములలో ఏ క్రిందికి ముఖ్యముగ గన్పట్టుచున్నది. "అవి (వర్ణాశ్రమ ధర్మములు) నిత్యములనియు వాని నతిక్రమించిన పాతకమనునియు పిడివాదము చేయు కాలపు బ్రాహ్మణుల నేత్రములను యిట్టి ధర్మశాస్త్రములు తప్పక తెఱవగలవు" కాని యీ వాక్యమును వారు ఋజువుగ అంపలేదు. వర్ణాశ్రమ ధర్మములు నిత్యములు కావని గౌతమ ధర్మసూత్రము లెచ్చటను చెప్పలేదు. సూచించుట కూడ లేదు. మఱియు వాని నతిక్రమించుచో మహాపాతకము కలుగునను విషయమునకు భిన్నముగ గౌతమ ధర్మసూత్రములలో నేమియు లేదు మీరు మిక్కిలి వాని నతిక్రమించుట పాపావహమనియే యీ గ్రంథము చెప్పుచున్నది. ఇందలి ప్రథమ ప్రశ్నలలో వర్ణాశ్రమ ధర్మములు చెప్పబడినవని రావుగారే చెప్పుచున్నారు గదా? ఆ ధర్మములను గౌతముడు మనకు చెప్పుటలో నాతని యుద్దేశము మనము వాని నాచరింపవలయు ననియేకదా? అట్లాచరింపక పోవుటయధర్మమే యని గౌతముని యుద్దేశమని యిందుమూలముగా తేలుటలేదా? అధర్మము లాచరించుట పాతకమని రావుగారంగీకరింపరా? ఈరీతిగ గౌతమ ధర్మసూత్రముల ప్రకారము వర్ణాశ్రమ ధర్మములను నతిక్రమించుట పాతకమని రావుగారి వాక్యము నుండియే తేలుచుండగ సనాతనధర్మవాదులు పిడివాదము చేయుచున్నారనియు వారికండ్ల నీ గౌతమధర్మసూత్రములకంటె గ్రంథములు తెఱచుచున్నవనియు రావుగారు చెప్పుటలో నేమి యర్థమున్నదియో బోధపడుటలేదు.

ఇక సూర్యనారాయణరావుగారు వేసిన ప్రశ్నావళికి సమాధానముల నీయవలసియున్నది.

1. మొదటిప్రశ్నములో రావుగారు బ్రహ్మచర్య గార్హస్థ్యధర్మములను నేటివారు సరిగ నడపుచున్నారా యని ప్రశ్నించుచున్నారు. ఈప్రశ్నకు ప్రయోజనమేమో తెలియకున్నది. ఇది బాగుగ నడపవలెననియు నిపుడని నడపబడకపోవుట కోచనీయమనియు సనాతనవాదులు పడు నభిప్రాయమునే రావుగారుకూడ పడుచున్నారా లేక "యిని రెండువేల యయిదువందల సంవత్సరముల క్రితము రచింపబడి నేటికి పనికిమాలినదిగ నున్నవి" కనుక నివి యాచరణములో లేకుండుటయే మంచిదని వారి యభిప్రాయమా? ఇందు మొదటిది వారి యభిప్రాయమగుచో వారుగూడ సనాతన ధర్మాభిమానులేయగుటచే నితర సనాతన వారుల నీప్రశ్నతో నెత్తి పొడవ నవసరము లేదు. రెండవదివారి యభిప్రాయమగుచో నీప్రశ్నవారి నుపకరింపదు. ఏమన ఒక ధర్మ మాచరణములో లేనంతమాత్రముచేత నది పనికిమాలినదని తేలదు. ఎట్లనగా పత్యక్షప్రకృతి నేటి ప్రజలలో నాచరణములో లేదు. ఆ కారణముచేత నది చెడ్డదనలేము. ఈ రెండును గాక ఆ బ్రహ్మచర్య గార్హస్థ్య ధర్మముల నడపుట మంచిదే యనియు వాని నిత్యము నడపుట సాధ్యముకాదు. కావున వదలవలెననియు రావుగారి సూచన యగుచో పత్యక్షంగత దుష్పాధ్యమగుటచే దాని నలవఱచుకొనియత్నింపకుడని ప్రజలకు వారు హితబోధింతురా?

(2) తమ పిల్లలు క్షత్రియవైశ్య శూద్రకన్యకలను వివాహమాడుటకు సనాతనవాదు లొప్పుకొందురా యని సూర్యనారాయణరావుగారు ప్రశ్నించుచున్నారు. గౌతమ ధర్మ సూత్రము లిట్టి యనులోమవివాహముల నంగీకరించుచున్నవి. కదా వానిని ప్రమాణముగా దీసికొను సనాతనవాదు లీ వివాహములనేల యంగీకరింపరని వీరి సందేహము. ఇప్పుడు వీరు పొరబడుచున్న యంశమేమనగా ఇట్టి వివాహములు గౌతమ ధర్మ సూత్రములకుకూడ సమ్మతములు గావను సంగతిని వీరు మఱచుచున్నారు. ఏ వర్ణమువా రావర్ణము పిల్లలనే వివాహమాడవలయునని గౌతమ ధర్మ సూత్రములలో నుండగా సూర్యనారాయణరావుగారీ యభిప్రాయమును లాగుట విపరీతమగుచున్నది. "గృహస్థ స్వదృశీం భార్యాం విందేతానన్య పూర్వాంయ వీయసీం" అను 1 వ సూత్రము "గృహస్థుడు కాబోవువాడు తన జాతికి చెందినదానిని ఇతరులకీయ బడని దానిని తనకంటె చిన్నదానిని భార్యగా స్వీకరింపవలె" నని చెప్పుచున్నది. ఇచ్చట "సదృశం" అను దానికి సమానవర్ణముగలది యని యర్థమని వ్యాఖ్యానము చెప్పుచున్నది. కావున నేడు సనాతనధర్మవాదులను చెప్పుకొను బ్రాహ్మణులు, తమపిల్లలు క్షత్రియ వైశ్య శూద్రకన్యకలను వివాహమాడుట కంగీకరింపనిచో వారు గౌతమధర్మసూత్రముల కేమాత్రమును వ్యతిరేకముగ వెళ్లుట లేదనియు మీమమిక్కిలి అట్లంగీకరించుటయే గౌతమ ధర్మసూత్రములకు వ్యతిరేకమనియు నీసూత్రములవలన తేలుచున్నది.

ఇక అనులోమవివాహము లననవి యున్నవని చెప్పుటవీరు. వానినంగీకరించుటవీరు. వానిని పేర్కొనుటవలన నవి నాటికాచరణములో నున్నవనియే తేలునుగాని యవి గౌతమునకు సమ్మతములని తేలదు. అష్టవిధవివాహముల పేర్కొనిన గౌతముడు రాక్షసపైశాచములను గర్హించలేదా? అట్లే అనులోమ వివాహములను పేర్కొనిన యీఋషి మొదటను చివరను గూడ సజాతీయ వివాహమే ధర్మమని చెప్పుచున్నాడు 'గృహస్థస్వదృశీం భార్యాం విందేతానన్యపూర్వాంయవీయసీం' అను సూత్రమును అనులోమ వివాహములను పేర్కొనుటకు పూర్వము చెప్పుటయేకాక వానిని పేర్కొనిన పిమ్మట మరల ననులోమవివాహములు మంచివికావని యీ క్రిందిసూత్రముచే చెప్పినాడు. "పునన్తిపాధఃపుత్రాః" (178వ సూత్రము) అనగా స్వచ్ఛస్త్రీలయందు పుట్టిన పుత్త్రులు వంశమును పవిత్రము చేయుచున్నారు. అని వ్రాసినారు. అనగా అనులోమవివాహమువలన పుట్టినపుత్త్రులవలన వంశము పవిత్రము కాదని యేకదా దీని యర్థము. అట్టి కొరగాని పుత్త్రులనేల కనవలెను? అట్టి కొఱగాని వివాహముల నేల చేసికొనవలెను?" అను నిరసన ఈ రెండు (155, 178) సూత్రములలోను గన్పట్టుచుండగా గౌతమ ధర్మ సూత్రములను ప్రమాణముగ నంగీకరించుచున్న సనాతన ధర్మపరాయణుల మని చెప్పుకొనువారు అనులోమ వివాహముల నంగీకరింపవలసినదే యని సూర్యనారాయణరావుగారు తమ ప్రశ్న మూలముగా చేసిన సూచనలలో నేమి సారమున్నదో తెలియుటలేదు.

ఇక కొన్ని తరములు పోయిన పిమ్మట వారిని (అనులోమ వివాహములవలన జన్మించినవారిని) అగ్రవర్ణములలో చేర్చుకొందురా యని కూడ సూర్యనారాయణరావుగారడుగుచున్నారు. అనులోమ వివాహముల నంగీకరించి కొన్ని తరములు పోయినపిమ్మట గౌతముడు చెప్పినట్లు వారి నగ్రవర్ణములలో చేర్చుకొనుటకంటె మొదటనే అనులోమ వివాహములను నిరసించుటయే గౌతమునకెక్కుడు సమ్మతమని పైచెప్పినదానిని బట్టి స్పష్టమగుచుండుటచేత నేడు సనాతనధర్మ పరాయణులమని చెప్పుకొనువారు అనులోమ వివాహములపై వేసిన అంతు గౌతమునియతమున కేమియు విరుద్ధము కాకపోవుటయే కాక గౌతముని కెక్కుడు సమ్మతమనికూడ తెలియుచుండుటచే గౌతమధర్మసూత్రముల నంగీకరించువారు అనులోమ వివాహములపట్ల నన్యాయముగ ప్రవర్తిల్లుచున్నారని సూర్యనారాయణరావుగారు మోపిన నింద నిరాధారమని తేలుచున్నది.

(3) మూడవ ప్రశ్న యిప్పటి బ్రాహ్మణులు చేయవలసిన కర్మలనన్నటిని చేయుచున్నారా యని యడుగుచున్నది. దీనికి సమాధానము (1) లోనే యిమిడియున్నది.

(4) జ్యోతిష్కులు, నటకులు మున్నగువారి నపాత్రత్వములుగనెంచి వారిసాంగత్యమును వదలెదరా యని తరువాతి ప్రశ్న. ఇందులకు సమాధానమేమన. కాల కర్మవశముచేత నేటి బ్రాహ్మణులలో నసేతులు కూడనివృత్తిచేతనే జీవనము చేయుచుండుటచే నీ ప్రశ్నమున కవకాశమే లేదు. వృత్తి విషయమున బ్రాహ్మణుల పవిత్రత కొంతయంతస్తగ్గినదని సనాతనవాదులే యంగీకరించుచున్నారు. కాని పవిత్రత తగ్గుటచే బ్రాహ్మణ్యమే నశించినది గావున వర్ణసంకరమునకేల యంగీకరింపరని ప్రశ్నించుటలో నర్థములేదు. ఏమన ఏ స్మృతులు జ్యోతిష్కులు మున్నగువారి నపాత్రత్వములుగ చేయజమని చెప్పుచున్నవో యీ స్మృతులు గూడ వారికి బ్రాహ్మణ్యము పోయినదని చెప్పుటలేదు. బ్రాహ్మణుల పవిత్రత కొంతతగ్గినదని సనాతనవాదు లెఱింగియేయున్నారు. ఇంకను తగ్గకుండ మాత్రము వారు ప్రయత్నించుచున్నారు.

(5) గూఢశాలు మున్నగువారికి దాయభాగ మంగీకరింతురాయని తరువాత ప్రశ్నించియున్నారు. ఇది కేవలము లౌకికవిషయ మనుటచే దీనికి సమాధానము నిచ్చుట నిచ్చట లేదు.

(6) (7) ఈప్రశ్నలు శ్రాద్ధముల లోనే మూసము చెట్టుట, పిల్లలులేని వితంతువు మఱదినున్న సవారికలవల పిల్లలను గనుట యనునాచారములను నేడు సనాతనధర్మవాదు లెండుల కంగీకరింపరని యడుగుచున్నవి. ఈరెండు నాచారములను పూర్వపు స్మృతు లంగీకరించినను పరాశరస్మృతి వీనిని నిషేధించుటచే వానిని వేఱి సనాతనధర్మపరాయణు లంగీకరింపరని సమాధానము.

అయితే సూర్యనారాయణరావుగారు వేయు ప్రశ్నయేమనగా పూర్వపు స్మృతులు చెప్పిన యాచారములను కొట్టివేయుటకు పరాశరున కధికారమున్నపుడు పరాశరాదులు చెప్పినరజస్వలా వివాహవిషయమైన శాస్త్రమును కొట్టివేయుటకు మన కెందుల కధికారము లేదు? అని. ఈప్రశ్నమునకు గౌతమధర్మసూత్రము సమాధానమును చెప్పుచు నేయున్నది. "తద్వదాచస్మృతిశీలే" అను రెండవసూత్రమున గౌతముడు "వేదమునుండి తెలియబడిన ధర్మములను వేదమదుల స్మృతిశీలముల నుండి అనగా "వారు రచించిన గ్రంథముల నుండియు వారిప్రవర్తనమునుండియు నెఱుగవలెను" అని చెప్పుచున్నాడు. నేడు శారదాశాసన విషయమునుగూడ ఎవరైన కేవనిదులు వచ్చి యది మంచిదే యనుచో సనాతనవాదులు దాని నంగీకరింతురు. కాని వేదములు లేవను ప్రశ్న వచ్చును. నేటి విశ్వవిద్యాలయములందు గాని స్వయంకృషిచే గాని వేదార్థమును గ్రహించితిమని భ్రమపడువారు వేదవిదు లని సనాతనధర్మవాదు లంగీకరింపరు. ధర్మశాస్త్రములలో చెప్పిన రీతిగ బ్రహ్మచర్యము చేసి యెవ్వడు సమస్తవేదములను గ్రహించునో యాతడే వేదవిదుడు. అట్టివారు కాక యెవ్వరు చెప్పినను వినుచుందుమేని "విస్వన్న చెప్పినదే కేవ మసచున్న"దని ప్రస్తుతము హిందూసంఘమునుమీద సూర్యనారాయణరావుగారు మోపిన నేర మపుడు యథార్థమగును.

చివరను సూర్యనారాయణరావుగారు సనాతనవాదులు శారదాశాసనమునకు వ్యతిరేకముగ తీర్మానములను చేయుటచే నేమి ప్రయోజన మని ప్రశ్నింపుచున్నారు. సనాతనవాదుల మెఱ లరణ్యరోదనములే కావున వానిని చాలింపవలెనని వీరు పలవలే నిచ్చుచున్నారా? ఈమాత్రమునకై వీరు పైప్రశ్నల నడుగవలసినపని లేదు. అట్లు గాక పైప్రశ్నములకు సనాతనవాదులు యుక్తియుక్తముగ సమాధానము చెప్పుచో సంఘ సంస్కరణము విషయమై సూర్యనారాయణరావుగారు తమ యభిప్రాయము సూర్చుకొని సనాతనధర్మమునుపట్ల వాదింపబూనుచో వారి నీవైన నీయబడినసమాధానములను శ్రద్ధతో చదువగోరుచున్నాను.

నేషనల్ ఇన్స్యూరన్సు కంపెనీ, లిమిటెడ్

నేషనల్ ఇన్స్యూరన్సు బిల్డింగ్సు
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా
(స్థాపితము 1906)

జీవితమును భీమా చేసికొనుట శాశ్వత పెట్టుబడి యగును. స్టాంపులను, బాండ్లు-పీటి ఆస్థిరత్వముతో సంబంధము లేదు.

ఇందులో చేసికొన భీమాచేసికొనుడు మాత్రమే వృద్ధాప్యమున భుక్తికి : కుమార్తెల వరకట్నము క్షత్రుని విద్యాభివృద్ధికి : కుటుంబ పోషణకు ప్రీమియములు చాలతక్కువ-పద్ధతులు సరళమైనవి

భారతీయులచేత నే పాలింపబడుచు బలపడినస్థితిలోనున్నదైన కంపెనీ

ఆస్తి మొత్తం : రు. 1,72,00,000 కు పైగా
చెల్లింపబడిన క్లెయిములు మొత్తం : ,, 85,00,000
తృప్తికరమైన బోనసుల నిచ్చుటకు నిశ్చయింపబడినది

ఏ జిల్లా మరతులను తెలిసికొనుడు. దానివలన మీకు లాభము కలుగును.

ఎం. కె. రామారావు,
చీఫ్ ఆర్గనైజరు, బెంగుళూరు సిటీ.
లేక
టి. ఆనంతాచార్రి, బి. ఏ.
బ్రాంచి సెక్రటరీ,
118, ఆర్మీనియన్ వీథి, జి. టి. మద్రాసు.
ఆర్. జి. దాస్ అండ్ కో.,
మేనేజర్లు.

ఉన్నివలనను ఆకస్మికమరణమునను, కలిగెడు ప్రమాదములకు
నేషనల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యూరన్సు కంపెనీ లిమిటెడ్
నేషనల్ ఇన్స్యూరన్సు బిల్డింగ్స్—
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా
టి. అనంతాచారి బి. ఏ.
బ్రాంచి సెక్రటరీ,
118, ఆర్మీనియన్ వీథి, జి. టి. మద్రాసు.
ఆర్. జి. దాస్ అండ్ కో.,
మేనేజర్లు.

ఆంధ్రుల నాంధ్రులు ప్రోత్సహింపక మరెవరు?



నూతన విద్యుచ్ఛక్తియంత్రముచే శాస్త్రోక్త పద్ధతిని శ్రేష్ఠమైన ముక్కడ్డములు తయారుచేసి ప్రజాపోషణము బడసిన రాధాబ్రదర్సు ఆంధ్రులగాక మరెవరు?

రాధాబ్రదర్సు,
174 బ్రాడ్వే, మదరాసు.
RADHA BROS.
174 Broadway, Madras.

మూలవ్యాధి

రక్తము స్రవించుట, దీర్ఘవ్యాధి యైనను, నవీన మైనను, ఎట్టి స్థితిలో నున్నను లేక భగందరమైనను, ఏ రకమైనను, మా ఔషధము నొక్కతూరి వాడినతనే సుదురగలదు. శస్త్రచికిత్సతో నవసరము లేకయే, యెడతెగక రక్తము స్రవించుట, మంట, పోటు మున్నగునవి వెంటనే ఆగిపోవును. 8 రోజులలో గుణమునకు పూచీ గలదు. కుదురనియెడల సొమ్ము వాపసు చేయబడును. వెల రు. 2

చెవుడు

మా "బహిరుద్దీసన తైలము" చెవి వ్యాధుల కన్నిటికిని అద్భుతమైన గుణము నిచ్చును. ఈ ఔషధమువలన పెక్కువేలమంది చెవిటివారికి చెవుడు పోయినది. మా తప్పువలన ఈ ఔషధము గుణ మీయనివారికి సొమ్ము వాపసు చేయబడును. వెల రు. 2.

"ఈ త్తరము ఆంగ్లమున వ్రాయవలెను."

SAKTI SUDHA KARYALAYA,
Kumbharwada 4th Lane,
Bombay, No. 4

సంతానములేనియెడల మెడ్రాసన్ ఉపయోగింపుడు

Agents:—Anand & Co., 64 Ezra Street, Calcutta.

మైసూరు ప్రభుత్వపు ఆమోదమును బడసిన పట్టీయందు చేరినది

స్థాపితము 1898. బంగారుపతకములును యోగ్యతాపత్రములును బహుమతి యివ్వబడినవి.



మీ నగదుకు, ఆభరణములకు, దస్తావేజులకు భద్రము
అగ్ని, చోరులు, బందిపోట్లునుండి రక్షణపొందుడు.

దృఢమైనట్టియు, దొంగలు, అగ్ని, మున్నగువాటివలన రక్షణ గలిగినట్టియు, మా ఇనుపపెట్టెలు మీకు ఒక బ్యాంకీమాదిరిగా ఉపయోగపడగలవు. గట్టి ఇనుపసామగ్రిచే నిర్మింపబడి, సంపూర్తిగా మెరుగుపెట్టబడిన మా ఇనుపపెట్టెలయొక్క చేత తీరును పనితనమును అసమానమైనవి. ఎక్కువకాలము మన్నును. మార్కెట్టులో శ్రేష్ఠమని చెప్పబడువాటికంటె నాణ్యమైనవి. వాటికంటె చౌక మా ఇనుపపెట్టులు, ప్రతిచోటను పేరుప్రఖ్యాతుల బడసినవి. ప్రభుత్వ కార్యాలయములు, స్వదేశసంస్థానములు, పి. డబ్ల్యు. డి. జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, సహకార పరపతి సంఘములు, బ్యాంకులు, భీమాకంపెనీలు, పాఠశాలలు, కళాశాలలు, సమాజములు, వర్తకులు, వ్యాపారులు మున్నగువారు మా ఇనుపపెట్టెలనే తెప్పించుకొందురు.



శ్లాఘనలపొందిన మా ప్రత్యేక లక్షణములు; ఉక్కు అరమరలు, ఆఫీసుసామానులు, అరలుంగల కప్‌బోర్డులు, గదితలుపులు, నగదుపెట్టెలు, దొంగల కలవికాని కప్పతాళములు వగైరా—

మాధవజీ పీతాంబర్ అండు సన్సు., ఆర్కాటు శ్రీనివాసాచారి వీథి, బెంగుళూరు సిటీ.

వర్కుషాపులు—ప్రదర్శనశాలలు:—గదగ్, బెంగుళూరు సిటీ

ఏజెంట్లు:—రాయచూరు, సికింద్రాబాదు (దక్కన్) : ఆర్. హెచ్. కమలేకర్.
తిరువాన్కూరు, మైసూరు. ఆర్. సహస్రనామన్, కల్లిడైకురిచి.

ప్రత్యేకప్రతినిధులు:—కే. ఆర్. మునుస్వామినాయుడు 30. పాంటురోడ్డు, మద్రాసు.

సాంఘికసముదాయమునందు, కామినియా నూనె నుపయోగించినవా రెవరునుగూడ మంచిది కాదని చెప్పియుండలేదు.

ఒక వస్తువువిషయమై మహాజను లెట్టి యభిప్రాయము గలిగియున్నదియు, ఆవస్తువు వాడుకనుబట్టి యెక్కువగా తెలియగలదు. పూర్ణత్వమునకును, అభిన్నత్వమునకును అనేకసంవత్సరములనుండి పేరుగాంచిన రకమే ఎక్కువ విక్రయమగును.

తలనూనెలలో కెల్ల

కామినియా నూనె (రిజిస్టర్డు)

శ్రేష్ఠమైనది

భారతదేశ సంప్రదాయముల ననుసరించి తయారుచేయబడిన తలనూనెలకెల్ల కామినియానూనె అగ్రస్థాన మలంకరించినది. ఎందువల్లనగా, క్రమమైన తలనూనెయం దేమేమి చేర్చబడవలెనో, అట్టి ఆవశ్యకమైన పదార్థము లన్నిటిని చేర్చి కామినియానూనె యేకాగ్రతతో తయారుచేయబడినది.

గుణములు:—శిరోజములకు పోషణ నిచ్చి బాగుగా, మృదువుగా, అందముగా, ఆరోగ్యముగా పెంచును. నెండ్రుక లూడనీయదు. తలను, మెదడును చల్లబరచి సౌఖ్యమును గలిగించును. సుగంధపరిమళములు, దివ్యమైన ఓషధులను చేర్చబడినవి.

ధరలు:—సీసా 1-కి రు. 1—0—0 వి. పి. చార్జీ 8 ప్రత్యేకము.
3 సీసాంకు రు. 2—12—0. వి. పి. చార్జీ 12 ప్రత్యేకము.

పుష్పోద్యానవనమును జేబునం దుంచుకొనుడు



ఓటో దిల్‌బహార్ (రిజిస్టర్డు)

చిన్నసీసాల నెప్పుడైనను చూచితిరా?

ఆ సీసానుండి ఒకచిన్నబొట్టును క్రింద నైచిఱియెడల, పుష్పవనములనుండి తాజాగా తెచ్చిన కొన్ని కేలపుష్పముల సువాసన నొసంగును.

మేము చెప్పినమాటలందు మీకు నమ్మకము లేనిచో, రెండణాల స్టాంపులను తపాలాచార్జీకొఱకు కంపి నమూనా బుడ్డిని తెప్పించికొని పరీక్షించి చూడుడు. జేబునందు పువ్వనమను మంచికొని ఆనందింపుడు.

మీకు పీ లగునట్లే వెలల నేర్పరిచినాము

ధరలు:— ½ ఔన్సు బుడ్డి 1-కి రు. 2—0—0. ¼ ఔన్సు బుడ్డి 1-కి రు. 1—4—0
1 డ్రాము ,, ,, రు. 0—12—0. ½ డ్రాము ,, , రు. 0—8—0
పోస్టేజి, ప్యాకింగ్, చార్జీలు ప్రత్యేకము 6 అణాలు. నమూనాసీసా 1-కి 2 అణాలు.

సోల్ ఏజెంట్సు:— ఓటో దిల్ బహార్ నమూనాలు ఒక్కొకటి 2 అణాలు.

ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండు కెమికల్ కంపెనీ,
285, మార్కెట్ తపాలపెట్టె నెం. 2082 బొంబాయి నెం. 2 రు.

డాక్టరు డబ్ల్యు. సి. రాయిగారి (ఎల్. ఎం. ఎస్,
ప్రత్యేకౌషధము
పిచ్చికి
(స్థాపితము. 50 సంవత్సరములకు పైగా)

అపస్మారము, కాకిసొమ్మ, నిద్రరామి, నాడీబలహీనతయు, మున్నగువ్యాధుల కుపయుక్తమైనది. మీకుల క్రమపడి వ్రాసిన గ్రంథ ముచితము. సర్ రవీంద్రనాథ టాగూర్ గారిట్లు వ్రాయుచున్నారు;

"పిచ్చికి డాక్టరు డబ్ల్యు. సి. రాయిగారి ప్రత్యేకౌషధమును వాడువిషయమై నాకు చాలకాలము నుండి తెలియును. అది మిక్కిలి ప్రయోజనకారియని నేను తెలిసికొంటిని."

సర్ రొమేష్ చందర్ మిత్తర్, కెటి, అఫీషియేటింగ్ చీఫ్ జడ్జి ఆఫ్ బెంగాల్:—

"డాక్టరు డబ్ల్యు. సి. రాయిగారి ప్రత్యేకౌషధమును పిచ్చివారికి వాడి ఫలితమును బొందిన రెండు కేసులు నాకు స్వయముగా దెలియును."

డాక్టరు శ్రీనాథ్ ఘోష్, ఎం.బి., బండల్ కండి;
"మంత్రమువలె పనిచేసి, పూర్తిగా కుదిర్చినది."

వెల సీసా 1కి రు. 5. మాన్యుఫాక్చరింగ్ కెమిస్టులు,
S. C. ROY & Co.,
167-3 Cornwallis St., or 36 Dharamtolla Street, Calcutta.
Tele:—"Dauphin", Calcutta.

కర్ణశూలహారి

చెవిపోటులకు తక్షణము పనిచేయును.
ఖరీదు 0—6—0. తపాలఖర్చులు వేరు.
అమృతాంజనము డిపో, మద్రాసు.

ఈమూడు గడియారములున్ను, మిగతవస్తువులున్ను రు. 4—8—0 మాత్రమే



ఓటో సుగంధరాజ్ నూత్నపుష్పముల సారమై యున్నకు ప్రమాదకరములగు వస్తువు లేవియు చేర్చబడలేదు. హృదయమునకు, ఆనందము కలుగజేసి, మనస్సునకు వికాసమునకలుగజేయును. దీని సువాసన 8 రోజులవరకు ఒకేమాదిరి యుండగలదు. 12 సీసాల కొకేపర్యాయము రు 4-8-0 కొనువారికి 8 నిజమైన గడియారము లుచితముగ ఇయ్యబడును. ఒక బర్మా టైమ్‌పీసును, ఒక రైల్వే మెయిల్ గార్డు లివర్ పాకెట్ గడియారమునాగాని లేక ఒక ఇంపీరియల్ లివర్ రిస్టువాచి, ఒక బయస్కోపు, పాన్ టైప్ పిస్తోల్, పాకెట్ చర్కా, ఒకజతచెప్పులు, ఒసగబడును. చెప్పులసైజు అడ్డరువెంటనే పంపవలెను ఈ నిజమైన గడియారము లన్నియు, 10 సంవత్సరముల పూచీ యొసంగబడును. (మరా:—పైగడియారములు మాత్రము బొమ్మలగడియారములు కావని గమనింపవలెను.)

Bharat Union Trading Co., P. Box No. 2394 (Section 88) CALCUTTA



స్త్రీలపాలిటిధనము. అద్వితీయమైన గృహపరిశ్రమ. నూచేతి ఎంబ్రాయిడరీ యంత్రముతో ప్రతిస్త్రీయు గృహమం దుండియే తమతమ కుట్టుపనులను బుటేదారి పనిని వెరపేర్చుకొనవచ్చును. ఏమియు లోచనపు డీయంత్రమునీద పనిచేయుటకు సంతోషముగా నుండును. ఈ యంత్రముమీద మేజాలమీద జేయు సుడ్డంబు, టీ పాయి కవర్లు, దిండ్లగలీబులు, చిత్రవిచిత్రమైన పరుపుసుడ్డంబు, టీ కోజీస్, చెతిరుమాళ్లు, మున్నగునవి అనేక తరహాలలోను వివిధ రంగులలోను తయారుచేయనగును. పటములు గలకోటులాగులు కోరిన వారికి ఉచితముగా పంపబడును. మూడ్డ గృహమందు బుటేదారి పనులకు వలయు సామగ్రిన్ని, ఖద్దరుమీద అద్దకపు పనులన్ని గొప్పప్రాకులు గలవు.

శ్రేష్ఠమైన ఉన్ని తివాచీలు:—మా ఫ్యాక్టరీలో తయారైనవి. సమ్మతమును పలుకుబడియు గల ఏజెంట్లన్ని తావులందును కావలెను.

జనరల్ మోటార్స్ ఎంబ్రాయిడరీ స్టోర్సు, క్రిష్ణబిల్డింగు, ఎవెన్యూరోడ్డు, బెంగుళూరు సిటీ.

డిట్‌మార్స్ మాక్జిలాందరు
నెం 501—800 సి. పి.
తుపాను, వర్షములవల హానిలేనిది. అత్యంత తక్కువ ఖర్చులో, అత్యధిక వెలుతురునిచ్చును. ఒక పింటుకిరోసిన్ నూనెతో 6 గంటలకు పైగా ప్రకాశవంతముగ వెలుతురునిచ్చును. ఎప్పటికప్పుడు వెలిగించుట సులభము. నెం 501 రు మాక్జిలాందరు గట్టిది. పూర్తిత్రప్తినిచ్చును బాగుగా పరీక్షించి పంపబడును. 1
పోస్టుబాక్సు జనూత్ అండు బ్రదర్స్, మద్రాసు.
బ్రాడ్వే, మరియు, రత్తన్ బజారు.

Maxim

ది రిలయన్సు ఆస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(మ్యూచుయల్ బెనిఫిట్ స్కీము)

సర్వులకును వరమువంటిది. కుటుంబమునకు శ్రేష్ఠమైన రక్షణ.

1932 జనవరికి రాబడిన 4 క్లెయిములు

సహా అయిన 17 క్లెయిములకు ఒక్కొకరికి
రు 1000 గరిష్ఠ లాభము

1932 ఫిబ్రవరికి చందా నోటీసు

రిపోర్టుచేయబడిన మరణములు:—సర్టిఫికేట్ నెంబర్లు (1) 2,015 శ్రీమతి కొమ్మ, బెంగళూరు. (2) 958, శ్రీయుత యం. లింగప్ప, తిరూరు (3) 3,984 శ్రీమతి జోయిస్ లింగప్ప, తిరూరు (4) 3,477 శ్రీయుత చినము కామయ్యశెట్టి, బెంగళూరు. (5) 1,469 శ్రీమతి వి. సుబ్బమ్మ, మదూరు (6) 65 శ్రీయుత హెచ్. వి. జనార్దనయ్య, బెంగళూరు. (7) 3,831 శ్రీమతి విశాలాక్షమ్మ, లింగసుగూరు (8) 2,175 శ్రీయుత సి. యస్, సిద్ధరాములయ్య, చిక్కనాయకనహళ్లి తాలూకా (9) 756 శ్రీయుత కె. రంగయ్య, బెజవాడ.

సభ్యులు సదరు డబ్బులను వెంటనే చెల్లింపగలందుకు ప్రార్థితులు.

—:(o):—

శ్రీభరతఖండమందలి సభ్యులుగా జేరుట కర్హులు.

—:(o):—

పూర్తి వివరములకు వ్రాయుడు:—

మెస్సర్సు తిరుపతి బలిజ అండు కో.,
మేనేజింగ్ ఏజెంట్లు,
ది రిలయన్సు ఎస్యూరెన్సు, కంపెనీ, లిమిటెడ్.. బెంగుళూరు సిటీ.

'మా స్సీ'
సుగర్ కేన్
మిల్సు

మద్రాసులో భారతీయ పవారలచే పరదేశములనుండి దిగుమతికాబడిన మిల్సుకంటె నాణ్యముగా తయారు కాబడినవి.



గమిన మాదరీలు, దృఢమైన నిర్మాణము మరియు, మెద్దులచే లాగబడి మొదటితరగతి మిల్సు చిత్రశోభితమై పెలయు మా నెం 1665 రు
ధరల జాబితాను మీ రు

సోల్ మేకర్ నెం. 1

మాసీన్ (1930) లిమిటెడ్
కారాలయము MASSEYS (1930) Ltd. మదరాసు
ENGINEERS

నరేంద్రమండలి సభ

రాజప్రతినిధికి విందు

రౌండు టేబిలుసభలో సంస్థాన ప్రతినిధులు చేసినపనియొక్క నివేదిక

ఢిల్లీ, మార్చి 31:—

రాజప్రతినిధి నరేంద్రమండలివారి రాయబారమును కలిసికొని మాటలాడెను.

రాజప్రతినిధిదంపతులు ఇంపీరియల్ ఢిల్లీ జిమ్‌ఖానా క్లబ్బులో నరేంద్రమండలివారితో విందు లారగించిరి. నరేంద్రమండలివారు రాజప్రతినిధికి విందుచేయుట కిదియే ప్రథమము.

నేడు నరేంద్రమండలిసభ రాజప్రతినిధిగారి యధ్యక్షతను గంటసేపు సమావేశ మయ్యెను. రాజప్రతినిధియొక్క సౌజన్యభూతికి, ఉదారభావమునకును, రాజప్రతినిధులపై సర్వాధికారము గౌరవములు మున్నగు విషయములను త్వరగా పరిష్కరించుటకు గైకొనిన శ్రద్ధకు సభవారు అభినందన తీర్మానము గావించిరి. ఈ తీర్మానమును అల్వార్ మహారాజాగారు ప్రతిపాదించిరి. కోల్హాపూరు పయూరభంజిమహారాజులు సమర్థించిరి.

రాజప్రతినిధిప్రత్యుత్తరము

అప్పుడే అభినందించుట యవసరము లేదనియు భారత సంస్థానములయొక్కయు, ఆంగ్లేయుల యొక్కయు క్షేమమునకు లోడ్పడు విధమున తాను సంచరింతునని యు రాజప్రతినిధి చెప్పెను.

రౌండు టేబిలు సభ

రౌండు టేబిలు సభలో సంస్థానప్రతినిధులు చేసినకృషిని ప్రశంసించుచు పన్నామహారాజాగారు తీర్మానము ప్రతిపాదించిరి. బికనీరుమహారాజాగారు తీర్మానమును సమర్థించిరి. నరేంద్రమండలివారి యాజ్ఞలచొప్పున సంస్థాన ప్రతినిధులు చేసినపనులకు గూడ తీర్మానము అమోదింపబడెను.

రెండుతీర్మానములును ఏకగ్రీవముగా నామోదింపబడెను.

నివేదికాసమర్పణము

రౌండు టేబిలు సభలో సంస్థాన ప్రతినిధులు చేసిన పనియొక్క నివేదిక సమర్పించుటకు భోపాలు మహారాజాగారు ఈ నివేదికను సమర్పించుచు మొదట ఘనతవహించిన కైర్యాగు ఆఫ్ బరోడానుండి వచ్చిన ఈక్రింది లేఖను చదివి వినిపించిరి :—

రెండవ రౌండు టేబిలు సభ గత సంవత్సరము లండనులో జరిగెను. నేను జబ్బుగా నుండుటవలన తత్సభకు హాజరు కాజాలకపోయితిని. నరేంద్రమండలి అధ్యక్షుడైన భోపాలు నవాబుగారు నా స్థానమందు పని చేయుటకు పిలిచెను. ఆయనకృషికి తగినరీతిగా మనము కృతజ్ఞత జూపజాలము. ఈ కొలతమాటలలో ఘనతవహించిన నవాబు సాహెబుగారు వ్రాసిన నివేదికను మీకు పంపుచున్నాను.

నివేదికలోని విషయములు

ఇదివరకు రౌండు టేబిలుసభలో పాల్గొనిన వారు గాక ఇండోరు మహారాజా, కచ్చితుమహారాజా, కపుర్థలా మహారాజా, కొరియా, సరిలా మహారాజులు తిరువాన్కూరు ప్రతినిధిసభకు ప్రతినిధులుగా నియమింపబడిరి. కాశ్మీరురాజాగారి బదులు కర్నల్ హక్సర్ గారు వచ్చిరి. పాటియాలా మహారాజాగారికి బదులు నవాబ్ లియాకత్ హయత్ ఖాన్‌గారు వచ్చిరి.

ఫెడరల్ స్ట్రక్చరు కమిటీ

ఫెడరల్ స్ట్రక్చరు కమిటీ సెప్టెంబరు 7 తారీఖున సమావేశపరుపబడెను. ఈ సభలో బరోడా మహారాజాగారు, రీవా మహారాజాగారు, ధోల్‌పూరు మహారాజా రాణాగారు, సాంగ్లీ చీఫ్‌గారు సభ్యులుగా నియమింపబడిరి. ఈ సభకు సెంట్ జేమ్సు పాలెసులో తరువాత మరల సాంకేతికప్రభువుగారి యధ్యక్షతను సమావేశమయ్యెను. బరోడా మహారాజాగారు జబ్బుగా నుండుటవలన వారి స్థానే వారి మంత్రి వి. టి. కృష్ణమాచారిగారు పని చూచిరి. కావున నేను సంస్థానప్రతినిధులరాయబారమునకు నాయకుడ నైతిని.

X తన సంవత్సరము సభవారిచే తియారు చేయబడిన ప్రణాళికలో విరళములను నిర్ణయించుట ఫెడరల్ స్ట్రక్చరుకమిటీ రిపోర్టయైయుండెను. ఫెడరల్ శాసనసభియొక్క నియామకము, స్వరూపము, అధికారములు, ఫెడరల్ కార్యనిర్వాహకవర్గమువారి స్వరూపము, ఫెడరల్ ప్రభుత్వమునకు రికి ద్రవ్యవనరులు, సుప్రీంకోర్టు, నేత, విదేశాంగవ్యవహారములు, దేశముయొక్క సంపత్తి, చెలామణి సరిగానుంచుటకు రక్షణలు మున్నగువానిని సభవారు నిర్ణయించవలసియుండిరి.

ఫెడరల్ శాసనసభ

ఫెడరల్ శాసనసభలు రెండుండవలెననియు, ఈ రెండును, అధికారములకు సమానముగా నుండవలెననియు, శిష్టసభికును, ప్రజాప్రతినిధి సభకును అధికారములలో తారతమ్యము లేమియు నుండరాదనియు మేము చెప్పియుంటిమి. రెండు సభలకు అభిప్రాయభేదము కలిగినయెడల రెండుసభలయొక్క జాయింటు సమావేశములో నది పరిష్కరింపబడవలెనని మేము చెప్పియుంటిమి. శిష్టసభలో 250 మంది సభ్యులుండవలెననియు, అందులో 40 మంది సంస్థాన ప్రతినిధులుగా నుండవలెననియు ఢిల్లీ సంస్థానాధిపతుల సభవారు గావించిన తీర్మానమును ననుసరించి మేము చెప్పితిమి. ప్రజాప్రతినిధి సభలో 400 మంది సభ్యులుండవలెననియు, అందు [illegible] ప్రతినిధులుగా నుండవలె [illegible]మి. దురదృష్టకరమున శిష్ట సభ విషయమున ప్రతినిధులము ఏకాభిప్రాయమునకు రాజాలకపోయితిమి. కాని అరుగురు ఆ సభలో 200 మంది సభ్యులుండవలెననియు, 80 మంది సంస్థాన ప్రతినిధులుండవలెననియు కమిటీవారు తీర్మానించిరి. ఇంత కొద్దిమంది సంస్థాన ప్రతినిధులుండుటకు భారతదేశములో చాలమంది అసంతృప్తి జెందుచు వారు వ్రాసియుండుటచే దీనిని 125 కు పెంచవలెనని నేను లార్డు ఛాన్సిలరను సాంకేతప్రభువుకు వ్రాసితిని. ఇట్లు చేసినగాని ఫెడరల్ రాజ్యాంగ విధానమునందు చాలమంది సంస్థానాధిపతులు చేరరని నేను నా లేఖలో స్పష్టము చేసితిని.

ఫెడరల్ మంత్రివర్గము

ఫెడరల్ మంత్రివర్గములో రాజ్యాంగ సంబంధమును ఆచారమువలన (కాన్స్టిట్యూషనల్ కన్వెన్షను) వలన ప్రాతినిధ్య ముండును. ఇదిగాక ఫెడరల్ ప్రజాప్రతినిధి సభలో 100 కి 33-1/3 మంది సంస్థానప్రతినిధు లుండుచో పరిపాలనములో సంస్థానాధిపతులకు మంచి పలుకుబడి యుండును. శిష్టసభలో 100 కి 40 మంది సభ్యులుండుటవలన ప్రభుత్వమునందు మా కింకను బలము చేకూరును. సంస్థానాధిపతుల సంఖ్య కనిష్టముగా నున్నదని మీ ప్రతినిధులు తలచుచున్నారు.

ఫెడరల్ ఫైనాన్సు

ఫెడరేషనుకు సంబంధించిన ఆర్థిక విషయములనుగురించి సర్ అక్బర్, హైదరీ సర్ మీర్జాఇస్మాయేల్, కర్నల్ హక్సర్, వి. టి. కృష్ణమాచారిగారలు గల ఉపసంఘము విచారించెను. ఈ సంఘము విచారింపకముందే మేము ఈ క్రిందివిషయములను స్పష్టముచేసితిమి.

(1) ఫెడరల్ ప్రభుత్వమువారు సంస్థానప్రజలమీద ప్రత్యక్షముగను పన్నులను విధింపరాదు. (2) ప్రస్తుతము సంస్థానాధిపతులు యిచ్చుచున్న కప్పములను రద్దుచేయవలెను. (3) డబ్బిచ్చుట కొప్పుకొనినచో సంస్థానాధిపతులచే నివ్వబడిన భూమిని తిరుగ యివ్వవలెను.

ఈ విషయములను ఉపసంఘమువారు విచారించి మా యభిప్రాయములతో ఏకీభవించిరి. కాని కార్పొరేషను టాక్సు ఆను పన్నును విధింపవచ్చును అని వారు సలహానిచ్చిరి. ఇది మాకు సమ్మతముగా నుండలేదు. కావున సభలో మేము దీనిని ప్రతిఘటించితిమి.

(1) ఆర్థిక సూచనలను సంపూర్ణముగా విచారించి మందుగా తెలియజేసినగాని ఇప్పుడు భారత ప్రభుత్వమువారికి సంస్థానముల వారికి జరగుచున్న ఆర్థికసంబంధము లను వివాదములు పరిష్కారమైనగాని ఫెడరలు స్ట్రక్చరు కమిటీ సూచనలు మేము అంగీకరింపమని చెప్పియుంటిమి. ప్రధానామాత్యుడు వీని నంగీకరించెను. వీనిని విచారించుటకు ఇక్కడికి రౌండు టేబిలు ఉపసంఘములవారు వచ్చినారు.

ఫెడరల్ కోర్టు

సంస్థానముల శ్రేయస్సును అత్యంత ప్రధానమైన ఫెడరల్ కోర్టు విషయమై గత రౌండు టేబిలు సభలో చర్చింపబడి యుండలేదు. బ్రిటిషు ఇండియాసును సంస్థానాధిపతులకును ఒక్క కోర్టుండవలె నని ఒక కొంద రభిప్రాయపడిరి. రాజ్యాంగవిధానమును వ్యాఖ్యానము చేయుటకు ఫెడరేషనులో చేరిన వివిధరాష్ట్రములు తగాదాలు పరిష్కారము చేయుటకు సంస్థానములకు బ్రిటిషురాష్ట్రములకు కలుగు తగాదాలను పరిష్కారము చేయుటకు ఈ కోర్టుండవలె నని హామీనిరి. ఫెడరల్ కోర్టునుండి ప్రీవీకౌన్సిలుకు అపీలుండరాదని మేము చెప్పితిమి. అపీలుండెనేని సార్వభౌమత్వమునకు భంగము కలుగును.

ఇట్టి ముఖ్యవిషయములనుగూర్చి మేము గొప్ప న్యాయవాదులసలహా గైకొంటిమి.

బహిరంగసభ

నవంబరు 28 తారీఖున రౌండు టేబిలుసభయొక్క బహిరంగసభ జరిగెను. చాలమంది సంస్థానాధిపతుల యభిప్రాయమును వెలిపుచ్చుచు సమర్పించిరి. భావికార్యక్రమమునుగూర్చి ప్రధానామాత్యుడు డిసెంబరు 1 తారీఖున సమావేశించెను. ఫెడరల్ విధానమును ఏర్పరచి, కొన్ని మినహాయింపులతో కార్యనిర్వాహకసభను శాసనసభకు బాధ్యత కలవారినిగా చేయుదురని చెప్పబడెను. వివిధవిషయములను విచారించుటకు ఉపసంఘము నియమింపబడుననియు, అది నివేదికల నంపినతరువాత తిరిగి సభ సమావేశపరుపబడుననియు చెప్పబడెను.

శాసనసభలలో నెంతమంది యుండవలెనో మనము నిశ్చయించుకొనవలెను. ఇది చాల ముఖ్యమైనవిషయము. మనలో మనకు ఇంతవిషయమై ఏకీభావము కుదురనిచో బ్రిటిషుప్రభుత్వమువారు కమిటీద్వారా పరిష్కరింపవలసియున్నను

ఆంగ్లదేశములో మే మందరము ఏకీభావము వహించి ఏకకంఠమున మాటలాడితిమి. కొన్ని స్వల్పవిషయములలోమాత్రము ఏకీభావము కుదురకపోయినను ముఖ్యవిషయములలో ఏకీభావము కుదిరెను. (అ. ప్రె.)

మూర్ఛకు,
నా యు ము క్త

మూర్ఛ, అపస్మారము, పిచ్చితనము, స్పృహ కప్పుట, తీవ్రమగుతలనొప్పి, కీళ్ళనొప్పులు, బలహీనత, మెదడును సంబంధించిన అన్నివ్యాధులు. చెంటనే నివారణము. శిశువులకును, కౌమారులకును, స్త్రీలకును, పసిపిల్లలకు, మిగుల సమర్థముగా పాడవనును. గొప్ప గొప్ప యోగ్యతాపత్రములు, పత్రికలు, వైద్యపత్రికలనుండి కొనబడినవి. 30 రోజులకు సరిపడు చూర్ణము రు 5. పోస్టేజి ప్రత్యేకము.

C. L. NAMAWALA, BAROAD

ఈస్టు అండు వెస్టు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

స్థాపితము 1913.

గౌరవనీయులగు పెద్దమనుష్యులవద్దనుండి ఏజెన్సీలకు దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి. ఈ దినువి లాపమునకు వ్రాయుడు.

జే సదాశివరెడ్డిగారు
సెక్రిటరీ,
బ్రాంచి ఆఫీసు,
118, ఆర్మీనియన్ వీధి,
జి. టి, మద్రాసు.

హెడ్‌ఆఫీసు, బొంబాయి.
నూతనమును, అపూర్వమును
అయిన పద్ధతి

ఇప్పుడు రు 4 మాత్రమే చెల్లించి, మీ జీతము నొక వెయ్యి రూపాయలకు భీమాచేసికొనుడు. ధనికులకు బీదలకు ఒకరీతిగా ఉపయోగమైనది. దేశమంతటను ఈ పద్ధతిని ప్రవేశపెట్టి పనిచేయుటకు చురుకుగలవారు కావలెను.

మిస్టర్. సి. సి. రెడ్డి, జి. డి. ఏ., సెక్రెటరీ, ప్రొవిడెంట్ విట్ బ్యాంక్ లిమిటెడ్, బెజవాడ.

ఈస్టు అండు వెస్టు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్
(బొంబాయి) వారికి ఏజెంట్లు.

(స్వదేశిమిల్‌నూలు సర్టిఫైయింగ్ కమిటీవారిచే ఆమోదింపబడిన)

రసాయన చాయశాల

మేలైన గట్టిచాయనూలు వ్యాపారం,
కూర్పువాకిలి, మధుర. (S. I. Ry.)

గట్టిచాయ నూతన రంగునూలు రకములు తయారుచేయుదములో "ఇండియాలో నెల్లను మొదటివారు" రని మిక్కిలి ఎఱ్ఱతి చెందినవారు. అన్నిరకములలోను పక్కారంగునూలు ధర వలీనుగా చిక్కును. ఉపవర్యాయము మా రకములను ఉపయోగించినవారు, మూలరంగునూలు మిన్నా, మరి యితర రకములను కొనరు. 130

శాంపిల్ ఆర్డర్ వ్రాయించేది.

ప్రెసిడెన్సీ

Presidency Provident & General Insurance Co., Ltd.

ప్రావిడెంట్ జనరల్ అండ్ లైఫ్ } ఇన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

హెడ్‌ఆఫీసు; అప్పుత్ బిల్డింగ్, బాలార్డు ఎస్టేట్, బొంబాయి, ఫోర్టు.

స్త్రీలకు, పురుషులకు, పిల్లలకు, అన్నివిధములైన జీవితభీమాలను చేయవచ్చును. వైద్యపరీక్షతో నిమిత్తములేక కూడ చేసికొననగును. రు 125 లు మొదలు ఎంత మొత్తమువరకైనను పాలిసీలు తీసికొనవచ్చును. అందరికి అనుకూలమగు ప్రీమియములు. చురుకుగాను న్యాయముగాను పనిచేయునట్టి ఏజెంట్లకు ధారాళమైనపద్ధతులు గలవు. హెడ్ ఆఫీసుకు వ్రాయుడు.

ఉత్తరప్రత్యుత్తరములు ఆంధ్రభాషలోనే యుండవలయును.

ADHYAKSHA MATHUR BABU'S
DACCA SAKTI OUSHADHALAYA

స్థాపితము. 1911. ఆయుర్వేద ప్రపంచకమున క్రొత్తరకమును ప్రారంభించినది

చ్యవనప్రాసము—శేరు రు 3. ఉసిరి తిత్తులవ్యాధుల గుణమునకు

మకరధ్వజము—తులము రు 4. సర్వరోగములకు చింతామణి.

ప్రొప్రయిటర్లు:—మథురమోహన్, లాల్మన్, ఫణీంద్రమోహన్, సుధోపాధ్యాయ, చక్రవర్తి.
మేనేజింగ్ ప్రొప్రయిటరు—సుధురమోహన్ సుధోపాధ్యాయ చక్రవర్తి, బి. ఏ.
హిందూ కెమిస్టు అండ్ ఫిజిషియన్.
ఉత్తరములు, మనియార్డర్లు, సున్నసరన్నియు మేనేజింగ్ ప్రొప్రయిటరు పేరుకి పంపవలెను.
హెడ్ ఆఫీసు—ఫ్యాక్టరీ—ఢాక్కా, బెంగాల్. తంతి "శక్తి" ఢాక్కా.
భారతదేశ మంతటను, బర్మాయందును బ్రాంచీలు గలవు.
మద్రాసు బ్రాంచి 158, బ్రాడ్వే, జి. టి.
కోరినవారికి కాలాన్నును, ఆయుర్వేద చికిత్సాగ్రంథమును ఉచితము.



మూడు నిజమైనగడియారములును
యితరవస్తు బహుమతులును రు 3-8-0 కే

"ఒట్టోమాన్ మోహన్" పరిమళములకు రాజు. దానిసుగంధాన మూడుగోజులవర వుండును. ఏడు సీసాల వెల రు 3-8-0 ఒకేసారి యేడుసీసాలను కొనువారికి ఒక ఆభరణముగల రైల్వేలెవ్వెలెలర్ పాకెట్‌వాచ్, 14 క్యారెట్టు రోల్డుగోల్డుగిల్టు ఫౌంటెన్‌పెన్ పాళీ, ఒక చేతిమూలు, ఒక గోల్డుగిల్టు రాయి అమర్చబడిన ఉంగరము లేక ఒక "బి" టైంపీస్ ఒక గాజిల్సు సుశోభనముల జోడు, ఒకజత టెన్నిస్‌షూ (కాలికొలత పంపుము) లేక ఒక నూతన ఫాన్సీ రిస్టువాచ్ ఉచితముగా పంపబడును. (ఒక్కొక్కగడియారము రు అయిదుసంవత్సరముల గ్యారంటీ కలదు.) ప్యాకింగ్ అండు పోస్టేజి రు 1-0-0 మాత్రమే.

THE AMERICAN COMMERCIAL STORES,
POst BOX NO 12210 CALCUTTA.

రిజిస్టర్డు **సోలామిత్రసంజీవి.** (దీర్ఘ ఉడుకు లగు గారంటి)

సమస్తమైన జీహవ్యాధులను అమోఘముగా పని చేయును. శేరు 1 కి రు 1-12-0, 5 కి [illegible], 10 శేర్లు 14-0-0. కుక్కనష్టము, చర్మవ్యాధులు, స్త్రీలకుసంబంధవ్యాధులకు గ్యారంటీ.

పూర్ణచంద్రోదయమకరధ్వజ.

నపుంసకత్వమును పోగొట్టి సంసారసుఖమునిచ్చును. పచ్చెనకు గ్యారంటీ.
100 మాత్రలు రు 5-0-0 50 మాత్రలు రు 3-0-0.

కుటుంబసంరక్షణౌషధవటిక.

కస్తూరిమాత్రలు, అజీర్ణమాత్రలు, జ్వరహరిమాత్రలు, యిరుగుపొరుగుమాత్రలు, సూర్యావర్తి చెంచలను 12 రకములమాత్రలు, యిందుగలవు. ప్రతి కుటుంబమునకు వైద్యునిసహాయము లేకయే వాడవచ్చును.
ఒకపెట్టె రు 2-8-0. 5 పెట్టెలు రు 11-0-0

తలయువారు:—డాక్టరు జి. యస్. రావు, ఆంధ్ర మెడికల్ స్టోర్సు, మచిలీపట్నం